



శ్రీరస్తు.

—*గణపతిప్రార్థనా,*—

—* భరతకల్పలతామంజరీ. *—

మూ॥ వందేగిరిసుతాగర్భశుక్తిముక్తాయితంమహః।
ప్రత్యూహవ్యూహవారాహగంధవాహదు
రావహమ్॥ ... ... *

టీ॥ పార్వతీదేవియొక్క- గర్భమనెడి- శుక్తికి ముక్తాఫలంబు వలె- యాచరిస్తునుండెడి- విఘ్నములయొక్క- సమూహమనెడి- మేఘంబులకు- వాయువయొక్క- భారమును - వహించియుండెడి- తేజస్సునుగురించి- నమస్కారమును జేస్తున్నాను. *

—* సరస్వతీప్రార్థనా. *—

మూ॥ మాతర్భారతిజన్మభిర్బహుతరైస్తప్త్వాతితీ
వ్రంతపో।భక్తౌఘోర్దతితావకీనకరుణాపాంగా
వలోకంసకృత్॥మయ్యజ్ఞాతతపస్యపాకృతభవ
ద్భక్తావపీయాంస్తవప్రేమాస్తీతివిచిత్రమేతద
థవామాతృస్వభావోహ్యయమ్॥ *

టీ॥ ఓతల్లియగుభారతి- నీయొక్కభక్తసమూహంబు- అనేకజన్మములచే- అతిదుష్కరంబగు- తపంబునుజేశి- నీసంబంధియగు- కృపాకటాక్షంబును - సకృత్తైనా - కలుగునాయని- అపేక్షిస్తున్నది - ఇట్లుండగను- తెలియనితపస్సుగలవాడును- దూరంబుగా జేయబడిన- నీభక్తిగలవాడను - యిటువంటినాయందు - యింత

ప్రేమనీకు- గలిగియున్నదియనేది- యదియో- అది- ఆశ్చర్యమని తెలుస్తున్నాను - అథవా - ఇది మాతృస్వభావంబని దలంచుచున్నాను. ... ... *

—* అంబాప్రార్థనా, *—

మూ॥ తాదృక్ప్రేమనిగూహితం కథమహం శక్నోమిస
ఖ్యశ్శివే చేలాంతస్స్పృశినన్యవారిపులకాలోకా
ద్భియా పాణినా। మామా మేతివచో బహిర్నగ
ళితం హా హర్షాశ్రుబుద్ధం పరీరంభే చేత్యనులాపి
నీ గిరిసుతా భవ్యాయ భూయాన్నమ॥ *

టీ॥ ఓసఖీజనులారా- యింతప్రేమను - మీకు తెలపక- గోప్యము జేసుటగొరకు- యట్లసమర్థురాలగుదును-నాప్రియుడగు-పరమేశ్వరుండు- కోకయొక్క- అంచలమును- స్పృశించువాడగుచుండగను- కపోలపులకంబులును- జూచును - యనిభయముచేత- హస్తంబులచే- నివారింపబడలేదు- పిమ్మట - యాలింగనము - విద్యమానమగుచుండగను - మామాయనేడి - నిషేధవచనము- హర్షాశ్రుంబులచే యడ్డగింపబడినదై- బైట- జారిరాకచాయను- యని- సఖులతోడ- బలుకుచున్నుండెడి- హిమవత్పుత్రియగు- అంబా నాకుశలంబుగొరకు-గాని. ... ... *

—* విద్వత్ప్రార్థనా, *—

మూ॥ స్వతంత్రాస్సంత్యేతే ప్రవిమలమతిః పండితజనో
గుణాన్దోషీకర్తుం ప్రభవతి చ దోషాన్గుణయితుం।
అతో మట్టీకాయాం భవతు ముదితో యం గుణగ
ణైరనుక్రోశాద్దోషాన్గుణయతు చ తన్నౌమి శిరసా॥

టీ॥ మిక్కిలినిర్మలంబగు- బుద్ధిగల - పండితజనము - సకల శాస్త్రంబులయందు- స్వతంత్రులై యుందురు- గావున- గుణంబు

లును- దోషంబులుగా- జేసుటగొరకు - దోషంబులును- గుణములుగా- జేసుటగొరకు - సమర్థులగుదురు - యాకారణమువలన- యీవిద్వజ్జనము- నాయొక్క-టీకయందుగల- గుణంబులచే - సంతోషమును-బొందినదియగునో- దోషంబులను-నాయందు కృపచేత- గుణములును- గా జేసుగోనునో - యావిద్వజ్జనమునుగురించి- నేను శిరస్సుచే- నమస్కారము జేస్తున్నాను. ... *

యీగ్రంథకర్త తనచేత జేయబడిన-గ్రంథనామమును
బహిర్లాపిశ్లోకము జేత చెప్పుచున్నాడు.

మూ॥ యల్లోకే రసికావదంతినితరామానందకృ
ద్యాపునస్సర్వాభీష్టఫలప్రదా యువతిభిర్యా
ధార్యతే కర్ణయోః। పర్యాయగ్రథితే మతేషు
భవితా యచ్ఛబ్దరూపం నవం తన్నామేన్యవహి
మన్మథాత్ప్రకటితా దేవ్యా భవాన్యా
కృతిః॥ ... ... *

టీ॥ లోకములయందు-రసికలగుజనులు- యేమటినిమిక్కిలి- ఆనందమును - జేసునని జెప్పుదురో - యదియు - సర్వాభీష్టఫలప్రదంబైయుండదో -యదియు - యౌవనస్త్రీలచే - కర్ణంబులయందు- ధరింపబడుచుండునో- యవిక్రమంబుగా- గూర్చబడినవైతే- నూతనంబగు- యేశబ్దరూపంబగునో- భవానీదేవిచేతను- నాముఖంబువలన - ప్రకటింపజేయబడినకృతియు - యాశబ్దరూపమే - నామంబుగలదైయుండును. ... *

తాత్పర్యము.

లోకములయందు- యేమటిని - రసికజనులు - అత్యంతానందకరంబుయని చెప్పుదురో - యనగా- త్రిమూర్తులకును - ఇంద్రాది- దేవతలకును- దేవర్షి - బ్రహ్మర్షి - రాజర్షివీరులు

టీ॥ కోహళీయము- అర్జునీయము- సోమనాథీయము- స్వరర త్నావళీ- కళానిధితరంగము - సాహిత్యదర్పణము - హరిపాలీయ సాహితి - శృంగారతిలకము - రసరత్నప్రదీపికా - శృంగారదర్పణము- మాతంగము- కాశ్యపము- శృంగారదీపికా- రసమంజరీ- సంగీతసర్వస్వము- రసకలికా- బార్హస్పత్యము - మారుతీయము- సాహిత్యచంద్రోదయము- నందికేశము- సంగీతచూడామణి- శార్ఙ్గదేవము- సంగీతసూర్యోదయము- దత్తిలము - యివిమొదలైన గ్రంథంబులు- దేవతాయోగ్యంబులై - బహువిస్తారంబులైయుండుగనుక-అధ్యయనము-జేయుజనులకు-సుఖంబుగాదెలుసుటగొరకై నాచేతభరతశాస్త్రంబు- సంక్షేపింపబడి- జెప్పబడుచునున్నది.*

ఈగ్రంథకర్తులనామంబులు

మూ॥ సదాశివశ్శివో బ్రహ్మా భరతః కశ్యపో మునిః। మ
తంగో యష్టికో దుర్గాశ్శక్తిశ్శార్దూలకోహళౌ॥
విశాఖిలో దత్తిలశ్చ కంబళో శ్వకరస్తథా। వాయు
ర్విశ్వావసూరంభా నారదోర్జునతుంబురూ॥ ఆంజ
నేయో మాతృగుప్తో రావణో నందికేశ్వరః। స్వా
తిగుణో దేవరాజః క్షేత్రరాజః తతః పరం॥
రుద్రసేనోథ భూపాలో భోజభూవల్లభస్త
థా। పరమార్థీ చసోమేశో జగదేకమహీపతిః॥
వ్యాఖ్యాకరో భారతీయో లోల్లటోద్భటశంకరాః।
భట్టాభినవగుప్తాచ శ్రీమత్కీర్తిధరః పరః॥ ఏ
తే సంగీతకుశలాః షట్త్రింశదధికాబుధాః। అ
న్యేచ బహవః పూర్వే యే సంగీతవిశారదాః॥*

టీ॥ సదాశివుడు-శివుడు-బ్రహ్మ-భరతుండు-కశ్యపముని యు-మతంగుండు-యష్టికుడు- దుర్గాదేవి-శార్దూలుడు-కోహళుడు-విశా

కోహలుడు- దత్తిలుడు- కంబళుడు- అశ్వకరుడు- వాయువు- విశ్వావసు- రంభా- నారదుడు- అర్జునుడు- తుంబురుడు- ఆంజనేయుడు- మాతృగుప్తుడు- రావణుడు- నందికేశ్వరుడు- స్వాతియు- గుణుడు- దేవరాజు- క్షేత్రరాజు- రుద్రసేనుడు- భోజుడు- వల్లభుండు- పరమార్థి- సోమేశుడు- జగదేక- మహీపతియు- వ్యాఖ్యాకరుడు- భారతీయుడు- కీర్తిధరుడు- వీరలకంటె- ఇతరులగు- భరతసంగీతశాస్త్ర- కుశలులైన- అనేకగ్రంథకర్తలు గలిగియుందురు. ... *

పిమ్మట భరతశబ్దార్థమును- విశదముగ జెప్పుచున్నాడు.

మూ॥ భకారో భావసంయుక్తో రేఫో రాగసంశ్రితః।
తకారస్తాళ ఇత్యాహుర్భరతార్థవిచక్షణాః॥ *

టీ॥ భరతశాస్త్రజ్ఞులగు- విద్వాంసులు- భావసంయుక్తమైనది- భకారమనియును- రాగసంశ్రితంబైనది- రేఫమనియును- తకారము తాళమనియును- భరతశబ్దార్థమును- జెప్పుదురు. *

భరతశబ్దార్థవివేచనము జేసి- పిమ్మట- యీభరతశాస్త్రమునకు- ముఖ్యపాత్రియుంబులగు- భావరాగతాళ- లక్షణంబులను. క్రమమున జెప్పుచున్నాడు. ... ... *

అథభావప్రకరణం.

మూ॥ విభావశ్చానుభావశ్చ సాత్త్వికో వ్యభిచారికః। ఏ
తే చతుర్విధా భావాః కథ్యంతే పూర్వసూరిభిః॥

టీ॥ విభావమనియును అనుభావమనియును- సాత్త్విక భావమనియును- వ్యభిచారీభావమనియును- ప్రాచీనవిద్వాంసులచే- భావంబులు నాల్గు విధంబులుగా జెప్పబడియుండును. *

మూ॥ విభావః కథ్యతే యత్ర రసోత్పాదన కారణం। ఆ
లంబనోద్దీపనాత్మాసద్విధా పరికీర్త్యతే॥ *

టీ॥ శృంగారాదినవరసంబులకు- కారణమైనది- విభావము- ఆవిభావము- రెండు ప్రకారంబులై యుండును- ఆలంబన విభావమనియును- ఉద్దీపనవిభావమనియును. వీట్లయందు- శృంగారాదినవరసంబులకు- సమవాయికారణంబైనది- ఆలంబనవిభావము- దీనికంటె- యితరకారణంబైనది ఉద్దీపనవిభావము- యీఉద్దీపనవిభావము- నాల్గుప్రకారంబులై యుండును. ... ... *

మూ॥ ఆలంబనగుణశ్చైవ తచ్చేష్టా తదలంకృతిః। తట
స్థశ్చేతి విజ్ఞేయశ్చతుర్థోద్దీపనక్రమః॥ *

టీ॥ ఆలంబనగుణమనియును తచ్చేష్టాయనియును- తదలంకృతియనియును- తటస్థంబనియును- ఉద్దీపనవిభావంబులు- నాల్గువిధంబులగాయుండును. ... ... *

ఆలంబనగుణలక్షణమ్-

మూ॥ ఆలంబనగుణోరూపయౌవనాదిరుదాహృతః।

టీ॥ రూపయౌవనాదులు- ఆలంబనగుణ మనంబడును. *

తచ్చేష్టాలక్షణమ్.

మూ॥ తచ్చేష్టాయౌవనోద్భూతహావభావాదికామతాః।

టీ॥ యౌవ్వనంబువలన- బుట్టిన- హావభావాదులు- తచ్చేష్టాయనంబడును. ... ... *

తదలంకృతిలక్షణమ్.

మూ॥ నూపురాంగదహారాదితదలంకరణంమతం॥

టీ॥ పాదకటకంబులు- బాహుపురులు- నవరత్నాదిహారంబులు- యివిమొదలైనఆభరణంబులు- తదలంకృతియనంబడును. *

తటస్థలక్షణమ్.

మూ॥ మలయానిలచంద్రాద్యాస్తటస్థాః పరికీర్తితాః॥

టీ॥ మలయమారుతము- చంద్రుడు- యివిమొదలైనవి తటస్థమనబడును. ... ... *

అథానుభావలక్షణమ్

మూ॥ కార్యభూతోనుభావస్స్యాత్కటాక్షాదిశరీరజః॥

టీ॥ కటాక్షాదులచే దేహమందుబుట్టి - కార్యభూతంబైనది - అనుభావంబనుబడును - ... ...

తాత్పర్యము.

భ్రూవిక్షేపకటాక్షాదులచే-బుట్టినవికారము - హృదయమందుండేడి - భావంబును - ప్రకటింపజేసుట - వలన - అనుభావంబని - తెలియతగ్గదనుట- ... ... *

విభావానుభావలక్షణంబులనుజెప్పి-సాత్వికభావంబులనుజెప్పుచున్నాడు-

మూ॥ స్తంభప్రళయరోమాంచాస్స్వేదోవైవర్ణ్యవేపథూ।అశ్రువైస్వర్యమిత్యష్టౌసాత్వికాఃపరికీర్తితాః॥

టీ॥ స్తంభమనియును - ప్రళయమనియును - రోమాంచమనియును స్వేదమనియును- వైవర్ణ్యమనియును- వేపథుయనియును- అశ్రుయనియును - వైస్వర్యమనియును - ఇవిసాత్వికభావంబులనుబడును. ... ... *

అథస్తంభలక్షణమ్.

మూ॥ స్తంభస్స్యాన్నిష్క్రియాంగత్వం రాగభీత్యాదిసంభవం॥ ... ... *

టీ॥ రాగభీత్యాదులచే-బుట్టిన - గాత్ర చలనాభావము - స్తంభమనుబడును. ... ... *

ప్రళయలక్షణమ్.

మూ॥ప్రళయస్సుఖదుఃఖాద్యైర్గాఢమింద్రియమూర్ఛనం॥

టీ॥ సుఖదుఃఖాదులచే- దృఢంబుగా- యింద్రియంబులు- పరవశంబులైయుండుట-ప్రళయమనుబడును. ... *

రోమాంచలక్షణమ్.

మూ॥ సుఖాద్యతిశయాజ్జాతా రోమాంచో రోమవిక్రియా॥

టీ॥ సుఖాద్యతిశయంబువలన- బుట్టిన- రోమవిజృంభణము- రోమాంచమనుబడును- ... ... *

స్వేదలక్షణమ్-

మూ॥ వపుర్జలోద్గమస్స్వేదో రతిఘర్మశ్రమాదిభిః॥

టీ॥ రతిఘర్మాయాసంబులచే- దేహమునందు [illegible] బుట్టిన- చమట నీరు- స్వేదమనుబడును. ... ... *

వైవర్ణ్యలక్షణమ్-

మూ॥ విషాదమదరోషాద్యైర్వర్ణాన్యత్వం వివర్ణతా॥

టీ॥ విషాదము- మదము- రోషము- యివిమొదలైన - వీట్లవలన-బుట్టిన-వర్ణాంతరము- వైవర్ణ్యమనబడును. ... *

వేపథులక్షణమ్.

మూ॥ రాగరోషభయాదిభ్యో వేపథుర్గాత్రకంపనం॥

టీ॥ రాగము- రోషము-భయము-యివిమొదలైనవాట్లవల్లన- గాత్రకంపనము - వేపథుయనబడును. ..

అశ్రులక్షణమ్.

మూ॥అశ్రునేత్రోద్భవం వారిదుఃఖరోషప్రహర్ష[illegible]

టీ॥ దుఃఖము- రోషము- హర్షాతిశయము-వీట్లవల్లలందుబుట్టిన- నీరుఅశ్రుయనబడును. ...

వైస్వర్యలక్షణమ్.

మూ॥ మందగద్గదభాషిత్వం వైస్వర్యం[illegible]

టీ॥ ప్రమదాదులచే - బుట్టిన - [illegible] గాబలుకుట- వైస్వర్యమనబడు[illegible]

చెప్పె.

సాత్త్వికభావంబులను జెప్పుచున్నాడు.

వ్యభిచారిభావంబులన్యాస్తథాసూయామదశ్రమాః।

మూ॥ నిర్వేదగ్లానిశంకాఖ్యా చింతా మోహః స్మృతిర్ధృతిః॥

ఆలస్యం చైవ దైన్యం చ హర్ష ఆవేగో జడతా తథా। గర్వో విషా

వ్రీడా చపలతా స్వప్నం నిద్రాపస్మార ఏవ చ॥ సుప్తిర్విబోధో

ద ఔత్సుక్యమవహిత్థమథోగ్రతా॥ మతిర్వ్యాధిస్తథోన్మా

మర్షశ్చ తథా మరణమేవ చ। త్రాసశ్చైవ వితర్కాశ్చ విజ్ఞే

యా వ్యభిచారిణః॥ త్రయస్త్రింశదమీ భావా రసస్య స

హకారిణః॥ ... ... *

టీ॥ నిర్వేదమనియును- గ్లానియనియును- శంకాయనియును-
అసూయా అనియును- మదమనియును- శ్రమమనియును - ఆలస్య
మనియును- దైన్యమనియును- చింతాయనియును- మోహమనియు
స్మృతియనియును- ధృతియనియును- వ్రీడాయనియును- చప
లతాఅనియును- హర్షమనియును - ఆవేగమనియును - జడతా
యనియును - గర్వమనియును-విషాదమనియును - ఔత్సుక్యమని
నిద్రాఅనియును- అపస్మారమనియును- సుప్తియనియును-
మనియును- అమర్షమనియును - అవహిత్థమనియును- ఉగ్ర
యును- మతియనియును- వ్యాధియనియును- ఉన్మాదమని
- మరణమనియును- త్రాసమనియును- వితర్కమనియును-
వ్యభిచారిభావంబులని తెలియవలయు- ... *

అథనిర్వేదాదీనాం లక్షణాని.

నిర్వేదలక్షణమ్.

బోధాచ్చేన్నిర్వేదోనిష్ఫలత్వధీః।
దీనతాస్సంభవంతిచ॥

టీ॥ దుఃఖము - యీర్ష్య - తత్త్వబోధా- వీట్లవలన బుట్టిన-
నిష్ఫలత్వబుద్ధి - నిర్వేదమనబడును - యీనిర్వేదంబునందు - చిం
తా - నిశ్వాసము - దైన్యము - యివిసంభవించును.

గ్లానిలక్షణమ్.

మూ॥ గ్లానిర్బలస్యాపచయోవైవర్ణ్యారతికారణం॥

టీ॥ బలముయొక్క-నాశనము - గ్లానియనబడును - యీగ్లా
నయనే-భావము- వైవర్ణ్యమునకు-అరతికికారణంబై యుండును -

శంకాలక్షణమ్.

మూ॥ అనిష్టాభ్యాగమోత్ప్రేక్షాశంకారోషాదికారణం॥

టీ॥ అనిష్టముయొక్క - ఆగమనమును - ఊహించుటశంకాయనబ
డును - యీశంకాయనేభావము - రోషాదులకు - కారణంబై
యుండును.

అసూయాలక్షణమ్.

మూ॥ పరోత్కర్షాసహిష్ణుత్వమసూయాపరోక్షితా॥

టీ॥ పరులయొక్క - ఉత్కర్షను- వృద్ధియైనను- స
చకయుండుట అసూయాయనబడును.

మదలక్షణమ్.

మూ॥ మదిరాదికృతోమోహహర్షవ్యతికరోదయః

టీ॥ మద్యాదులచే- చేయబడిన - మోహము - హర్ష
వీట్లయొక్క - వ్యతికరము - మదమనబడును.

శ్రమలక్షణమ్-

మూ॥ శ్రమఃఖేదోధ్వరత్యాదేజాత-

టీ॥ మార్గము- రతియు- ఇవిమొ
ము - శ్రమమనుబడును-ఈభా

ఆలస్యలక్షణమ్.

మూ॥ మందా[illegible]త్వమాలస్యం కర్తవ్యేషు ప్రకీర్త్యతే ॥

టీ॥ చేయతగిన కా[illegible]బుల[illegible]ందు- సావకాశంబుగాఉద్యోగము చేసుట ఆలస్యమనుబడును.

దైన్యలక్షణమ్.

మూ॥ సత్వత్యాగాదనౌద్ధత్యం దైన్యం కార్పణ్యసంభవం ॥

టీ॥ సత్వపు త్యాగమువలన కృపణతచేత - బుట్టిన-ఔద్ధత్యం [illegible]పోవుట - దైన్యమనుబడును.

చింతాలక్షణమ్.

మూ॥ ఇష్టానభిగమాద్ధ్యానం చింతా శూన్యత్వతాపకృత్ ॥

టీ॥ యిష్టుని యొక్క- అగమభావమువలన బుట్టిన ధ్యానము- చింతా యనుబడును. యీచింతా[illegible]ను భావము - శూన్యత్వ జనితంబైన తాపమును చేసును.

మోహలక్షణమ్.

మూ॥ మోహస్తుమూర్ఛనం భీతిదుఃఖావేశానుచింతనైః ॥

[illegible]తియు- దుఃఖావేశము-చింతించడము- వీట్లచేతగలిగిన - [illegible]పారవశ్యంబు మోహమనబడును.

స్మృతిలక్షణమ్.

[illegible]పూర్వానుభూత విషయజ్ఞానం స్మృతిరుదాహృతా॥

[illegible]ర్వమందు - అనుభూతంబులైనవాట్లకు- విషయమైన [illegible]నబడును.

ధృతిలక్షణం.

[illegible]హ్యం జ్ఞానాభీష్టాగమాదిభిః॥

[illegible] యివిమొదలైనవాట్లచేత బుట్టి [illegible]- ... *

వ్రీడాలక్షణమ్.

మూ॥ చేతస్సంకోచనం వ్రీడా[illegible] రాగ[illegible]ాదిభిః॥

టీ॥ మన్మథునిచేత బుట్టిన అనురాగ[illegible]తాదులజేతనైన- మనస్సంకోచనము- వ్రీడాయనుబడును- ... *

చపలతాలక్షణమ్.

మూ॥ చాపలంత్వనవస్థానం రాగద్వేషాది సంభ[illegible]"

టీ॥ రాగము-ద్వేషము- యివిమొదలైనవాట్లచేబుట్టి[illegible] మువలె- యుండకపోవుట- చపలతాయనబడును- *

హర్షలక్షణమ్.

మూ॥ ప్రసక్తిరుత్సవాదిభ్యోహర్షస్స్వేదాశ్రుకంపకృత్॥

టీ॥ ఉత్సవాదులకొఱకు - ప్రవర్తించుట- హర్షంబనుబడును- ఈహర్షభావముస్వేదము కన్నీరు - శరీరకంపము- వీట్లను జేసును-

ఆవేగలక్షణమ్,

మూ॥ ఇష్టానిష్టాగమాజ్జాత ఆవేగశ్చిత్తవిభ్రమః॥

టీ॥ ఇష్టము- అనిష్టము- వీట్లయొక్క-ఆగమనంబువల్ల-బు[illegible] చిత్తసంభ్రమము -ఆవేగమనుబడును. ...

జడతాలక్షణమ్.

మూ॥ జాడ్యమప్రతిపత్తిస్స్యాదిష్టానిష్టాగమోద్భవా[illegible]

టీ॥ఇష్టము-అనిష్టము - వీట్లవలన - బుట్టినభ్రాంతి - జ[illegible] యనబడును.

గర్వలక్షణమ్.

మూ॥ అన్యధిః కరణాదాత్మోత్క[illegible]

టీ॥ బలాదులజేబుట్టి-అన్య[illegible] త్మోత్కర్ష- గర్వంబనబ[illegible]

విషాదలక్షణమ్.

మూ॥ విషాదశ్చేతసోభంగ ఉపాయాభావచింతనైః॥

టీ॥ ఉపాయాభావములచే బుట్టిన-చింతనలచేనగలిగిన-చేతోభంగము- విషాదమనబడును- ... ... *

ఔత్సుక్యలక్షణమ్.

మూ॥ కాలాక్షమత్వమౌత్సుక్యంమనస్తాపత్వరాదికృత్॥

టీ॥ కాలమును - సహించక-పోవుట ఔత్సుక్యమనంబడును- ఈభావము-మనస్తాపముచేతబుట్టిన-త్వరనుజేసును- *

నిద్రాలక్షణమ్.

మూ॥ నిద్రాచిత్తనిమీలనమ్॥

టీ॥ చిత్తముయొక్క-స్ఫురణాభావము- నిద్రాయనబడును.

అపస్మారలక్షణమ్.

మూ॥ ఆవేశో మోహదుఃఖాద్యైరపస్మారోంగతాపకృత్॥

॥ మోహము- దుఃఖము- ఇవిమొదలైన- వాట్లచేత- బుట్టిన- విభ్రమము- అపస్మారమనబడును - ఈభావము - దేహతాపను. ... ... *

సుప్తిలక్షణమ్.

మూ॥ సుప్తిర్నిద్రాసముద్రేకః॥

[illegible]ద్రయొక్క-అతిశయము॥ సుప్తియనబడును.

విబోధలక్షణమ్.

[illegible]శ్చేతనావాప్తిర్జృంభాక్షిపరిమార్గకృత్॥

[illegible]బోధయనబడును-ఈభావము- ఆవలించు [illegible] నులిమిట్టను- జేసును- *

[illegible]

[illegible]జ్వాలనంమతం॥

టీ॥ స్వాపరాధములచే [illegible] ను - మనస్సును - ప్రజ్వలమును జేసుట - అమర్షమనబడును- ... ... *

అవహిత్థాలక్షణం-

మూ॥ హర్షాద్యాకారసంగుప్తిరవహిత్థాత్ర[illegible]తే॥

టీ॥ హర్షాదులయొక్క-ఆకారముల[illegible]ను - సంగోపనము జేసుకోవుట- అవహిత్థయనబడును- *

ఉగ్రతాలక్షణం-

మూ॥ దృష్టేపరాధే చండత్వముగ్రతాతర్జనాదికృత్॥

టీ॥ నాయకునియొక్క- అపరాధముజ్యాడబడ్డప్పుడుచండగను డభావము - ఉగ్రతయనబడును- ఈభావము - తర్జనాదులజేసును- ... ...

మతిలక్షణం-

మూ॥ తత్వమార్గానుసంధానాదర్థనిర్ధారణంమతిః॥

టీ॥ తత్వమార్గానుసంధానంబునల్లన- అర్థమును-నిశ్చయించుట-మతియనబడును-

వ్యాధిలక్షణం,

మూ॥ మనస్తాపాద్యభిభవాజ్జ్వరాదిర్వ్యాధిరిష్యతే॥

టీ॥ మనస్తాపాదులచే- బుట్టిన-తిరస్కారమువలన [illegible]చిన జ్వరాదులు- వ్యాధియనబడును-

ఉన్మాదలక్షణం.

మూ॥ ఉన్మాదస్తుల్యవృత్తిత్వంచేతనాచేతనేష్వపి॥

టీ॥ చేతనాచేతనవస్తువులయందు-సమానమను[illegible] - ఉన్మాదమనబడును-

[illegible]మరణలక్షణం

మూ॥ [illegible]మరణాదర్థను[illegible]

త్రాసలక్షణం-

మూ॥ ఆకస్మికభయాచ్చిత్తక్షోభ స్త్రాసః ప్రకీర్త్యతే॥

టీ॥ అకస్మి భయంవలనైన చిత్తక్షోభము- త్రాసమనబడును-

వితర్కలక్షణం-

మూ॥ సందేహా ద్వికల్పనావంత్యం వితర్కః పరికీర్తితః॥

టీ॥ సందేహ మువలనఅనేక- వికల్పములను- జేసుకోవుట - విత ర్కమనబడును- ... ... *

అథాష్టవిధశృంగారనాయికాః,

మూ॥ స్వాధీనపతికాచైవతథావాసకసజ్జికా । విరహో త్కంఠితాచైవ విప్రలబ్ధాచఖండితా ॥ కలహాంతరితా చైవ తథాప్రోషితభర్తృకా । తథాభిసారికాచేతి క్రమా ల్లక్షణముచ్యతే॥ *

టీ॥ స్వాధీనపతికా యనియు - వాసక సజ్జకాయనియు - విర హోత్కంఠి తాయనియు - విప్రలబ్ధాయనియు - ఖండితాయని యు కలహాంతరితాయనియు- ప్రోషితభర్తృకాయనియు- అభి సారికాయనియు ఈ-యారీతున-శృంగారనాయికలు-అష్టవిధంబు లుందురుయని దెలియవలయు- ... ... *

స్వాధీనపతికానాయికాలక్షణం

మూ॥ ప్రియోపలాలితానిత్యంస్వాధీనపతికామతా॥

టీ॥ ఎల్లప్పుడు-ప్రియునిచేత- వుపలాలితరాలైనదియవతియో- ఆమె స్వాధీనపతికానాయికాయనుటమును- తనకు- స్వా ధీనుడైనవాడుగలిగినది-స్వాధీనపతికాయనుబడును-

వాసకసజ్జికానాయికాలక్షణం-

భోగోపకరణంబులచేత - కేళీగృహమును - యలంకరింపజేస్తుం
న్నుండెడిది - యావతియో - యాస్త్రీ - వాసకసజ్జికా నాయికా
యనుబడును. ... ... *

తా— శయ్యాగృహములయందు - భోగోపకరణంబులజేత-
యలంకరింప - యత్నాసక్తురాలగు - స్త్రీ వాసకసజ్జికా నాయికా
యనబడును. ... ... *

విరహోత్కంఠితానాయికాలక్షణమ్.

మూ॥ చిరయత్యధికం కాంతే విరహోత్కంఠితోన్మనాః॥

టీ॥ అపరాధరహితుండగుప్రియుడు- రాక- బహుకాలము- సా
వకాశమును - జేయువాడౌచుండగను-మత్తురాలైనది - విరహో
త్కంఠితానాయికాయనబడును. అనపరాధియగు-ప్రియుడు- బ
హుకాలము రాక- సావకాశము జేయుటవలన- తత్ప్రాప్తిగోరకు
తహతహబడెడి-స్త్రీ విరహోత్కంఠితాయనుబడును- *

విప్రలబ్ధానాయికాలక్షణమ్.

మూ॥ క్వచిత్సంకేతమావేద్య దయితే నాధవంచితా। స్త్రీ
రార్తా విప్రలబ్ధేతి కళావిద్భిః ప్రకీర్త్యతే॥ *

టీ॥ ప్రియుని జేత- వకానాకస్థలము- నిర్దేశం జేయబడి-నంత
రమునందు- యాప్రియుని జేత- వంచింపబడినది - విప్రలబ్ధనాయి
కాయని-కామకళావేత్తులగు విద్వాంసుల జేజెప్పబడును - *

ఖండితానాయికాలక్షణమ్

మూ॥ సీత్వాన్యత్ర నిశాం ప్రాతరాగతే ప్రాణవల్లభే। అ
న్యాసంభోగచిహ్నైస్తు కుపితా ఖండితా మతా॥ *

టీ॥ తనప్రియుడు-మరివకనాయికాగృహమునందు- రాత్రిని-గడిపి
ప్రాతఃకాలమునందు - తనగృహమును గురించి - వచ్చినవాడౌ
చుండగను - అన్యస్త్రీయొక్క-సంభోగచిహ్నలుజేత- కోపిష్ఠురా

లైనది- యువతియో-యాస్త్రీ ఖండితానాయికాయనబడును-

కలహాంతరితానాయికాలక్షణమ్.

మూ॥ కోపాత్ప్రియంపరాణుద్య పశ్చాత్తాపసమన్వితా।
కలహాంతరితానామసూరిభిః పరికీర్తితా॥ *

టీ॥ ప్రణామాదులచే-అనుగృహవంతురాలుగా- జేయుచున్నం డెడి - ప్రియున్ని- కోపమువలన-తిరస్కరింపజేశి- నంతరంబునందు- పశ్చాత్తాపంబుదోడ - గూడినది - యువతియో - యాస్త్రీ కలహాంతరితానాయికాయనుబడును- ... ... *

ప్రోషితభర్తృకా నాయికాలక్షణమ్.

మూ॥ దేశాంతరగతేకాంతేఖిన్నా ప్రోషితభర్తృకా॥

టీ॥ కథలు జేత-మనోహరంబులగు-భోగంబులుచేత-వుపచారంబులు- జేత-రమింపజేయుచుండెడి - కాంతుండు - దేశాంతరమును-బొందిన- వాడౌచుండగను - ఖిన్నురాలైనది యువతియో-యాస్త్రీ- ప్రోషితభర్తృకానాయికాయనుబడును- *

అభిసారికానాయికాలక్షణమ్.

మూ॥ కాంతాభిసరణోద్యుక్తాస్మరార్తాసాభిసారికా॥

టీ॥ మన్మథపీడితురాలగు యాస్త్రీ-కాంతునిగురించిసంకేతస్థానమునకుబోవుటయందువుద్యుక్తురాలైయుండునో యాస్త్రీ-అభిసారికానాయికాయనుబడును- ... ... *

ఉత్తమమధ్యమాధమనాయికాభేదాః,

మూ॥ ఏతాసాంనాయికానాంతు త్రైవిధ్యంపరికీర్తితం।
ఉత్తమామధ్యమాచారాదధమేతిప్రకీర్తితః॥ *

టీ॥ పూర్వమందు జెప్పిననాయికలు- ఆచారమువల్ల-ఉత్తమా- మధ్యమా-అధమా యని- త్రివిధసంజ్ఞగలవారులైయుందురు.

ఉత్తమనాయికాలక్షణమ్.

మూ॥ విదధత్యప్రియంపత్యౌ ప్రియమాచరతిస్వయం।
వల్లభేసాపరాధేపితూష్ణీంతిష్ఠతిసోత్తమా॥ *

టీ॥ తనయొక్క-పతి- అప్రియమును జేశినవాడౌచుండగను-తాను యతనికి ప్రియమును జేసునో-తనయొక్క-వల్లభుడు-యపరాధము జేయువాడౌచున్నండగును- తూష్ణీభావమును-బొందినది యెవతియో యానాయికా- వుత్తమనాయికాయనబడును.

మధ్యమనాయికాలక్షణమ్.

మూ॥ పుంసిస్వయంకామయతికామయే ద్వాచతంవధూః।
సక్రోధేకృత్యకోమహాః సూనృతేసత్వవాదినీ॥ సాపరాధేపకర్త్రీస్యాత్ స్నిగ్ధేస్నిహ్యతివల్లభే। ఏవమాదిగుణోపేతామధ్యమాసాప్రకీర్తితా॥

టీ॥ నాయకుడుతనయొక్క-వల్లభుడు- తన్నుయపేక్షించితేయతన్ని- యపేక్షించునో- క్రోధముతోయుక్తుండైతే- కోపగించునో యతడు యథార్థమునుబలికితే- యథార్థమునుబలుకునో-యతడుయపరాధముజేశితే- యపరాధమునుజేసునో- యతడువిశ్వాసముజేసితే- విశ్వాసమును జేసునో- యివిమొదలగుగుణములుగలిగినది-మధ్యమనాయికాయనుబడును. *

అధమనాయికాలక్షణమ్.

మూ॥ అకస్మాత్కుప్యతిరుషంప్రార్థితాపినముంచతి।
సురూపంవావిరూపంవా గుణవంతమథాగుణం ॥
స్థవిరంతరుణంవాపియావాకామయతేద్రుతం। ఈ
ష్యాకోపవిషాదేషునియతాసాధమామతా॥ *

టీ॥ ఏనాయికా-నిర్హేతవుగా-గోపముచేసునో-ప్రార్థింపబడినదైనను-కోపమువిడవకయుండునో-రూపవంతుడుగాని-కురూ

పవంతుడు గాని-గుణవంతుడు గాని-నిర్గుణవంతుడు గాని - ముసలి
వాడు గాని-యౌవనవంతుడు గాని - యిటువంటిపురుషుని-జాగ్ర
తగా - జూడకనే - గోరునో - యీర్ష్యా-కోపమువిషాదము -
వీట్లయందు- నియతురాలై యుండునో - యానాయికా-అధమనా
యికా యనుబడును- *

ఆసాందూత్యాదయః.

మూ॥ దూతీ దాసీ సఖీ చేటీ ధాత్రేయీ ప్రాతివేశినీ। లింగి
నీ శిల్పినీ [illegible]ద్యాః సహాయాః పరికీర్తితాః॥

టీ॥ ఈనాయికలకు- సహాయులు-దూతీ- దాసీ- సఖీ-చేటీ-ధా
త్రేయీ- ప్రాతివేశినీ- లింగినీ- శిల్పినీ- వీరులుమొదలైనవారలు-
సహాయభూతులైనవారలని - తెలియవలయు-

స్థాయిరసాలంబనభూతనాయికాలక్షణమ్.

మూ॥ రసాలంబనభూతాయానాయికాత్రనిరూప్యతే।
సాస్వీయాపరకీయేతి సామాన్యేతి త్రిధామతా॥ *

టీ॥ యేనాయికా-రసమునకు- ఆలంబనభూతురాలై యుండు
నో- ఆస్త్రీయు నాయికాయనబడును- యానాకా- స్వీయ్యాయని
యు- పరకీయ్యాయనియు-సామాన్యాయనియు-మూడువిధంబుల
గా జెప్పబడియుండును- ... ... *

స్వీయ్యాలక్షణమ్.

మూ॥ సంపత్కాలేవిపత్కాలేయానముంచతివల్లభమ్।
శీలార్జవగుణోపేతా సాస్వీయాపరికీర్తితా॥

టీ॥ సంపత్కాలమునందు-విపత్కాలమునందు- శీలరుజుత్వాది
గుణములు జేతగూడినదై-నాయకుణ్ని విడువక-యున్నస్త్రీ-స్వీయా
యనుబడును- ... ... *

సాత్రివిధా.

మూ॥ ముగ్ధామధ్యాప్రగల్భేతి త్రేధా సాతునిగద్యతే॥

టీ॥ ఆనాయికా-ముగ్ధాయనియు-మధ్యాయనియు ప్రగల్భాయ
నియు-మూడువిధంబులుగాయుండును- ... ... *

ముగ్ధాలక్షణమ్.

మూ॥ ఉదయద్యవ్వనాముగ్ధాలజ్జావిదితమన్మథా॥

టీ॥ వుదయించినయావ్వనముగలిగినదియు-లజ్జచేత- తెలియబడక
యుండెడికామంగలదియు - యువతియో - యాస్త్రీ - ముగ్ధాయ
నబడును- ... ... *

మధ్యాలక్షణమ్.

మూ॥ లజ్జామన్మథమధ్యస్థామధ్యమోదితయవ్వనా॥

టీ॥ లజ్జాకామము-వీట్లయొక్క-మధ్యమునందు- యుండెడి- ఉద
యించినయవ్వనముగలిగినదియవతియో- యాస్త్రీ - మధ్యాయన
బడును- ... ... *

ప్రౌఢాలక్షణమ్-

మూ॥ స్మరమందీకృతవ్రీడాప్రౌఢాసంపూర్ణయావ్వనా॥

టీ॥ కామముజేతమందముజేయబడ్డ లజ్జగలిగినదియు - సంపూ
ర్ణంబైనయావ్వనముగలిగినది యువతియో - యాస్త్రీ- ప్రౌఢా
యనుబడును- ... ... *

పరకీయాలక్షణమ్-

మూ॥ పరానురాగవ్యాపారగోపనేదత్తమానసా॥
పరకీయేతిసాప్రోక్తాభరతాగమవేదిభిః॥

టీ॥ పరపురుషునియందుయుండెడి-అనురాగవ్యాపారములయొ
క్క-దాపుట- గొరకు ఇవ్వబడ్డమనస్సుగలిగినదియువతియో- యా
స్త్రీపరకీయ్యాయనుబడును- ... ... *

సామాన్యనాయికాలక్షణమ్-

మూ॥ సామాన్యాసైవగణికాకలాప్రాగల్భ్యధౌర్త్య
యుక్। విత్తమాత్రాశయాలోకేపురుషేష్వనురాగిణీ॥
ఏతస్యానానురాగస్స్యాద్గుణవత్యపినాయకే।భ
గ్నకామాన్నృతార్థజ్ఞాన్బాలపాషండషండ
కాన్॥ రక్తేవరంజయేన్నిత్యంనిస్స్వానాశునివాసయేత్।
తస్యాదౌత్యప్రభృతయోగుణాస్తదుపయోగినః॥

టీ॥ సంగీతముఅభినయము-మదులగు-అనేకవిద్యాప్రౌఢిమను-ధైర్యమును- బొందినదియు- లోకమున దు- ద్రవ్యాశజేతను- పురుషులయందు- యనురాగముగలదియువతియో- ఆస్త్రీ - సామాన్యయనుబడును- యిదియే- గణికా-యీసామాన్యనాయికకు- గుణవంతుడైననాయకునియందు- ద్రవ్యాశజేత-యనురాగాబినయమేగాని- అనురాగముయుండదు- ధనాగముముగల్గితే- తనకాపట్యముదెలియకయథార్థముగాదెలిసియుండెపి-వారులను - భగ్నమైనకామముగలిగినవారులును-బాలులును-పాషండులును-నపుంసకులును-అనురాగంగలిగినదానివలెనే-అనురంజనజేసును-దరిద్రలగువారులును-జాగ్రతగాను-వెళ్ళగొట్టును-యీస్త్రీకిదౌత్యముమదులగుగుణములు-సహాయములనిజెప్పబడుతున్నది-

అథశృంగారనాయకాః

మూ॥ పతిశ్చోపపతిశ్చైవవైశికశ్చతశఃపరం॥ స్వీయాద్యా
దీనాంనాయికానాంనాయకాఃకథితాబుధైః॥

టీ॥పతియనియు- ఉపపతియనియువైశికడనియు- శృంగారనాయకలు- త్రివిధముగా- యుందురని-దెలియవలయు-

పతిలక్షణమ్.

మూ॥వేదశాస్త్రానురోధేనపాణింగృహ్ణాతియస్త్రియాః।

సవివపతిరిత్యుక్తఃవిద్వద్భిరిహశాస్త్రతః॥

టీ॥ ఏపురుషుండు- వేదము- శాస్త్రము - పీటలనుయను సరిందిస్త్రీయొక్క-హస్తమును - గ్రహించినవాడగునో - ఆపురుషుడే-ఆస్త్రీకి- పతియని-విద్వాంసులచేత-శాస్త్రమువల్ల చెప్పబడును.

ఉపపతిలక్షణమ్-

మూ॥ ప్రలోభ్యాన్యవధూంభుజ్తే-ఉపాయైర్వివిధైరపి॥
సతూపపతిరిత్యుక్తఃవిద్వద్భిరిహశాస్త్రతః॥

టీ॥ యేపురుషుండు- నానావిధములైన ఉపాయములచేతను-అన్యస్త్రీని- మోసగించియనుభవించునో-యతడు విద్వాంసులచేత-శాస్త్రమువలన ఉపపతియనిజెప్పబడును- *

వైశికలక్షణమ్

మూ।వేశ్యాబహుళసంభోగసమాసాదితగౌరవః।విత్త
వ్యయీవిలాసీచవైశికఃపరికీర్తితః॥ *

టీ॥ వేశ్యాస్త్రీలయొక్క-బహుసంభోగముల జేతను-పొందబడినగౌరవముగలవాడును- ద్రవ్యవ్యయమును జేయువాడును- విలాసములుగలవాడు-యెవడో-యతడు-వైశికడనుబడును- *

అథనాయకావిశేషాః.

మూ॥ ఉదాత్తఉద్ధతశ్చైవలలితశ్శాంతఇత్యపి। ధీరపూ
ర్వాఅమీపూర్వైశ్చత్వారోనాయకాస్మృతాః॥

టీ॥ ఉదాత్తుండు- ఉద్ధతుండు- లలితుండు-శాంతుండు- యనెడియీనలుగురునాయకులు- ధీరశబ్దమే- పూర్వమందు గాగలవారని-పూర్వీకులైనవిద్వాంసులచేత- జెప్పబడియుందురు - యనగా- ఉదాత్తాదినలుగురునాయకులు- ప్రత్యేకప్రత్యేకంబుగా -ధీరోదాత్తుడనియు -ధీరోద్ధతుడనియు-ధీరలలితుడనియు- ధీరశాంతుడనియు-యీరీతున - నాయకవిశేషలుయని-విశేషనాయకులని - జెప్పబడి

యుందురు. ... ... *

ధీరోదాత్తనాయకలక్షణమ్.

శ్లో॥ మహాసత్వోఽతిగంభీరః క్షమావానవికత్థనః। ప్రతాప
రుద్రవద్ధీరో ధీరోదాత్తస్స సమ్మతః॥ *

టీ॥ క్రోధాదులచేత తిరస్కరింపబడిన అంతఃకరణగలవాడు-మహా
సత్వుండనియు- ఆకారగుప్తితోడగూడియుండువాడు గంభీరుండ
నియు- పరులయొక్క - దుఃఖాపహరణేచ్ఛగలవాడు- కృపావం
తుడనియు-ఆత్మశ్లాఘరహితుండైనవాడు- అవికత్థుండనియు-ఇత్యా
దిగుణముగలవాడుయెవడో - యతడు-ప్రతాపరుద్రణితోడ- ధీరో
దాత్తుండనబడునని తాత్పర్యము- ... ... *

ధీరోద్ధతనాయకలక్షణమ్.

శ్లో॥ దర్పమాత్సర్యభూయిష్ఠశ్చండవృత్తిర్వికత్థనః। మా
యావీసులభక్రోధస్స ధీరోద్ధత ఉచ్యతే॥

టీ॥ మదమాత్సర్యాదులచేతను-యధికుడైనవాడు-రౌద్రవృత్తిగల
వాడు-ఆత్మశ్లాఘనయందు-ఆసక్తుండగువాడు-మంత్రాదిబలముచే
తను-యుండెడివస్తువులయొక్క ప్రకాశమును- జేయుకయుండువా
డు-యవడో- యతడుధీరోద్ధతనాయకుండనుబడును. *

ధీరలలితనాయకలక్షణమ్.

శ్లో॥ నిశ్చింతో ధీరలలితః కలాసక్తస్సుఖైకభూః॥

టీ॥ పుత్రాదులయందు ఉంచబడ్డయోగక్షేమముగలవాడౌటచేత-
చింతారహితుండు - గీతాదులయందు - ఆసక్తుండగువాడు-
భోగప్రవణుండగువాడు-యవండో-యతడు- ధీరలలితనాయకుండ
నబడును- ... ... *

ధీరశాంతనాయకలక్షణమ్.

శ్లో॥ ధీరశ్శాంతః ప్రసన్నాత్మా ధీరశాంతో ద్విజాదికః॥

టీ॥ క్లేశమునుసహించువాడును- శమప్రధానుండగువాడును-సం
తుష్టంబైన-యంతఃకరణముగలవాడును - బ్రాహ్మణుడు మొదలగు
వాడుయెవడో-యతడుధీరశాంతనాయకుండనుబడును.

పాఠాంతరమ్.

మూ॥ సామాన్యగుణయుక్తస్తు ధీరశాంతో ద్విజాదిక ఇతి॥

టీ॥ సామాన్యగుణములతోడను-గూడకొనియుండువాడు - ధీర
శాంతనాయకుండనుబడును- *

అథ చత్వారశ్శృంగారనాయకాః

మూ॥ ఏతే శృంగారవిషయాశ్చత్వారస్యుః పృథక్పృథక్।
అనుకూలో దక్షిణశ్చ ధృష్టశ్శఠ ఇతి స్మృతాః॥

టీ॥ శృంగారరసవిషయులగు- నాయకులు - అనుకూలడనియు-
దక్షిణడనియు- ధృష్టుడనియు-శఠడనియు- ప్రత్యేకప్రత్యేకంబుగా-
నాల్గువిధంబులుగాజెప్పబడియుందురు. ... *

అనుకూలనాయకలక్షణమ్.

శ్లో॥ ఏకాయత్తోఽనుకూలస్స్యాత్సదాత్మానురంజయన్।
అన్యస్త్రీదర్శనాదిభ్యో నివృత్తనిజమానసః॥

టీ, ఇతరస్త్రీలయొక్క-దర్శనాదులవలన- తిరిగినమనస్సు- గల
వాడు - స్వస్త్రీయందుఅనురాగముగలవాడు- ఆస్వస్త్రీని-అనురంజ
నజేయువాడు అనుకూలనాయకుండగును-

దక్షిణనాయకలక్షణమ్.

శ్లో॥ బహ్వీషు విద్యమానాసు స్వాశ్రితాసు నిరంతరం।
సమప్రీతిం చకుర్వాణస్స దక్షిణ ఇతి స్మృతః॥

టీ॥ సర్వకాలమందును- యనేకులైన- తన్నాశ్రయించియుండె
డి స్త్రీలయందు - సమానంబైన - యనురాగమును జేయువాడు-
దక్షిణనాయకుండనుబడును- ... ...*

ధృష్టనాయకలక్షణమ్.

శ్లో॥ వ్యక్తాగాగతభీర్ధృష్టః వారితోఽపినముంచతి।
తామేవానుసరత్యాశుప్రణామానునయాదిభిః॥

టీ॥ తనచేత-జేయబడిన-యపరాధము-నాయకజేతను-దెలియబ డినదైనను-భయరహితుండై- నివారితుండై - యాస్త్రీని-పాదప్రణామప్రార్థనాదులచే-జాగ్రతగాయనుసరిస్తున్నాడో-యతండు-ధృష్టనాయకుండనుబడును- ... ... *

శఠనాయకలక్షణమ్.

శ్లో॥ప్రియాయామనురక్తాయాంగూఢవిప్రియకర్మకృత్।
అతశ్శఠఇతిప్రోక్తఃభావశాస్త్రవిచక్షణైః॥

టీ॥ప్రియురాలు-తనకుఅనురక్తురాలై యిండినదౌచుండగను- యాప్రియ రాలుకు- గూఢముగా-అప్రియము జేశినవాడు-శఠనాయకుండనుబడును- ... ...

ఏతేషాంసహాయాః

శ్లో॥ పీఠమర్దోవిటశ్చేటఃవిదూషకఇతిస్మృతాః॥

టీ, ఈచతుర్విధశృంగారనాయకులకు-పీఠమర్దకుండును-విటుండును-చేటుటండను-విదూషకుండను- యీనల్గురు - సహాయులై యుందురు. ... ... *

పీఠమర్దాదిలక్షణమ్.

శ్లో॥ కించిదూనఃపీఠమర్థఃఏకవిద్యోవిటస్మృతః।
సంధానకుశలఃశ్చేటఃహాస్యప్రాయోవిదూషకః॥

టీ, నాయకునికి-కొంచము-తక్కువైనవాడు - పీఠమర్దకుండనియు - వగకామకళావిద్యావంతుడగువాడు-విటుండనియు-నాయికానాయకలుకు- సంధీజేయువాడు- చేటుండనియు-హాస్యమునుజేయువాడు - విదూషకుండనియుయీనలుగురు- యీనాయకులకు

సహాయులనుబడుదురు- ... ... *

విప్రలంభసంయోగశృంగారములు-

విప్రలంభశృంగారలక్షణమ్.

శ్లో॥ కాలక్షేపస్తుసంప్రాప్తైఃకార్యాద్వాపారతంత్ర్యతః।
ఏకగ్రామస్థయోర్యూనోర్విరహస్సోఽభిధీయతే॥
ఔత్సుక్యచింతానిశ్వాసవితరాద్యనుభావభాక్॥

టీ,ఏకగ్రామమునందుండెడి యౌవ్వనస్థులగు-నాయికానాయకులకు కార్యంవల్లను-పరాధీనతవల్లనేగాని- పరస్పరంగూడుటకు కాలక్షేపమగుట- విప్రలంభశృంగారమనుబడును - దీనియందు-ఔత్సుక్యము- చింతా-నిట్టూర్పు- వితరణముమదులగుఅనుభావంబులుగలిగియుండును. ... ... *

మానకృతవిప్రలంభశృంగార లక్షణమ్.

శ్లో॥ ఈక్షణాలింగనాదీనాంనిరోధోమానఉచ్యతే।
ప్రణయేర్ష్యాప్రభేదేన ద్వివిధస్సోఽభిధీయతే॥

టీ, చూడడము - ఆలింగనము- యివిమదులైన వాట్లుయొక్క-నిరోధము - మానకృతవిప్రలంభశృంగారమనుబడును — ప్రణయము - ఈర్ష్యాయనడిభేదముచేతను- ఇది- రెండువిధంబులుగా చెప్పబడును.

ప్రణయమానకృతవిప్రలంభశృంగారలక్షణమ్.

శ్లో॥ తత్రప్రణయమానస్స్యాదాజ్ఞోలంఘనతోమిథః।
అభాషణంచవైముఖ్యమిత్యాద్యైరనుభావ్యతే॥

టీ, వాట్లుయందు - అన్యోన్యముయొక్క - ఆజ్ఞా- ఉల్లంఘనమువల్ల- బుట్టినది - ప్రణయమానకృతవిప్రలంభమనుబడును- ఇది-మాటలాడకయుండుట- విముఖత్వము - యివిమదులైనవాట్లుచేత అనుభావింపబడుతున్నదును.

ఈర్ష్యామానకృతవిప్రలంభశ్శృంగారలక్షణమ్.

శ్లో, ఈర్ష్యామానస్తుయఃకోపః ప్రియేజ్ఞాతాన్యసంగమే॥
అభాషణముపాలంభోభర్త్సనంతాడనంతథా।
వైముఖ్యమశ్రుచామర్ష ఇత్యాద్యైరనుభావ్యతే।
తజ్జ్ఞానంశ్రవణాద్దృష్టేరనుమానాచ్చవాభవేత్॥

టీ, నాయకుడు దెలియబడ్డ - అన్యనాయికా సంగమముగల వాడగుచుండగను - యేకోపముగలుగునో - యది - ఈర్ష్యామానకృతవిప్రలంభమనుబడును - మాటలాడకయుండుట-నిందా-భర్త్సించుట - తాడనము - విముఖత్వము- కన్నీరు - క్రోధము-యివిమదులైనవాట్లు జేతను- అనుభవింపబడును - అజ్ఞానము-వినుట- చూచుట- సందేహము- వీట్లవల్ల-గలుగును.

యీశ్రవణాదుల నిరూపణము.

శ్లో, శ్రవణందూతికాదిభ్యోదృష్టిస్స్యాత్స్వయంవిలోకనమ్।
అనుమానంస్వప్నగోత్రస్ఖలనాదిభిరుచ్యతే॥

టీ, శ్రవణమనగా- దూతికామదులైనవారివలన-వినడము-దృష్టియనగా - తానే ప్రత్యక్షముగాచూడడము - అనుమానమనగా- స్వప్నమునందు- నామస్ఖలనమగునట్లుబిలుచుట - వీట్లచేత-చెప్పబడును.

ప్రవాసవిప్రలంభశ్శృంగారలక్షణమ్.

శ్లో, దేశాంతరస్థితిర్వ్యాఘుప్రవాసస్సోభిధీయతే।
కార్శ్యపాండిమనిశ్వాసచింతాదైన్యాశ్రుగద్గదా।
లంబాళకత్వమిత్యాద్యాఅనుభావాస్సమీరితాః॥

టీ, నాయికానాయకులయొక్క - దేశాంతరములయందు - ప్రత్యేకప్రత్యేకంబుగయుండుటప్రవాసవిప్రలంభమనుబడును- వీనియందు-కార్శ్యము- పాండిమ- నిట్టూర్పు- చింతా - దైన్యము-

కన్నీరు- గద్గదస్వరము- లంబాళకత్వము-యివిమదులైన-అనుభావములుగలిగియుండును.

శాపవిప్రలంభశ్శృంగారలక్షణమ్.

శ్లో, శాపస్తుజాడ్యజాచ్ఛాపాత్సుదూరేవాసన్నిధౌ।
చింతాసంతాపనిశ్వాసపాండిమాద్యనుభావభాక్।
అయోగవిప్రలంభోక్తాదశావస్థాయథోచితమ్।
ఆస్యేషువిప్రలంభేషుభవేయురితికీర్తితాః॥

టీ, దూరమందుయుండిన సమీపమునందుండిన- జడతవల్ల బుట్టిన- శాపము- శాపవిప్రలంభమనుబడును- వీనియందు- చింతా-సంతాపము-నిశ్వాసము- పాండిమమదులైన- అనుభావంబులుగలిగియుండును- అయోగవిప్రలంభమునందు- జెప్పబడిన దశావస్థలు తదన్యవిప్రలంభములయందు - యథోచితముగ - గలిగియుండనని జెప్పబడియుండును.

సంభోగశృంగారలక్షణమ్.

శ్లో, అనుకూలౌనిషేవేతే యత్రాన్యోన్యంవిలాసినౌ।
దర్శనస్పర్శనాదీని ససంభోగఉదాహృతః।
స్మితభ్రూలలితాదృష్టిలలితంమధురంవచః।
స్తంభాద్యాస్సాత్వికాస్సర్వేచేష్టాలీలాదయోపిచ।
ప్రసన్నముఖరాగశ్చఇత్యాద్యాఅనుభావకాః।
జిగుప్సాశమనిర్వేదవ్యాధ్యున్మాదామదోమృతిః।
విషాదోమర్షఆలస్యమపస్మారోత్రవర్జితాః॥

టీ, యచ్చట- నాయికానాయకులు-అన్యోన్యముగ - అనుకూలులై-విలాసముగలవారులై-దర్శనస్పర్శనాదులను-బొందియుదురోయదిసంభోగశృంగారమనుబడును - వికసితములైన - బొమ్మలుచేత-మనోహరంబైన-చూపు-మనోహరంబైనవచన

ఈర్ష్యామానకృతవిప్రలంభశృంగారలక్షణమ్.

శ్లో, ఈర్ష్యామానస్తుయఃకోపఃప్రియేజ్ఞాతాన్యసంగమె॥
అభాషణముపాలంభో భర్త్సనం తాడనం తథా,
వైముఖ్యమశ్రుచామర్ష ఇత్యాద్యైరనుభావ్యతె।
తజ్జ్ఞానం శ్రవణాద్దృష్టేరనుమానాచ్చవాభవేత్॥

టీ, నాయకుడు దెలియబడ్డ - అన్యనాయికా సంగమముగల వాడగుచుండగను - యేకోపముగలుగునో - యది - ఈర్ష్యామానకృతవిప్రలంభమనుబడును - మాటలాడకయుండుట-నిందా-భర్త్సించుట - తాడనము - విముఖత్వము- కన్నీరు - క్రోధము-యివిమదులైనవాట్లు జేతను- అనుభవింపబడును - ఆజ్ఞానము-వినుట- చూచుట- సందేహము- వీట్లవల్ల-గలుగును.

యీ శ్రవణాదుల నిరూపణము.

శ్లో, శ్రవణందూతికాదిభ్యోదృష్టిస్సాక్షాద్విలోకనమ్।
అనుమానంస్వప్నగోత్రస్ఖలనాదిభిరుచ్యతె॥

టీ, శ్రవణమనగా- దూతికామదులైనవారివలన-వినడము. దృష్టియనగా - తానే ప్రత్యక్షముగాచూడడము - అనుమానమనగా- స్వప్నమునందు- నామస్ఖలనమగునట్లుబిలుచుట - వీట్లచేత-చెప్పబడును.

ప్రవాసవిప్రలంభశృంగారలక్షణమ్.

శ్లో, దేశాంతరస్థితిర్యాసుప్రవాసస్సోభిధీయతె।
కార్శ్యపాండిమనిశ్వాసచింతాదైన్యాశ్రుగద్గదా।
లంబాళకత్వమిత్యాద్యాఅనుభావాస్సమీరితాః॥

టీ, నాయికానాయకులయొక్క - దేశాంతరములయందు - ప్రత్యేకప్రత్యేకంబుగయుండుట ప్రవాసవిప్రలంభమనుబడును- వీనియందు-కార్శ్యము- పాండిమ- నిట్టూర్పు- చింతా - దైన్యము-

కన్నీరు- గద్గదస్వరము- లంబాళకత్వము-యివిమదులైన-అనుభావములుగలిగియుండును.

శాపవిప్రలంభశృంగారలక్షణమ్.

శ్లో, శాపస్తుజాడ్యజాచ్ఛాపాత్తుసదూరేవాపసన్నిధౌ।
చింతాసంతాపనిశ్వాసపాండిమాద్యనుభావభాక్।
అయోగవిప్రలంభోక్తాదశావస్థాయథోచితమ్।
ఆస్యేహవిప్రలంభేషుభవేయురితికీర్తితాః॥

టీ, దూరమందుయుండిన సమీపమునందుండిన- జడతవల్ల బుట్టిన- శాపము- శాపవిప్రలంభమనుబడును- వీనియందు- చింతా- సంతాపము-నిశ్వాసము- పాండిమమదులైన- అనుభావంబులుగలిగియుండును- అయోగవిప్రలంభమునందు- జెప్పబడిన దశావస్థలు- తదన్యవిప్రలంభములయందు - యథోచితముగ - గలిగియుండనని జెప్పబడియుండును.

సంభోగశృంగారలక్షణమ్.

శ్లో, అనుకూలౌనిషెవేతే యత్రాన్యోన్యంవిలాసినౌ।
దర్శనస్పర్శనాదీని ససంభోగఉదాహృతః।
స్మితభ్రూలలితాదృష్టిఃలలితంమధురంవచః।
స్తంభాద్యాస్సాత్వికాస్సర్వేచేష్టాలీలాదయోపిచ।
ప్రసన్నముఖరాగశ్చఇత్యాద్యాఅనుభావకాః।
జుగుప్సాశమనిర్వేదవ్యాధ్యున్మాదామదోమృతిః।
విషాదోమర్షఆలస్యమపస్మారోత్రవర్జితాః॥

టీ, యచ్చట- నాయికానాయకులు-అన్యోన్యముగ - అను
లులై- విలాసముగలవారులై -దర్శనస్పర్శనాదులను-బొందియ
దురో యదిసంభోగశృంగారమనుబడును - వికసితములైన -
బొమ్మలుచేత-మనోహరంబైన-చూపు-మనోహరంబైనవచన

ప్ర[illegible]ములగు-[illegible] సాత్త్వికభావంబులు [illegible]లాపములగు-శృం
గారచేష్టలు-[illegible]-ఇ[illegible]లగు-[illegible]భా
వంబులు- [illegible]-[illegible]-[illegible]-నిర్వేద
ము- వ్యాధి- ఉ[illegible]- మరణము - [illegible] విషాదము- అమర్ష
ము - ఆలస్యము - [illegible]ము [illegible]సంభోగశృంగారమునం
దు వర్జితంబులై [illegible]యుండును - [illegible] సంచారిభావములు -
గలిగియుండును.

శ్లో, ద్వివిధస్సతుసంక్షిప్తస్సంపన్నశ్చేతి కథ్యతే।
యువానౌయత్రసంక్షిప్తాః సాత్త్వికవ్రీడితాదిభిః।
ఉపచారాస్సక్షేపేతేసంక్షిప్తఇతీరితః।
ప్రోషితాగతయోర్యూనోర్భోగస్సంపన్నఈరితః॥

టీ, యీసంభోగశృంగారము- సంక్షిప్తమనియు - సంపన్న
మనియు- రెండువిధంబులై యుండును. యౌవనస్థులగు- నాయికా
నాయకలు-సాత్త్వికము-శిగ్గు-మదులగువాట్లచేత- సంక్షిప్తంబులైన
యుపచారములను-బొందినది- సంక్షిప్తమనుబడును-దేశాంతరగ
తులై- గూడినవారియొక్క-సంభోగము-సంపంన్నమనబడును.

అథనవరసాః

శ్లో॥ శృంగారహాస్యకరుణారౌద్రవీరభయానకాః।
భీభత్సాద్భుతశాంతాశ్చరసాఃపూర్వైరుదాహృతాః॥

టీ॥ శృంగారరసమనియు-హాస్యరసమనియు-కరుణారసమనియు-
రౌద్రరసమనియు- వీరరసమనియు-భయానకరసమనియు- భీభత్స
రసమనియు- అద్భుతరసమనియు - శాంతసరమనియు - యీరస
ములు-పూర్వీకులైనవిద్వాంసులజేత-ఉదాహరింపబడియుండును-
వీట్లయొక్క-కస్థాయిభావంబులు.

శ్లో॥ రతిర్హాసశ్చశోకశ్చక్రోధోత్సాహౌభయంతథా।

జుగుప్సావిస్మయశమాః స్థాయీభావానవక్రమాత్॥

శృంగారరసమునకు - రతిస్థాయిభావము - హాస్యరసము
నకు-హాసముస్థాయిభావము-కరుణారసమునకు శోకము- స్థాయి
భావము- రౌద్రరసమునకు- క్రోధముస్థాయిభావము - వీరరసమున
కు-వుత్సాహముస్థాయిభావము-భయానకరసమునకు- భయము-
స్థాయిభావము- భీభత్సరసమునకు- జుగుప్సాస్థాయి భావము-
అద్భుతరసమునకు- విస్మయముస్థాయిభావము - శాంతరసమున
కు- శమము స్థాయీభావము - యీచొప్పున శృంగారాదినవరస
ములకు- తొంమిదిస్థాయిభావంబులు- గలిగియుండును- *

శృంగారరసలక్షణమ్

శ్లో॥ రసేషుతత్రశృంగారఃప్రథమంవక్ష్యతేస్ఫుటం।
విభావైరనుభావైశ్చసాత్త్వికైర్వ్యభిచారిభిః॥
నీతాసదస్యరమ్యత్వంరతిశ్శృంగారఉచ్యతే॥

టీ॥ పూర్వమందుజెప్పబడిన-శృంగారాదినవరసములయందు-
ప్రథమతః - శృంగారరసము జెప్పబడుచున్నది - విభావములు -
అనుభావములు-సాత్త్వికభావములు-వ్యభిచారీభావములు-వీట్లచేతను
సభాసదాస్వాద్యత్వమును- బొందిన- రతిస్థాయిభావము శృంగా
రరసమనిజెప్పబడియుండును- ... ... *

శ్లో॥ నాయికానాయకోవాపితత్రచాలంబనంమిథః।
రూపయౌవనలావణ్యకులశీలాదితద్గుణైః॥
వాగ్భిశ్చమధురాలాపగీతకర్ణకలాదిభిః।
చేష్టాభిర్భుజవిక్షేపకటాక్షహసితాదిభిః॥
అలంకారైస్స్రగాలేపదుకూలకటకాదిభిః।
తటస్థైశ్చంద్రదీపాద్యైర్భావైరుద్దీపితాతతః॥
కాంతదృష్టిప్రసన్నాస్యరాగాద్యైరాంగికైరపి।

వాచికైర్మధురాలాపగుణసంకీర్తనాదిభిః ॥
సాత్త్వికస్తంభకంపాద్యైరనుభావైః ప్రకాశితా।
ఔత్సుక్యచింతాహర్షాద్యైస్సంపుష్టా సహకారిభిః॥
యారతిస్థాయినీ సైవభావాద్యైరభిరంజితా।
రస్యమానాసహృదయైర్యాతిశృంగారతామియం॥

టీ॥ ఆరతిస్థాయి- నాయికానాయకలుకు- ఆలంబనభావరూపమైనది- రూపము- యౌవ్వనము- లావణ్యము-కులము- సుస్వభావము- మదులైన- నాయికానాయకులయొక్క- గుణంబులచే- మధురంబులైనబలుకులచే- సంగీతవిద్యమదులగువానిచే - భుజవిక్షేపము- కోనగంటిజూపు- హాసము-మదులైనవానిచే- చేష్టలుచే-పుష్పంబులు- గంధము-వస్త్రంబులు- హస్తాభరణంబులు-మదులగు-అలంకారంబులచే - చంద్రదీపాదులగు- తటస్థంబనెడి - ఉద్దీపనములచే- ఉద్దీపితమైమనోహరంబైన-జూపు- ప్రసన్నంబైన- ముఖరాగము- మదులగు-ఆంగికములచేతను- మధురంబైన - ఆలాపము- గుణములయొక్క-కీర్తనమదులగు- వాచకములచేతను- స్తంభముకంపము- మదులగు-సాత్త్వికభావంబులచేతను- ప్రకాశితమై- ఔత్సుక్యము- చింతా-హర్షము-మదులగు- సహకారములచేతను- పోషింపబడిన- యారతిభావంబులచేరంజితమై- రసికులచేత-ఆస్వాద్యమానమై-శృంగారరసభావమును బొందియుండును-

సంభోగశృంగారలక్షణమ్

శ్లో॥ అనుకూలౌనిషేవెతెయత్రాన్యోన్యంవిలాసినౌ।
దర్శనస్పర్శనాదీనిసనంభోగఉదాహృతః॥
స్మితభ్రూవిలలితాదృష్టిఃలలితంమధురంవచః।
స్తంభాద్యాస్సాత్త్వికాస్సర్వేచేష్టాలీలాదయోపిచ॥
ప్రసన్నముఖరాగశ్చఇత్యాద్యాఅనుభావకాః।

జుగుప్సాశమనిర్వేదవ్యాధ్యున్మాదమదో
మృతిః। విషాదోమర్షఆలస్యమపస్మారోత్ర
వర్జితాః॥

టీ॥ యచ్చట-నాయికానాయకలు-అన్యోన్యముగా- అనుకూలులై - విలాసముగలవారులై - దర్శనస్పర్శనాదులను - బొందియుందురో- యదిసంభోగశృంగారమనబడును-, వికసితములైన కనుబొమ్మలుచేత - మనోహరంబైనచూపు - మనోహరమైనవచనము- స్తంభముమదులగు - సమస్తసాత్త్విక భావంబులు- లీలామదులగు- శృంగారచేష్టలు - ప్రసన్నంబైనముఖరాగము- యివిమదులగు- అనుభావంబులు- దీనియందుగలిగియుండును - జుగుప్సాశమము- నిర్వేదము- వ్యాధి- ఉన్మాదము- మదము- మృతియు- విషాదము- అమర్షము- ఆలస్యము- అపస్మారము- ఇవిసంభోగశృంగారమునందు- వర్జితంబులైయుండును-తదితరసంచారీభావంబులు- గలిగియుండును. ... ... *

విప్రలంభశృంగారలక్షణమ్.

శ్లో॥ కాలక్షేపస్తుసంప్రాప్తేః కార్యాద్వాపార
తంత్ర్యతః। ఏకగ్రామస్థయోర్యూనోర్విరహ
స్సోభిధీయతే। ఔత్సుక్యచింతానిశ్వాసవిత
రాకాద్యనుభావభాక్॥

టీ॥ ఏకగ్రామమునందుండెడి- యవ్వనస్థులగు - నాయికానాయకులకు- కార్యమువలన - పరాధీనతవల్లనేగాని - పరస్పరంగూడుటకు- కాలక్షేపమగుట- విప్రలంభశృంగారమనబడును-వీనియందు- ఔత్సుక్యము- చింత- నిట్టూర్పు - వితర్కముమదులగుఅనుభావంబులు - గలిగియుండును. ... ... *

వీరరసలక్షణమ్

శ్లో॥ విభావై రనుభావైశ్చ సాత్వికై ర్వ్యభిచారిభిః।
నీతస్సదస్యరస్యత్వ ముత్సాహో వీర ఉచ్యతే॥
యద్వాలంబనతస్తత్తద్గుణదానాదిదీపితః। ప్ర
సన్నముఖరాగాద్యై ర్యరనుభావ్యోభవేదయం॥
ఔత్సుక్యచింతా హర్షాద్యైః పోష్యతేసహ
కారిభిః॥

టీ॥ విభావానుభావసాత్వికవ్యభిచారిభావములచే- సభాసదా
స్వాదనీయత్వమును - బొందింపబడ్డదై - ఆలంబనగుణదానములుమ
దులగువాట్లచే- ఉద్దీపితంబైన ఉత్సాహస్థాయిభావము- వీరరస
మగును- ఇది- ప్రసన్నముఖరాగమమదులగువాట్లచే- భావింపబడి
నది- ఔత్సుక్యము- చింతా- హర్షము - మదులగు- సహకారుల
చే- పోషింపబడియుండును. ... *

కరుణరసలక్షణమ్

శ్లో॥ విభావై రనుభావైశ్చసాత్వికై ర్వ్యభిచారిభిః।స
దస్యాస్వాద్య తాంనీతః శోకః కరుణఈరితః ॥
ధర్మనాశోర్థనాశశ్చబాంధవేష్టజనక్షయః।
వధోద్బంధశ్చ దారిద్ర్యం పదభ్రంశః పరాజ
యః॥ దేవోపహతిధిక్కారౌ వ్యాధిశ్శాపోప
సంశనం। ఇత్యాద్యాలంబనంద్రష్ట మనుభూ
తంశ్రుతంచవా॥ యస్యచోద్దీప నంజ్ఞేయమా
లంబనగుణాశ్రయం। కేశవాసోంగసంస్కా
రవైధుర్యం ప్రస్తగాత్రతా॥ రక్తాభోముఖ
రాగశ్చసబాష్పామం ధరాచదృక్। భూపా
తోముఖవైవర్ణ్యంబాహుపాతోవికత్థనం॥ వి

న్యాసోహస్తయోమూర్ధ్ని నిశ్వాసోచ్ఛ్వాస
సదీర్ఘతా। ఉరశ్శిరోముఖస్యాపి తాడనంలుం
ఠనంభువి॥ హాహాకారస్తథాక్రందో విలాపః
పరిదేవనం। భావాస్త్వం భాదయస్సర్వే భవే
యురనుభావకాః॥ నిర్వేదోదైన్యమాలస్యము
న్మాదవ్యాధిసుప్తయః।నిద్రామోహశ్రమోగ్లాని
శ్చింతాస్మృతిరపస్మృతిః॥ విషాదోజాడ్యమౌత్సు
క్యంశంకామరణమేవచ। ఏతేసంచారిణః ప్రో
క్తాః కరుణేమునిసమ్మతాః॥ ఉత్తమాధమమ
ధ్యేమయథాయోగ్యంభవంత్యమీ॥

టీ॥ విభావానుభావసాత్విక- వ్యభిచారిభావములచేత - సభా
సదులకు-ఆస్వాద్యత్వమును-బొందింపబడ్డ-శోకస్థాయి- కరుణరస
మగును- వీనియందు - ధర్మనాశము - ద్రవ్యనాశము- ఇష్టజన
బాంధవజననాశము- వధఉద్బంధము - దారిద్ర్యము - పదభ్రంశ
ము- పరాజయము- దేవోపహతియు-ధిక్కారము-వ్యాధీ - శాప
మును జెప్పుట- యివిమదులైనవి-జూడబడిన-అనుభవింపబడిన-విన
బడిన- ఆలంబనవిభావంబులగును- ఉద్దీపనవిభావంబులు- వీనియా
శ్రయించియుండును వెంట్రుకలు - వస్త్రము- దేహము- యివిసం
స్కారహీనంబులై - వికారమునుబొందియుండుట- దేహము-సొ
క్కియుండుట-రక్తంబైనముఖకాంతియు-కన్నీరుగలచూపుయిఉ
ద్దీపనంబులు-భూమియందుబడుట-ముఖవైవర్ణ్యము-బాహువులు
సొక్కియుండుట-అవికత్థనము-శిరస్సుయందు-హస్తములునుయుం
చుకోవుట-నిట్టూర్పువిడుచుట-వక్షస్థలము-శిరస్సు-ముఖము-వీట్లను
గొట్టుకొనుట - భూమియందు బొర్లాడుట - హాహాకారము-
రోదనము- విలాపము- పరిదేవనము- యీఅనుభావములు- స్వం

న్యాసోహాస్తయోమూర్ఛా నిశ్వాసోచ్ఛ్వాస
సదీఘతా । ఉరశ్శిరోముఖస్యాపి తాడనంలుం
ఠనంభువి ॥ హాహాకారస్తథాక్రందో విలాపః
పరిదేవనం । భావాస్తం భావయస్సర్వే భవే
యురనుభావకాః ॥ నిర్వేదోదైన్యమాలస్యము
న్మాదవ్యాధిసుప్తయః।నిద్రా మోహశ్రమో గ్లాని
శ్చింతాస్మృతిరపస్మృతిః॥ విషాదోజాడ్యమౌత్సు
క్యంశంకామరణ మేవచ । ఏతేసంచారిణః ప్రో
క్తాః కరుణేమునిసమ్మతాః ॥ ఉత్తమాధమ మ
ధ్యేషుయథాయోగ్యంభవంత్యమీ॥

టీ॥ విభావానుభావసాత్త్విక- వ్యభిచారిభావములచేత - సభా
సదులకు-ఆస్వాద్యత్వమును-బొందింపబడ్డ-శోకస్థాయి- కరుణరస
మగును- వీనియందు - ధర్మనాశము - ద్రవ్యనాశము- ఇష్టజన
బాంధవజననాశము- వధఉద్బంధము - దారిద్ర్యము - పదభ్రంశ
ము- పరాజయము- దేవోపహతియు-ధికారము-వ్యాధి - శాప
మును జెప్పుట- యివిమదులైనవి-జూడబడిన-అనుభవింపబడిన-విన
బడిన- ఆలంబనవిభావంబులగును- ఉద్దీపనవిభావంబులు- వీనియా
శ్రయించియుండును వెంట్రుకలు - వస్త్రము- దేహము- యివిసం
స్కారహీనంబులై- వికారమునుబొందియుండుట- దేహము-సొ
క్కియుండుట-రక్తంబైనముఖకాంతియు-కన్నీరుగలచూపుయిూఉ
ద్దీపనంబులు-భూమియందుబడుట-ముఖవైవర్ణ్యము-బాహువులు
సోకియుండుట-అవికత్థనము-శిరస్సుయందు-హస్తములనుయుం
చుకోవుట-నిట్టూర్పువిడుచుట-వక్షస్థలము-శిరస్సు-ముఖము-వీట్లను
కొట్టుకొనుట - భూమియందు బొర్లాడుట - హాహాకారము-

భ ప్రళయాదిసాత్త్వికభావంబులు- నిర్వేదము- దైన్యము- ఆలస్యము
ఉన్మాదము- వ్యాధియు- సుప్తి- నిద్రా- మోహము- శ్రమ। గ్లాని
యు- చింత- స్మృతి- అపస్మారము- విషాదము - జాడ్యము - ఔ
త్సుక్యము- శంకా- మరణము- యీవ్యభిచారీభావంబులు- గలిగి
యుండును- యీభావంబులు- ఉత్తమమధ్యమాధమ విషయంబుల
యందుయథోచితముగగలుగును. ... ... *

అద్భుతరసలక్షణమ్

శ్లో॥ విభావైరనుభావైశ్చ సాత్త్వికై ర్వ్యభిచారిభిః।
ప్రాప్తః సదస్యాస్వాద్యత్వం విస్మయో ద్భుత
తాం వ్రజేత్॥ దుష్ప్రాప్యవస్తునః ప్రాప్తిః కర్త్ర
చాప్యతి మానుషం। మరీచమానే గంధర్వనగ
[illegible]కనం॥ మాయేంద్రజాలనృత్తాదియ

భావంబులు- వితర్కము- చపలతా - ఆవేగము - హావకము - యి
విమదులగు- వ్యభిచారీభావములు గలిగియుండును. ... *

హాస్యరసలక్షణమ్.

శ్లో॥ విభావైరనుభావైశ్చ సాత్త్వికైర్వ్యభిచారిభిః। నీతస్స
దస్యాస్వాద్యత్వం హాసో హాస్యరసో భవేత్॥ అసౌ విదూషకో
వేత్తిమత్తావ్యాళంబాశ్రయః। మల్లయుద్ధకూటక
పటనిర్లజ్జత్వాదితద్గుణైః॥ మృగపక్షిమనుష్యాణాం
స్వరామకరణైస్తథా। ఖేదతాత్ర్కళా విద్యాదేశభా
షాదికస్యచ॥ విడంబనైర్గపంచభాధనత్వలాపైర్దుష
ణైః। పరక్రియానుకరణ వాగాద్యైరపిచేష్టితైః॥ తట
స్థైస్తత్సపాకారైస్సమ్యగుద్దీపితస్తతః। ఓష్ఠనాసాక
పోలాస్యస్పందనైర్దంతనిగ్రహైః॥ అనుమోదసము

కన్ను- క్రియలను- వెక్కిరించుట - పలుకులుమొదలైనవాట్లనుఅను
కరించుట - మొదలైన చేష్టలుచేతను - వీనియనుసరించినతటస్థోద్ది
పనములచేత- చక్కగా ఉద్దీపితమై- ఓష్ఠము - నాసికము - కపో
లంబులు- ముఖము- వీట్లయొక్క-చలింపచేసుటచేతను- దంతముల
జూపుటచేతను - సంతోషము చేతబుట్టిన - సమీచీనము - స
మీచీనముయనెడిపలుకులుచేతను - స్తంభప్రళయాదులచేవర్జితం
బులైన- సాత్వికభావములచే-అనుభావింపబడినదై- ఔత్సుక్యము
చాపలము- వ్రీడ- హర్షము - స్మృతి - మదము- శ్రమ- మతి-గ
ర్వము- అవబోధ- విస్మయము-వీట్లచే పోషింపబడినదై- అహాస్య
రపము-స్మితాదిభేదంబులచేత - ఆరువిధంబులై యుండునని చెప్పబ
డును. ... ... ❋

భయానకరసలక్షణమ్.

శ్లో॥ విభావైరనుభావైశ్చసాత్వికైర్వ్యభిచారిభిః। నీతస్సద
స్యరస్యత్వంభయమేవభయానకః ॥ రక్షఃపిశాచభల్లూ
కవ్యాఘ్రవ్యాళాదిదర్శనం। శూన్యారణ్యగృహారామ
శ్మశానాదిప్రవేశనం॥యుద్ధదస్యునృపద్రోహవికృతో
గ్రస్వనాఅపి। అస్యాలంబనముద్దీప్తైర్భవేయుస్సేవ
దపివచ ॥ముఖోష్ఠతాలుకంపాస్యశోషాపార్శ్వావ
లోకనం। శ్యామాభోముఖరాగశ్చనిష్క్రాంతభ్రాం
తతారకాః॥ప్రదామఃకాందిశీకత్వమంగుళిత్రాణచర్వ
ణం। సహాయాన్వేషణాదిస్స్యాదాంగికైర్వాచికైస్త
థా॥శరణంభవమేయువ్మద్దాసోహంరక్షరక్షమాం॥
అథయందేహిమేతాతేత్యాదిరప్యస్యసాత్వికాః॥సర్వ
మభావకాయస్యత్రాసావేగౌ శ్రమోమృతిః। విషాద
శ్చాపలంమోహశ్చింతాజాడ్యమపస్మృతిః॥ ఏతేసం

చారిణఃప్రోక్తాభరతాగమవేదిభిః॥ ... ... ❋

టీ॥ విభావానుభావసాత్విక వ్యభిచారి భావంబులచేత - సద
స్యాస్వాద్యత్వమునుబొందింపబడ్డదైయుండు - భయస్థాయి - భ
యరసమనబడును- యీరసమునకు-రాక్షసుడు-పిశాచము-భల్లూ
కము- వ్యాఘ్రము- సర్పము-యివిమొదలైన-వాట్లనుజూచుట-శూ
న్యంబైన-అరణ్యము- గృహము- ఉద్యానవనము- స్మశానము-యి
విమొదలైనవాట్లయందుప్రవేశించుట - యుద్ధము - దొంగ- రాజ
ద్రోహము- వికారంబైనఉగ్రమగుస్వరము - మొదలైనవి-ఆలంబ
నమగును-ముఖము- ఓష్ఠము- చెక్కిళ్లు - వీట్లయొక్క- కంపనము-
ముఖముబాడుట- పక్కలనుచూచుట-ముఖరాగమునల్లనాట-తా
రకంబులు తిరుగుట- నమస్కారముచేయుట - భయముచేతపారి
బోవుట- వేళ్ళయొక్క-కవచమును-కరచుకోవుట - ఆంగికములచే-
వాచికములచే-సహాయమును- వెదకుటమొదలైనవి-నీకునేదాసుం
డు-నిన్నునే - నమ్మినాను - నన్ను - కావుకావు-అభయము నీ
యవలయుయనుట-యివిమొదులగు-అనుభావములుసమస్తసాత్వికభా
వములు-త్రాసము-ఆవేగము-శ్రమ- మృతి - విషాదము-చపలతా-
మోహము-చింత-జడత-అపస్మారము-యీసంచారీభావములుగలిగి
యుండును. ... ... ❋

భీభత్సరసలక్షణమ్.

శ్లో॥ విభావాద్యైస్సదస్యానాంప్రాపితోరస్యతామసౌ।
జుగుప్సాస్థాయికస్తద్జ్ఞైర్బీభత్సఇతికథ్యతే ॥ రక్త
మాంసవసాస్థ్యాదిఛర్దిలాలాద్యపాశ్రయః। అను
భావైః పరావృత్తిముఖదృక్కూణనాదిభిః ॥ శ్యామే
నముఖరాగేణ సాత్వికైః పుళకాదిభిః।నిర్వేదశంకా
పస్మారవిషాదజడతాదిభిః॥దీనతామోహశోకైశ్చస

హ్యాత్రో వ్యభిచారిభిః । సభుసద్భివిధస్తోభీ భా స్వైతి
చకథ్యతే॥ రక్తమాంసాదిభిః క్షోభిభవ్యద లాలాదిభిః పరం॥

టీ॥ విభావమమదులైన భావములచేత - సభాసదులకు - ఆస్వాద్యత్వమును - బొందింపబడు - జుగుప్సాస్థాయియైనది - భీభత్సరసంబనబడును - ఆభీభత్సరసము - రక్తము మాంసము పురుగులు పడుపురులైనవి - వమనము జొల్లు మదులైనవి - ఆశ్రయములుగాగలిగినదై యుండును - వెకకతిరుగుట - ముఖము - దృష్టి వీట్లయొక్క - వంకబోవుటమదులైనవి - వైల్యమగుముఖకాంతి - అనుభావంబులదోడను - పులకమమదులగు - సాత్త్వికభావములదోడను - నిర్వేదము - శంకా - అపస్మారము - విషాదము - జడతా - దైన్యము - మోహము - శోకము - మదులగు వ్యభిచారిభావములదోడను - గూడియుండును - యిది - క్షోభిభీభత్సంబనియు - ఉద్వేగభీభత్సంబనియు - రెండువిధంబులైయుండును - రక్తమాంసాదులచే - గలిగినది క్షోభిభీభత్సమనియు - వమనము జొల్లునీరు యివి మదులగువాట్లచే గలిగినది - ఉద్వేగభీభత్సము.

రౌద్రరసలక్షణమ్

శ్లో॥ విభావైరనుభావైశ్చ సాత్త్వికైర్వ్యభిచారిభిః। నీతస్సద
స్యాస్వాద్యత్వం క్రోధో రౌద్ర ఇతీరితః॥ ఆతతాయీచ
పిశునః పాతకాద్యభియోజకః। క్షేపావమానాద్యా
క్రోశవధబంధాదిఘాతకృత్॥ యోవాన్యోద్రోహకా
రీచతస్యాలంబనముచ్యతే। దార్ఢ్యనిర్భయతాగర్వౌద్ధ
త్యాదియుతైర్గుణైః॥ కోభవానిఖంకరోషిత్వమిత్యా
ద్యాః పురుషోక్తయః। ద్వేషవాక్చ శిరఃకంపహాసవక్రే
క్షణాదయః ॥ దష్టోష్ఠతాచభృకుటిరక్తోద్వృత్తాచతా
రకా। భూతాడనభుజాస్ఫాలచపేటాముష్టితాడనమ్॥

కపోలస్ఫురణం రక్తముఖరాగో విధోద్యమః । భేదనాకర్షణాఘాతచ్ఛేదనం పటమోచనం ॥ ధావనం దండశస్త్రాస్త్రగ్రహణం చాభిధావనం । ఆః పాప నృపశో ద్రోహిన్ తిష్ఠతిష్ఠక్వ ధావసి॥ ఉత్పాటయామి మూర్ధానం కువేశవస్త్వి విదారణం । ఉన్మూలయామి రదనాన్ గాత్రం సంచూర్ణయామి చ॥ ఇత్యాదివాచికం చైవ భయవర్జమసాత్త్వికం। యస్యానుభావతాం యాంతి యస్యామర్షో మదస్మృతిః ॥ ఔత్సుక్యావేగ మోహాశ్చ గర్వేర్ష్యా చాపలోగ్రతాః । ఉన్మాదోత్సాహబోధాశ్చ భవేయుర్వ్యభిచారిణః॥

టీ॥ విభావానుభావ సాత్త్వికవ్యభిచారి భావంబులచే - సభ్యాస్వాద్యమును బొందింపబడు - క్రోధస్థాయి - రౌద్రరసంబని చెప్పబడి యుండును - ఆతతాయిక్షుద్రములను జెప్పువాడు - పాపము మదులైనవాట్లను జేయమని జెప్పువాడు - క్షేపము - అవమానము - మదులగు ఆక్రోశము - బంధనము - వధ - మదులైన - బాధలుమదులగుఘాతను జేయువాడు - ద్రోహము జేయువాడు వీనికి ఆలంబనములు - దార్ఢ్యము - భీతిలేకయుండుట - గర్వము - ఉద్ధత - మదులగు గుణంబుచేత - ఎవడురా నీవు యేమి జేయబోవురా అనుయవిమదులగు - పరుషవాక్యములు - విరోధపలుకులు - తలయూచుట - నవ్వుట వక్రముగజూచుట మదులైనవియు - అధరమును గొరుకుట - కనుబొమలు వక్రమగునట్లు - రక్తంబై గుడ్లుతిరుగుట - భూమిని కొట్టుట - భుజాస్ఫాలనమును జేయుట - చేతట్టుట - దవడలదరుట - రక్తంబైన ముఖకాంతి - సంహరింపయత్నము భేదించుట - ఈడ్చుట - కొట్టుట - నరుకుట - వస్త్రమును వదలింట - మాటలాడుటదండము - శస్త్రము - అస్త్రము మదులగువాట్లను గ్రహించుట - తరముట - చంపుట - కన్నీ

రుబెట్టుట రక్తముద్రాగుట- మికిలి-లితరముట- ఓరిపాపిష్ఠ- మా
నవపశువ - ద్రోహి- నిలువు-నిలువు ఎచ్చటబోయదవు-నీతలను -
వగులగొట్టుదును - యివిమదులగుపలుకులు. భయములేకయుండు
ట సత్వగుణములేకయుండుట_అనుభావములగును- అమర్షము -
మదము- స్మృతి -ఔత్సుక్యము- ఆవేగము- మోహముగర్వము-
ఈర్ష్యాచాపల్యము-ఉగ్రతాఇవిసంచారిభావంబులుగలిగియుండును-

అథశృంగారవిప్రలంభహేతవః-

శ్లో॥ అయోగోవిరహోమానః ప్రవాసశ్శాపఇత్యపి।
విప్రలంభస్య పంచైతే హేతవః పరికీర్తితాః॥

టీ- అయోగమనియు- విరహమనియు- మానమనియు - ప్రవా
సమనియు- శాపమనియు- శృంగారవిప్రలంభమునకు-అయిదుహే
తువులు - గలిగియుండును - ... ... *

అయోగవిప్రలంభ శృంగారలక్షణమ్-

శ్లో॥ ప్రాగసంతతయోర్యూనోరనురాగవిజాగ్రతి। అయో
గః పారతంత్ర్యాద్దైవాద్విప్రలంభోభిలాషజః॥ ప్రవేశని
గః మాతూష్ణీంతద్దృష్టిపథగామితా। రాగప్రకాశన
పరాచేష్టా స్వాత్మప్రకాశనం। వ్యాజోక్తయశ్చవిజనే
స్థితిరిత్యాదయోపిచ॥ తత్రసంచారిణోగ్లానిశ్శంకాసూ
యాభ్రమోభయం। నిర్వేదౌత్సుక్యదైన్యానిచింతా
నిద్రాప్రబుద్ధతా॥ విషాదజడతోన్మాదా మోహోమర
ణమేవచ।తత్తత్సంచారిభావానాముచితాపిదశాభవేత్॥
ప్రమేణప్రాప్తనైరస్యదశావస్థాస్సమాసతః। ప్రోక్తాస్త
దనుసారేణభరతేనమహాత్మనా॥ ... *

టీ॥ అత్యంతప్రేమగలిగిన- నాయికానాయకులకు- ప్రథమ
సమాగమాత్పూర్వమందు గల-విప్రలంభము - అయోగవిప్రలంభ

మనుబడును- వీనియందు- నాయకునిచూచి - గృహమునందు- బో
వుట - బైటరావుట - వ్యాజాంతరముచే - అతనిదృష్టికగబడుట-
స్వాభిప్రాయమును- ప్రకటనచేసుటయందు-పరమగుచేష్ట- అన
అంగమునుప్రకాశింపజేసుట- వ్యాజోక్తులు - విజనస్థలమునందుం
డుట- యివిమదులైనవిగలుగును-గ్లాని- శంక- అసూయ - భ్రమ
ము- భయము- నిర్వేదము- ఔత్సుక్యము- దైన్యము - చింత-నిద్ర
ప్రబోధ- విషాదము- జడత-ఉన్మాదము- మోహము - మరణము
యీవ్యభిచారీభావంబులకు - యథోచితముగ ప్రవేశము గలిగి
యుండును- యీ- అయోగవిప్రలంభమునకు - దశావస్థలుగలిగి
యుండునని- పూర్వీకులమతమునసుసరించి- భరతాచార్యునిచేత-
జెప్పబడియుండును. ... ... *

మానకృతవిప్రలంభశృంగారలక్షణమ్-

శ్లో॥ ఈక్షణాలింగనాదీనాంనిరోధోమానఉచ్యతే।ప్ర
ణయేర్ష్యాప్రభేదేనద్వివిధస్సోభిధీయ్యతే॥

టీ॥ జూచుట - ఆలింగనమదులగువ్యాపారములనునిరోధించు
ట- మానమనుబడును- ఆమానము - ప్రణయమానమనియు- ఈ
ర్ష్యామానమనియు- రెండువిధంబులైయుండును. ...

ప్రణయమానలక్షణమ్

శ్లో॥ తత్రప్రణయమానస్స్యాదాజ్ఞోల్లంఘనతోమిథః।
అభాషణంచైవముఖ్యమిత్యాద్యైరనుభావ్యతే॥

టీ॥ వీట్లయందు- నాయికానాయకలకు-పరస్పరాజ్ఞోల్లంఘ
నముచే గలిగినది-ప్రణయమానమనబడును - వీనియందు-మాట
లాడకయుండుట - ముఖమునుద్రిప్పకొనియుండుట - మదులైనవి
గలిగియుండును. ... ... *

శ్లో॥ ఈర్ష్యామానస్తు యః కోపః ప్రియే జ్ఞాతాన్యసంగమే।
అభాషణముపాలంభో భర్త్సనం తాడనం తథా ॥ వై
ముఖ్యమశ్రు చామర్ష ఇత్యాద్యైరనుభావ్యతే । తజ్జ్ఞా
నం శ్రవణాద్దృష్టేరనుమానాచ్చ వాథ వేత్॥

టీ॥ ప్రియుండు- దెలియబడ్డ-అన్యస్త్రీసంగముగలవాడౌచుండు నుండగను- తచ్చిహ్నములచే-బుట్టినకోపము- ఈర్ష్యామానమనుబడును-ఇది అభాషణము- ఉపాలంభము- బెదరించుట- కొట్టుట- వైముఖ్యము- కన్నీరునించుట- అమర్షము- యివిమదులైనవాట్లచేత-దెలియదగినది- దీనిదెలియుట-దూతీముఖమువల్లవినుట - నేత్రములజెతజూచుట - చిహ్నముమదులైన వాట్లవలన - బుట్టిన - అనుమానమువలనగలుగును- ... ... *

ప్రవాసవిప్రలంభలక్షణమ్.

శ్లో॥ దేశాంతరస్థితిర్యాతు ప్రవాసస్సోభిధీయతే । కార్శ్య
పాండిమనిశ్వాసచింతాదైన్యాశ్రుగద్గదాః ॥ లంబాళ
కత్వమిత్యాద్యాఅనుభావాస్సమీరితాః॥

టీ॥ నాయికానాయకలు- దేశాంతరంబులయందునుండుట- ప్రవాసమనబడును - వీనియందు-జిక్కి-బోవుట-వైవర్ణ్యముగలుగుట- నిట్టూర్పు- చింత- దైన్యము- కన్నీరు- లంబాళకత్వము- మదులగు- అనుభావములుగలిగియుండును- ... ... *

శాపవిప్రలంభలక్షణమ్.

శ్లో॥ శాపస్తు జాడ్యజాచ్ఛాపాత్సుదూరేవాథ సన్నిధౌ । చిం
తాసంతాపనిశ్వాసపాండిమాద్యనుభావభాక్॥
అయోగవిప్రలంభోక్తాదశావస్థా యథోచితం ॥ అన్యే
ము విప్రలంభేషు భవేయురితికీర్తితాః॥

టీ॥ దూరమునందుడిన- సమీపమునందుండిన- జడత చేత- బుట్టిన- శాపము- శాపవిప్రలంభమనబడును- దీనియందు-చింత-సంతాపము- నిశ్వాసము- పాండిమ- యవిమదులగు- అనుభావములు గలిగియుండును- అయోగవిప్రలంభంబునందు- జెప్పబడియుండెడి- దశావస్థలు- తదితరంబులైనవిప్రలంభంబులయందు - యథోచితముగగలిగియుండును. ... ... *

రసమువలనరసముబుట్టులక్షణమ్.

శ్లో॥ హాస్యోభవతిశృంగారాత్కరుణోరౌద్రకర్మణః।
అద్భుతశ్చతథావీరాద్బీభత్సాచ్చభయానకః॥

టీ॥ శృంగారరసమువలన- హాస్యరసముబుట్టును - రౌద్రరసమువలన- కరుణరసముబుట్టును- వీరరసమువలన- అద్భుతరసముబుట్టును- భీభత్సరసమువలన- భయానకరసముబుట్టును *

పరస్పరవిరోధిరసములు.

శ్లో॥ ఉభౌశృంగారభీభత్సౌమిథోవీరభయానకౌ । రౌద్రా
ద్భుతౌతథాహాస్యకరుణౌప్రకృతిద్విషౌ॥

టీ॥ శృంగారరసము- భీభత్సరసము- పరస్పరవిరోధులు- వీరరసము- భయానకరసము- పరస్పరవిరోధులు - రౌద్రరసము- అద్భుతరసము- పరస్పరవిరోధులు - హాస్యరసము-కరుణరసము- పరస్పరవిరోధులు. ... ... *

శ్లో॥ రసాః కార్యవశాత్సర్వేమిళంత్యేవ పరస్పరం। ప్రథ
మం యోరసః ఖ్యాతః సప్రధానో భవిష్యతి॥

టీ॥ అన్నిరసములున్ను కార్యవశమువలన- చేరుచున్నవి- వీట్లలో-పూర్వమందు- యేరసము జెప్పబడునో-ఆరసముప్రధానమగును

శ్లో॥ ముఖ్యైరసేపి తేంగత్వం ప్రాప్నువంతి కదాచన।

టీ॥ రసంబులలో ప్రధానమైన రసమునందు- తదితరరసము

లు- ఒకానొకసమయమునందు-అంగత్వమునుబొందును. *

శ్లో॥ సంచారిణాంరసానామ ప్యానుకూల్యమిహొచ్యతే॥

టీ॥ శృంగారాద్యష్టరసంబులకును- ౩౩- వ్యభిచారిభావముల *

కును- పరస్పరానుకూల్యమును- జెప్పబడుచున్నవి-

శృంగారవ్యభిచారిణామానుకూల్యం.

శ్లో॥ సర్వేభావాఃప్రయోక్తవ్యాశ్శృంగారవ్యభిచారిణః।

టీ॥ శృంగారరసమందు సమస్తంబులగు - వ్యభిచారిభావంబు

లు ప్రయోగింపయోగ్యంబుగానుండును. ... *

వీరవ్యభిచారిణామానుకూల్యం.

శ్లో॥ అమర్షశ్చవిబోధశ్చవితర్కో-థమతిర్ధృతిః॥ క్రో

ధాసూయాథసంమోహాఆవేగశ్చాపిహర్షణం॥ గ

ర్వోమదస్తథోగ్రత్వంభావావీరేభవంత్యమీ॥

టీ॥ వీరరసమునందు- అమర్షము-విబోధము- వితర్కము- మతి

ధృతి- క్రోధము- అసూయ-సమ్మోహము-ఆవేగము-హర్షము- *

గర్వము- మదము-ఉగ్రత్వము-యివిగలిగియుండును-

కరుణవ్యభిచారిణామానుకూల్యం.

శ్లో॥ దైన్యంచింతాతథాగ్లానిర్నిర్వేదోజడతాస్మృతిః।

వ్యాధిశ్చకరుణేప్రోక్తాభావాభావవిశారదైః

టీక॥ దైన్యము- చింత- గ్లాని- నిర్వేదము-జాడ్యము-స్మృతి

వ్యాధి-ఇవికరుణరసమునందు-వ్యభిచారములుగలిగియుండును-

అద్భుతవ్యభిచారిణామానుకూల్యం.

శ్లో॥ఆవేగోజడతామోహోహర్షణంవిస్మయస్మృతిః।

ఇతిభావాఃప్రయోక్తవ్యారసజ్ఞైరద్భుతేరసే॥

టీ॥ ఆవేగము- జడతా- మోహము- హర్షము-విస్మయము-

స్మృతి- యీభావములు- అద్భుతరసమునందుగలిగియుండును-

హాస్యవ్యభిచారిణామానుకూల్యం.

శ్లో॥శ్రమశ్చపలతానిద్రాస్వప్నేగ్లానిస్తథైవచ॥శంకా

సూయావహిత్థాచహాస్యేభావాభవంత్యమీ॥

టీ॥ శ్రమము- చపలత- నిద్ర- స్వప్నము-గ్లాని- శంక-అసూ

య-అవహిత్థ-యీభావములు-హాస్యరసమునందు-గలిగియుండును.

భయానకవ్యభిచారిణామానుకూల్యం.

శ్లో॥ సంత్రాసోమరణందైన్యంగ్లానిశ్చైవభయానకే॥

టీ॥ సంత్రాసము- మరణము- దైన్యము-గ్లాని- యీభావము

లు- భయానకరసమునందుగలిగియుండును, ... *

భీభత్సవ్యభిచారిణామానుకూల్యం.

శ్లో॥ అపస్మారోవిషాదశ్చభయంరోగోమృతిర్మదః। ఉ

త్సాహశ్చేతివిజ్ఞేయాభీభత్సేవ్యభిచారిణః॥

టీ॥ అపస్మారము- విషాదము- భయము- రోగము- మృతి-మద

ము- వుత్సాహము - యీభావములు - భీభత్సరసమునందుగలిగి

యుండును. ... ... *

రౌద్రవ్యభిచారిణామానుకూల్యం

శ్లో॥ హర్షోఽసూయాతథాగర్వఉత్సాహోమదఏవచ॥చా

పల్యముగ్రతాచైతిరౌద్రేభావాఃప్రకీర్తితాః॥

టీ॥ హర్షము- అసూయ- గర్వము- వుత్సాహము- మదము

చపలతా- ఉగ్రత్వము- యీవ్యభిచారిభావంబులు - రౌద్రరసము

నందుగలిగియుండును. ... ... *

అథశృంగారచేష్టాః.

శ్లో॥ భావోహావశ్చహేలాచమాధుర్యంధైర్యమిత్యపి।

లీలావిలాసోవిచ్ఛిత్తిర్విభ్రమఃకిలకించితం॥ మో

ట్టాయితంకుట్టమితంబిబ్బోకోలలితంతథా। దతూ

హేలంచచకితంవిహృతంహాసఇత్యపి॥ ఏవంశృంగా
రచేష్టాస్స్యురష్టాదశవిధామతాః॥

టీ॥ భావమనియు-హావమనియు హేలయనియు - మాధుర్యమ
నియు ధైర్యమనియు లీలయనియు-విలాసమనియువిచ్ఛిత్తియనియు-
విభ్రమమనియు- కిలకించితమనియు మొట్టాయితమనియు కుట్టమి
తమనియు-బిబ్బోకమనియు-లలితమనియుకుతూహలమనియు-చకిత
మనియు- విహృతమనియు - హాసమనియు-యీప్రకారంబుగాపది
నెనిమిది-విధంబులుగా-శృంగారచేష్టంబులుం-జెప్పబడియుండును.

—* భావలక్షణమ్- *—

శ్లో ॥ రసాభిజ్ఞానయోగ్యత్వంభావఇత్యభిధీయతే॥

టీ॥ శృంగారాది నవరసములయొక్క - జ్ఞానమునకు యోగ్య
మైనది- భావమనబడును. ... ... *

—* హావలక్షణమ్ *—

శ్లో॥ ఈషద్దృష్టవికారస్సా[illegible]ద్భావో హావః ప్రకీర్త్యతే॥

టీ॥ స్వల్పముగజూడబడిన వికారంబుగల - భావము - హ
వమనబడును-

—* హేలాలక్షణమ్- *—

శ్లో॥ సువ్యక్తవిక్రియోభావో హేలేతిప్రతిపాద్యతే॥

టీ॥ చక్కగావ్యక్తంబైన-విక్రియగలభావము హేలయనబడును

మాధుర్యలక్షణమ్

శ్లో॥అభావజేపిరమ్యత్వంమాధుర్యమితికథ్యతే ॥

టీ॥ భూషణాభావంబైనపటికిన్ని- రమ్యముగా యుండుట-
మాధుర్యంబనబడును

—* ధైర్యలక్షణమ్- *—

శ్లో॥ శీలాద్యలంఘనంనామధైర్యమిత్యభిధీయతే॥

టీ- శీలాదులయొక్క- దాటక-యుండుట- ధైర్యమనుబడును-

—* లీలాలక్షణమ్. *—

శ్లో॥ప్రియానుకరణంలీలా వాగ్భిర్గత్యార్థచేష్టితైః॥

టీ॥ వాక్కులు- గమనము- చేష్టలు-వీట్లచేత - ప్రియనియనుక
రించుట లీలయనుబడును- ... ... *

—* విలాసలక్షమ్. *—

శ్లో॥తాత్కాలికోవికారస్స్యాద్విలాసోదయితేక్షణే॥

టీ ॥ ప్రియుణిజూడడమందు - తత్కాలోచితంబైన - వి
కారము- విలాసమనుబడును. ... ... *

—*. విచ్ఛిత్తిలక్షణమ్. *—

శ్లో॥ విచ్ఛిత్తిరతిరమ్యత్వంస్వల్పైరపివిభూషణైః॥

టీ॥స్వల్పంబులైనపటికిన్ని- భూషణములు- చేత - అతిరమ్య
ముగాయుండుట విచ్ఛిత్తియనుబడును. ... ... *

—* విభ్రమలక్షణమ్. *—

శ్లో॥ విభ్రమస్త్వరయాకాలేభూషాస్థానవిపర్యయః॥

టీ॥ త్వరజాత కాలమునందు - ఆభరణములయొక్క -
స్థానవైపరీత్యము - విభ్రమంబనబడును. ... *

—* కిలకించితలక్షణమ్. *—

శ్లో॥ రోషాశృహర్షభీత్యాదేస్సంకరఃకిలకించితమ్॥

టీ॥ రోషము- కన్నీరు- హర్షము- భీతియు-యివిమొదులై
నవాట్ల- యొక్క-సంకరము- కిలకించితంబనబడును- *

—* మొట్టాయితలక్షణమ్. *—

శ్లో॥ మొట్టాయితంస్యాదివ్యక్తస్యకథావౌహావసూచనం॥

టీ॥ ప్రియణి- యొక్క- కథాదులయందు - స్వాభిప్రాయము
నుసూచన చేయుట-మొట్టాయితంబనబడును. ... *

—* కుట్టమితలక్షణమ్. *—

శ్లో॥ సమ్మర్దేఽపిసుఖాధిక్యంరతౌకుట్టమితంమతం।

టీ॥ సంసర్గమైనపటికిన్ని- రత్యాదులయందు అత్యంత - సు
ఖముగలుగుట- కుట్టమితమనుబడును. ... ... *

బిబ్బోకలక్షణమ్.

శ్లో॥ మనాక్ప్రియకథాలాపేబిబ్బోకోనాదరక్రియా ॥

టీ॥ ప్రియకథలును-జేప్పటసమయమునందు- స్వల్పముగా- అ
నాదరవ్యాపారముచేసుట - బిబ్బోకమనబడును. ... *

లలితలక్షణమ్.

శ్లో॥ సుకుమారాంగవిన్యాసోలలితంపరికీర్త్యతే॥

టీ॥సుకుమారంబైన- అంగవిన్యాసము- లలితమనబడును.

కుతూహలలక్షణమ్.

శ్లో॥కుతూహలంరమ్యదృష్టౌచాపలంపరికీర్త్యతే॥

టీ॥రమ్యమైనవస్తువులయొక్క-జూపుకువిషయంబైన-చపలతా-
కుతూహలమనబడును. ... ... *

చకితలక్షణమ్-

మూ॥ చకితంభయసంభ్రమః॥

టీ॥భయముచేతనైన సంభ్రాంతియు - చకితమనబడును-

విహృతలక్షణమ్-

శ్లో॥ విహృతంప్రాప్తకాలస్య వాక్యస్యాకథనంహ్రియా॥

టీ॥ ప్రాప్తంబైనకాలమునకు- లజ్జచే- వాక్యము జెప్పకయుం
డుట- విహృతంబనుబడును- ... ... *

హసితలక్షణమ్-

శ్లో॥ ఆకస్మికంతుహసితంయౌవనాదివికారజం॥

టీ॥ యౌవనాదులజేతబుట్టిన- ఆకస్మికనగువు-హసితమనుబడును-

అథదశావస్థాః

శ్లో॥చక్షుఃప్రీతిశ్చింతాసంకల్పోగుణనుతిః క్రియాద్వేషః॥
తాపోలజ్జాత్యాగోన్మాదౌమూర్ఛామృతిర్దశావస్థాః॥

టీ॥చక్షుఃప్రీతియనియు-చింతాయనియు- సకంల్పమనియు- గు
ణనుతియనియు- క్రియాద్వేషమనియు-తాపమనియు- లజ్జాత్యాగ
మనియు- ఉన్మాదమనియు- మూర్ఛయనియు- మృతియనియు - ద
శావస్థలు-జెప్పబడియుండును- ... ... *

చక్షుఃప్రీతిలక్షణమ్,

శ్లో॥ చక్షుఃప్రీతిస్స్పృహారమ్యేదృష్టేవాలంబనేశ్రుతే।
కౌతుకస్వేదరోమాంచహర్షవిస్మయసాధ్వసైః॥
చాపలస్తంభలజ్జాద్యైరనుభావ్యాభవేదియం।

టీ॥ రమ్యమైన- ఆలంబనము వినబడినదాయనా - జూడబడిన
దాయనా- దానియందు - గలిగిన యిచ్ఛా - చక్షుఃప్రీతియనుబడు
ను- యిది కౌతుకము- చమటనీరు- పులకరించుట-హర్షము- ఆశ్చ
ర్యము- భయము- చపలత- స్తంభము-శిగ్గు - యివిమదులైన- వాట్ల
జేత-భావింపబడియుండును- ... ...*

చింతాలక్షణమ్,

శ్లో॥ కేనోపాయేన సంసిద్ధ్యేత్కదాతేనసమాగమః।
దూతీముఖేనకింవాచ్య మిత్యాద్యూహావిచింత
నం॥ అత్రానుభావానిశ్వాసధ్యానప్రస్తాంగతాద
యః॥ వలయాదిపరామర్శస్వేదాంబు పులకాద
యః॥ శయ్యాసనాది విద్వేషఇత్యాద్యాస్మరకల్పి
తాః॥ నిలక్ష్యవీక్షణంచైవ మూఢ్యాస్స్యుర్వక్రియా
మతాః॥

టీ॥ వానితోడసమాగమము యప్పుడు - యేవుపాయముచేత

సిద్ధించును- దూతికాముఖంబుచేత యెమనిచెప్పిబంపింతును యనెడి యిత్యాదులనుహించుట చింతయనుబడును-దీనియందు - అనుభావము- నిశ్వాసము- ధ్యానము- సోలినదేహముగలుగుట- కటకము మదులగుయాభరణములయొక్క-స్పర్శనము-చెమటనీరు-పులకంబులు- మదులైన-శయ్యాసనాదులయందు ద్వేషము - మన్మథునిచేగల్పింపబడిన-చెప్పఁజూపులు - ఇత్యాదివిక్రియలు - గలుగును - *

సంకల్పలక్షణమ్.

శ్లో॥ మనోరథస్స్యాత్సంకల్ప స్తత్సమాగమగోచరః। ఔ
త్సుక్య స్వేదరోమాంచస్మృతిశ్వాసాక్షిమీలనైః॥ బా
హ్యార్థస్యాపరిజ్ఞానే నానుభావోఽభ వేదసౌ॥

టీ॥ ప్రియునియొక్క--సమాగమమునకు గోచరంబైనమనోరథము - సంకల్పమనబడును- యిది - ఆసక్తి- చెమటనీరు - పులకరించుట- స్మరించుట- నిట్టూర్పు- నేత్రోన్మీలనము - వీట్లుచేతను- బాహ్యంబునందుండెడిపదార్థముయొక్క-పరిజ్ఞానంబులేకబోవుటయందు- అనుభావింపయోగ్యముకానదియగును.

గుణనుతిలక్షణమ్,

శ్లో॥ భవేద్గుణనుతి స్తస్య రూపాదిపరికీర్తనం। రోమాం
చోగద్గదావాణీభావావరణవీక్షణం॥ తత్సంగచింత
నంసఖ్యాగండస్వేదాదయోపిచ । ఔత్సుక్యహర్ష
స్మృత్యాద్యాఅనుభావాఇహస్మృతాః॥

టీ॥ యాప్రియుని గుణంబులయొక్క-స్తోత్రము - సౌందర్యాదులనుకీర్తించుట-గుణనుతియనుబడును - దీనియందురోమాంచము గద్గదస్వరముతోబలుకుట - సాభిప్రాయావలోకనము - సఖితోడ యతనిసంగమమునుగురించి చింతించుట - కపోలంబులయందు- చెమటలూరుట- ఔత్సుక్యము-హర్షము-స్మృతి- యివిమదులైనఅను

భావంబులు- గలుగును. ... ... *

క్రియాద్వేషలక్షణమ్.

శ్లో॥ క్రియాద్వేష స్తతోఽన్య త్రవిద్వేషో భోజ్యాదిషు ని ।
చింతానిశ్వాసదైన్యాశ్రుకశాజాగరపాండుతాః॥ విషా
దోగ్లానిరిత్యాద్యాఅనుభావా స్తదుద్భవాః॥

టీ॥ ప్రియునికంటె-ఇతరంబులైన-భుజింపవస్తువులయందు-విశేషమైనద్వేషము- క్రియాద్వేషంబనుబడును- చింత- నిట్టూర్పు దీనత- కన్నీరు- నిద్రాభావము-వైవర్ణ్యము - విషాదము - బడలికయుండుట - యివిమదులుగాగల- అనుభావములు-యాక్రియాద్వేషావస్థవల్లబుట్టును-

తాపలక్షణమ్

శ్లో॥ తత్ప్రాప్తైర్విప్రకర్షేణ తాపస్యాత్కామజోజ్వరః।
వైవర్ణ్యమశ్రు వైశ్వర్యం శయనేపరివర్తనం। నిశ్వా
సముఖశోషాద్యాఅనుభావాస్తదుద్భవాః॥

టీ॥ ప్రియుని ప్రాప్తియొక్క-దైర్యముచేతను- కామసంభూతంబైనజ్వరముతాపమనబడును-వైవర్ణ్యము-కన్నీరు-గద్గదస్వరము-పానుపుయందుబొర్లడము-నిట్టూర్పు-ముఖమువాడడము-యివిమదులైన అనుభావంబులు- తాపదశమువల్ల-యుద్భవమైయుండును-

లజ్జాత్యాగలక్షణమ్,

శ్లో॥ లజ్జాత్యాగ స్త్రపాహానిరౌత్సుక్యాది సముద్భవా।
ఉల్లంఘనంభవేద్వాచాంగౌరవాగణనంతథా॥ విషా
దోవ్యగ్రతాదైన్యమిత్యాద్యైరనుభావ్యతే॥

టీ॥ ఔత్సుక్యాదులవలనబుట్టిన- సిగ్గులేకబోవుట- లజ్జాత్యాగమనబడును- వాక్కులు వుల్లంఘనజేయడము - పెద్దతనమును - యెంచకబోవుట- విషాదము- వ్యగ్రతా- దైన్యము- యిత్యాదుల

జేతనభావింపబడును-

ఉన్మాదలక్షణమ్

శ్లో॥ సర్వావస్థాసుసర్వత్ర తన్మనస్కతయాసదా।అ
తస్మిస్తదితిభ్రాంతి రున్మాదోవిరహోద్భవా॥ త
త్రచేష్టాస్తువిజ్ఞేయా ద్వేష స్వేష్టేపివస్తుని॥ దీర్ఘో
మాహుశ్చనిశ్వాసోనిర్నిమేషతయాస్థితిః । అనిమి
త్తస్మితధ్యానగానమోహాదయోపిచ॥ అకాండ
గమనోత్థానశంకాద్యాఅపిః క్రియాః । విషాదమ
దరోషాద్యాఅనుభావాఇహాస్మృతాః॥

టీ॥ నిరంతరము - సర్వావస్థలయందు - నాయకునియందు-మ
నస్సుగలిగినదాటచేత - దానియందు - విరహముచేతబుట్టిన యది
యేఅనుభ్రాంతి ఉన్మాదమనుబడును - చేష్టలు - యీవున్మాదావ
స్థయందు - తెలియతగినదియేవి యనగా - ఇష్టమైనవస్తువు యం
దుద్వేషము - దీర్ఘంబైన నిట్టూర్పును మాటిమాటికి విడుచు
ట - రెప్పపాటులేకబోవుట దోడయుండుట - నిమిత్తములేక-
చిరునవ్వు - ధ్యానము - గానము - మూర్ఛాదులు - నిర్నిమిత్త
కముగ గమనము - లేవుట - శంక - మదులైన - విషాదము -
మదము - రోషముమదులైన వికారములు - అనుభావాదులు- ఈ
వున్మాదావస్థయందుగలిగియుండును. ... *

మూర్ఛాలక్షణమ్

శ్లో॥ తాపోత్కర్షాత్తద ప్రాప్త్యా మూర్ఛాజ్ఞా
నక్షయో ముహుః । ఇదమిష్టమనిష్టంతదితి
వేత్తినకించన ॥ నోత్తరంభాషతేప్రశ్నే నేక్ష
తేనశృణోతిచ । క్రమేణమందావుచ్ఛ్వాసని
శ్వాసౌనష్టచేష్టతా ॥ స్పర్శానభిజ్ఞతేత్యా

ద్యాశ్చవంత్యత్రానుభావకాః॥

టీ॥ ప్రియుడు - రాకబోవుట చేతనైన - తాపోత్కర్షంబ
గబుట్టిన - జ్ఞానమాక్షయించిబోవుట మూర్ఛయనుబడును- ఇది
యిష్టము - యిదిఅనిష్టము - ఇట్లని-స్వల్పంబైన- తెలియకయుం
డుట - పిలిచితేను - బలుకకయుండుట - జూడకయుండుట - బి
లిచినవినకనేయుండుట - క్రమంబుగా-మందంబైన - వుచ్ఛ్వాసని
శ్వాసంబులు - చేష్టలుజేయక నుండుట - స్పృశించినను - తెలి
యక - నుండుట - యివిమదులైనవి - ఈమూర్ఛావస్థయందు-
గలుగును. ... ... *

మృతిలక్షణమ్

శ్లో॥ స్మరోత్థామరణేచ్ఛాచేన్మృతి రిత్యభిధీయ్యతే।
లీలాశుకవినోదాదిన్యాసస్నిగ్ధ సఖీకరే ॥ కల
కంఠకలాలాపశృతిమందానిలాశ్రయః। జ్యో
త్స్నాప్రవేశమాకందమంజరీప్రేక్షణాదయః॥ఉ
ద్బంధనాదిసంన్నాహాస్సాస్రదృష్ట్యాదయస్త్రిహా॥

టీ॥ మన్మథునిచేతబుట్టిన- మరణేచ్ఛామృతియనుబడును- విలా
సార్థంబైనశుకముయొక్క- వినోదాదిన్యాసమును-సమానవయస్క
రాలగు- సఖిహస్తమనందు-వుంచడము-కోకిలలుయొక్క - అవ్య
క్తమధురంబులగు పలుకులను - వినుట - మందమారుతముయొ
క్క-ఆశ్రమమును జేసుట- చంద్రిక యందుప్రవేశించుట - తీయ్య
నిమామడివృక్షముయొక్క-పువ్వగుచ్ఛమునుజూడడముమదులైన-వా
న్లను-యపేక్షించుట ఉద్బంధనాదులయందు-సన్నాహము - కన్న
ుతోడజూడడముమదులైన-మృతియనెడియవస్థయందుగలుగును.

ఇతిభావప్రకరణంసమాప్తం.



అక్షస్వరప్రకరణమ్-

శ్లో॥ చైతన్యంసర్వభూతానాంనిర్వృతింజగదాత్మనాం।
నాదబ్రహ్మతదానందమద్వితీయముపాస్మహే॥

టీ॥ సమస్తప్రాణులకు-చైతన్యస్వరూపంబగు - జగన్నివృజనుల మనస్సుకు- సుఖస్వరూపంబగు- వస్త్వంతరరహితంబగు- బ్రహ్మానందస్వరూపంబైన - ఆనాదబ్రంహమును - వుపాసనజేయుచున్నాము- ... ... *

శ్లో॥ నాదోపాసనయాదేవాబ్రహ్మవిష్ణుమహేశ్వరాః॥
భవంత్యుపాసితానూనంయస్మాదేతే తథాత్మనా॥

టీ॥ బ్రహ్మవిష్ణుమహేశ్వరలనెడి దేవతులు-నాదోపాసనమును జేసి- యాకారణమువల్ల- వుపాసనజేయబడ్డవారగుచున్నారో- ఆకారణమువల్ల నాజేతను-ముపాసనజేయబడుతున్నారు. *

శ్లో॥ ఆత్మావివక్షమాణోయంమనః ప్రేరయతెమనః।
దేహస్థంవహ్నిమాహంతిసప్రేరయతిమారుతం॥

టీ॥ తనచేతవిచారింపబడిన - ఆత్మ - మనస్సును - ఉద్బోధించును - ఆమనస్సుశరీరమందుండెడి - అగ్నినిగొట్టును - ఆయగ్ని వాయువును ప్రేరించును - ఆత్మమనస్సు - అగ్నివాయువు - ఈనాల్గుకారణములై - నాదమునుబుట్టించును- ... *

శ్లో॥ బ్రహ్మగ్రంధిస్థితోనాదఃక్రమాదూర్ధ్వపరేచరన్।
నాభిహృత్కంఠమూర్ధాస్యేష్వావిర్భవతిసధ్వనిః॥

టీ॥ బ్రహ్మగ్రంధియందుండెడి - యానాదము - వూర్ధ్వముఖమైనడచినదగుచుండగను - క్రమమున-నాభి - హృదయము-కంఠము - మూర్ధ్ని - ముఖము - అయిదుస్థానములయందు-ఆవిర్భవించును. ... ... *

శ్లో॥ నాదోతిసూక్ష్మస్సూక్ష్మశ్చపుష్టోపుష్టశ్చకృత్రిమః॥

ఇతిపంచాభిధాధత్తేపంచస్థానస్థితిఃక్రమాత్॥

టీ॥ యీప్రకారమున - అయిదుస్థానములందుండెడి యానాదము- వరసగా - నాభియందున్నపుడు-అతిసూక్ష్మమనియు-హృదయమందు - సూక్ష్మమనియు - కంఠమునందు పుష్టమనియు- మూర్ధ్నియందు-అపుష్టమనియు-ఆస్యమునందు-కృత్రిమమనియు- అయిదునామంబులనుధరించియుండును-

యీనాదశబ్దమునకుఅర్థము

శ్లో॥ నకారంప్రాణనామానందకారమనలంవిదుః।
జాతఃప్రాణాగ్నిసంయోగాత్తేననాదోభిధీయతే॥

టీ॥ యీనాదమయనెడి-యీరెండు అక్షరములందుండెడి- న-యనెడిఅక్షరము-ప్రాణంబనబడును-ద-యనెడి అక్షరము.అగ్నియనిజెప్పబడియుండును- ప్రాణాగ్నులయొక్క సంయోగమువలన- నాదమనిజెప్పబడియుండును- ... ... *

శ్లో॥ వ్యవహారేత్వసౌత్రేధాహృదిమంద్రోభిధీయతే। కంఠేమధ్యోమూర్ధ్నితారోద్విగుణశ్చోత్తరోత్తరః॥

టీ॥ యీనాదము- వ్యవహారమునందు-మూడువిధములుగానుండును అదియెట్లనిన- యానాదము-హృదయమునందున్నపుడు మంద్రమనియు- కంఠమందున్నపుడు- మధ్యమమనియు-మూర్ధ్నియందున్నపుడు- తారమనియు-జెప్పబడియుండును- హృదయ- కంఠ- మూర్ధయీస్థానంబులయందు - నాదము- యేయేప్రమాణమునాగుచునుండునో- ఆనాదము- వుత్తరోత్తరం- యొకటి-యొకటికిద్విగుణితంబైయుండును- యివేమంద్రమధ్యమ- తారంబులనిజెప్పబడియుండును. ... ... *

నాదారోహణావరోహణలక్షణమ్.

శ్లో॥ ఆహతోనాహతశ్చేతిసనాదోద్వివిధోమతః। ఉభ

యోరపిసంయోగాదాహతః పరికీర్తితః ॥ ఆకాశ
సంభవోనాదఅనాహతఉదాహృతః। ఆరోహిణ్యా
హతశ్చైవఅవరోహిణ్యనాహతః॥

టీ॥ ఆనాదము-ఆహతమనియు- అనాహతమనియు- రెండుప్ర
కారంబులుగాయుండును- యీ రెంటియొక్క--సంయోగమువలన-
ఆహతమన బడును - ఆకాశమునందు - బుట్టిన నాదము - అనా
హతమనబడును. ఆహతంబు- ఆరోహిణిసంజ్ఞగలిగినది- అనాహ
తంబు-అవరోహిణి- సంజ్ఞగలిగినదియని- తాత్పర్యము. *

స్వరోత్పత్తిలక్షణమ్.

శ్లో॥తంనాదంసప్తధాకృత్వా తథాషడ్జాదిభిస్స్వరైః॥
షడ్జఋషభగాంధారౌమధ్యపంచమధైవతాః॥
నిషాదశ్చేతిసప్తైతేస్వరాఃప్రోక్తామనీషిభిః।
తేషాంసఙ్జ్ఞా సరిగమపధనీతియథాక్రమం॥

టీ॥ఆనాదంబును-షడ్జాదిసప్తస్వరములచే-యేడుభాగములగాజే[illegible]-
అట్లనే-విద్వాంసులచేత-షడ్జమనియును-ఋషభమనియునుగాంధా
రమనియును-మధ్యమంబనియు-పంచమంబనియును-ధైవతంబనియు
ను-నిషాదమనియును-యీసంజ్ఞలుగలిగినవి-స్వరంబులు చెడని-[illegible]జ
ప్పబడి- వీట్లకు- స రి గ మ ప ధ ని యని- యేడుయక్షరంబులన[illegible]-
క్రమముదప్పకనట్టు- సంజ్ఞలు - నిచ్చినారనితాత్పర్యము - యీ[illegible]స
ప్తస్వరంబులయొక్క-- ఆరోహణావరోహణంబులే- మూర్ఛన[illegible]-
సరళి-యనిపించుకొనును- యీ[illegible]వరములచేత నే - అలంకారంబు
లు- గీతంబులు-తానంబులు- రాగంబులు- బుట్టును- *

షడ్జస్వరోత్పత్తిలక్షణమ్.

శ్లో॥జాతష్షడ్జస్త్వమాయాంచరౌద్రర్త్యేధాస్కరోదయే॥
అంగీరసఋషిర్బ్రాహ్మీదేవతాపరికీర్తితా॥

టీ॥షడ్జస్వరంబు- అమావాస్య- ఆర్ద్రానక్షత్రము - సూర్యో
దయకాలమువీట్లయందు-అంగీరసఋషి - బ్రాహ్మీదేవతాకంబై
బుట్టియుండును. ... ... *

ఋషభస్వరోత్పత్తిలక్షణమ్.

శ్లో॥త్రయోదశ్యాంతుమధ్యాహ్నేఋషభోపుష్యఋక్షకే॥
భృగుస్తస్యఋషిర్మాహేశ్వరీప్రోక్తాచదేవతా॥

టీ॥ ఋషభస్వరంబు। త్రయోదశీ- మధ్యాహ్నసమయము-పు
ష్యనక్షత్రము- వీట్లయందు- భృగుఋషి- మాహేశ్వరీదేవతాకం
బై- బుట్టియుండును- ... ... *

గాంధారస్వరోత్పత్తిలక్షణమ్

శ్లో॥ రేవత్యామపరాహ్ణేతుగాంధారఃపంచమీతిథౌ।
కాశ్యపశ్చఋషిస్తస్యకౌమారీదేవతాస్మృతా॥

టీ॥ గాంధారస్వరంబు- పంచమీ అపరాహ్ణకాలము- రేవతీ
నక్షత్రము-వీట్లయందు- కాశ్యపఋషి- కౌమారీదేవతాకంబై-బు
ట్టియుండును- ... ... *

మధ్యమస్వరోత్పత్తిలక్షణమ్.

శ్లో॥మధ్యమోస్తంగతేసూర్యేవిశాఖర్క్షేష్టమీతిథౌ।
గౌతమశ్చఋషిస్తస్యవైష్ణవీదేవతాస్మృతా॥

టీ॥ మధ్యమస్వరము- సూర్యాస్తమయ- సమయము- విశాఖా
నక్షత్రము- అష్టమీదినము-వీట్లయందు - గౌతమ-రుషియు-వైష్ణవీ
దేవతాకంబై బుట్టియుండును. ... ... *

పంచమస్వరోత్పత్తిలక్షణమ్.

శ్లో॥పంచమోభూత్పూర్వరాత్రౌద్వాదశ్యాంజ్యేష్ఠఋక్షకే।
వసిష్ఠశ్చరుషిస్తస్యవారాహీదేవతాస్మృతా॥

టీ॥ పంచమస్వరము- ద్వాదశీ-పూర్వరాత్రి - జ్యేష్ఠానక్షత్ర

ము-వీట్లయందు-వసిష్ఠరుషి-వారాహీదేవతాత్మకంబై బుట్టియుండును.

ధైవతస్వరోత్పత్తిలక్షణమ్.

శ్లో॥ చతుర్థ్యామర్ధరాత్రేచ ధైవతో మఘరుక్షకే।
వాత్స్యాయనరుషిస్తస్య మాహేంద్రీ దేవతాస్మృతా॥

టీ॥ ధైవతస్వరము- చతుర్థీ- అర్ధరాత్రి - మఘానక్షత్రము వీట్లయందు - వాత్స్యాయనరుషి - మాహేంద్రీ దేవతాత్మకంబై బుట్టియుండును. ... ... *

నిషాదస్వరోత్పత్తిలక్షణమ్.

శ్లో॥ రుషిర్నిషాదః కుత్సోస్యచాముండా దేవతాస్మృతా।
అరుణస్యోదయే కాలే దశమ్యాం చైత్రరుక్షకే॥

టీ॥ నిషాదస్వరము- దశమి- చిత్తానక్షత్రము-అరుణోదయకాలము - వీట్లయందు - కుత్సరుషి చాముండీ దేవతాత్మకంబై బుట్టియుండును. ... ... *

యీసప్తస్వరములకు ఉపదేవతలు-

శ్లో॥ షడ్జస్యనారదః ప్రోక్తఋషభస్య సరస్వతీ। గాంధారస్యానలశ్చైవమధ్యమస్యదివాకరః॥ పంచమస్యగణేశశ్చ ధైవతస్యానిలాత్మజః ॥ నిషాదస్య విధుశ్చాపి దేవతాస్సప్తకీర్తితాః॥ ... ... *

టీ॥ షడ్జస్వరము-నారదదేవతాత్మకమనియు-ఋషభస్వరము సరస్వతీదేవతాత్మకమనియు-గాంధారస్వరము- అగ్నిదేవతాత్మకమనియు- మధ్యమస్వరము-సూర్యదేవతాత్మకమనియు- పంచమస్వరము-గణేశదేవతాత్మకమనియు- ధైవతస్వరము - ఆంజనేయదేవతాత్మకమనియు- నిషాదస్వరము- చంద్రదేవతాత్మకమనియు- యీసప్తస్వరములకు-క్రమముగా జెప్పబడినవారలు- వుపదేవతలనితాత్పర్యము- ... ... *

యీసప్తస్వరములకు- వుపమేయంబులు-

శ్లో॥ మయూరస్యస్వరః షడ్జంబుషభోవృషభధ్వనిః। అజోవదతిగాంధారం క్రౌంచః క్వణతిమధ్యమం॥ పంచమంకోకిలోవక్తి ధైవతంజాయతేహయాత్। గజాన్నిషాదస్సంజాతః ఏతేషుస్వరసంభవః॥

టీ॥ మయూరము-షడ్జస్వరమునుబలుకును- వృషభము- ఋషభస్వరమునుబలుకును- మేషము గాంధారస్వరమునుబలుకును-క్రౌంచము-మధ్యమస్వరమునుబలుకును-కోకిలపంచమస్వరమును- బలుకును-అశ్వము ధైవతస్వరమును బలుకును- గజము- నిషాదస్వరమునుబలుకునుయనితాత్పర్యము- *

సప్తస్వరములవంశములు-

శ్లో॥ దేవవంశాస్తు షగమాః పంచమః పితృవంశజః। రిధౌ ఋషీకులేజాతౌ నిషాదోసురవంశజః॥ *

టీ॥ షడ్జగాంధారమధ్యమస్వరములు - దేవవంశంబున బుట్టినవి-పంచమస్వరము పితృవంశంబున బుట్టినది-ఋషభధైవతస్వరంబులు ఋషివంశంబున-బుట్టినవి- నిషాదస్వరము- రాక్షసవంశంబున బుట్టినదనితాత్పర్యము- యీసప్తస్వరములజాతులు-

శ్లో॥ బ్రాహ్మణౌ షమౌ విజ్ఞేయౌ ఋధౌ క్షత్రియజాతిజౌ।
నిగౌ వైశ్యావితిప్రోక్తౌ పంచమశ్శూద్రజాతిజః॥

టీ॥ షడ్జమధ్యమస్వరములు బ్రహ్మవంశమందుబుట్టినవి-ఋషభధైవతస్వరములు-క్షత్రియవంశమందు- బుట్టినవి-నిషాదగాంధారస్వరములు- వైశ్యవంశమువందుబుట్టినదిపంచమస్వరము - శూద్రవంశమునందుబుట్టినదియనితాత్పర్యము-

యీసప్తస్వరములఆయుః ప్రమాణము

శ్లో॥ అశీతిస్సప్తతిష్షష్ఠిః పంచచత్వారి త్రింశత్। వింశతిర్జా

యు త్రైవర్షాం షడ్జాదీనాం వయః క్రమాత్॥

టీ॥ షడ్జస్వరమునకు- ౮౦ సంవత్సరములు- ఋషభస్వరమునకు-౭౦ సంవత్సములు- గాంధారస్వరమునకు ౬౦ సంవత్సరములుమధ్యమస్వరమునకు-౫౦సంవత్సరములు-పంచమస్వరమునకు౪౦ సంవత్సరములు ధైవతస్వరమునకు- ౩౦సంవత్సరములు - నిషాదస్వరమునకు- ౨౦సంవత్సరములు-యీక్రమంబుగ సప్తస్వరంబులకు ఆయుస్సను-దెలుసుకోవలెననుట-

యీసప్తస్వరముల వారములు

శ్లో॥రవిర్బుధశ్శనిశ్శుక్రస్సోమో భౌమో బృహస్పతిః॥

టీ॥ షడ్జస్వరమునకు-రవివారము -ఋషభస్వరమునను- బుధవారము- గాంధారస్వరమునకు- శనివారము- మధ్యమస్వరమునకు- శుక్రవారము- పంచమస్వరమునకు- సోమవారము-ధైవతస్వరమునకు-అంగారకవారము- నిషాదస్వరమునకు-గురువారము-యీక్రమంబుగా-సప్తస్వరములకు-వారంబులను దెలుసుకోవలయు

యీసప్తస్వరముల రాసులు-

శ్లో॥షరీన్నృయుగ్మ కటకౌ గస్సింహో మధ్యమస్తులా । పధను
ర్ధఘటశ్చైవ నిషాదో మీనరాశిగః॥

టీ॥ షడ్జస్వరమునకు-మిధునరాశి- ఋషభస్వరమునకు-కర్కాటకరాశి- గాంధారస్వరమునకు- సింహరాశి మధ్యమస్వరమునకు తులారాశి- పంచమస్వరమునకు- ధనూరాశి ధైవతస్వరమునకు - కుంభరాశి- నిషాదస్వరమునకు- మీనరాశి యీచొప్పున - సప్తస్వరములకు-స్వరాసులని దెలియవలయు-

యీస్వరముల యొక్క ముఖసంజ్ఞలు

శ్లో॥ చతుస్త్రిర్ద్విముఖంచైవ చతుర్ముఖ చతుర్ముఖం।
త్రిముఖం ద్విముఖంచైవ స్వరాణామాననం భవేత్॥

టీ॥ షడ్జమునకు- నాల్గుముఖములు- ఋషభమునకు - మూడుముఖములు- గాంధారమునకు- రెండుముఖములు - మధ్యమమునకు- నాల్గుముఖములు- పంచమమునకు-నాల్గుముఖములు - ధైవతమునకు- మూడుముఖములు- నిషాదమునకు - రెండుముఖములు- యీచొపున - షడ్జాది సప్తస్వరంబులు ముఖములు గలిగినవియని తాత్పర్యము. ... ... *

యీస్వరముల యొక్క నేత్రసంఖ్యా.

శ్లో॥అష్టౌ ఋతుశ్చతుశ్చైవ అష్టావష్టౌ తథైవచ।
ఋతుర్వేదాతిసంఖ్యాచ స్వరాణాం నేత్రమీరితం॥

టీ॥షడ్జమునకు- యెనిమిది- నేత్రములు-ఋషభమునకు- ఆరు నేత్రములు- గాంధారమునకు-నాల్గు నేత్రములు-మధ్యమమునకు-యేనిమిది-నేత్రములు- పంచమమునకు - యెనిమిది నేత్రములు- ధైవతమునకు- ఆరు నేత్రములు- నిషాదమునకు- నాల్గు నేత్రములు-యీచొపున- సప్తస్వరముల యొక్క- నేత్రసంఖ్య దెలియదగ్గది. *

యీసప్తస్వరముల యొక్క నాసికముల సంఖ్యా.

శ్లో॥ వేదత్రీణిచ యుగ్మంచ అంబుధిర్యుగమేవచ।
లోకశ్చయమళంచైవ స్వరాణాం నాసికాస్మృతాః॥

టీ॥షడ్జమునకు- నాసికములు-౪- ఋషభమునకు నాసికంబులు- ౩- గాంధారమునకు- నాసికంబులు- ౨- మధ్యమమునకు- నాసికంబులు-౪- పంచమంబునకు-నాసికంబులు-౪-ధైవతమునకు-నాసికంబులు- ౩- నిషాదమునకు- నాసికంబులు- ౨ - యీచొపున- సప్తస్వరములకు- నాసికసంఖ్య-దెలియదగ్గది. ... *

యీసప్తస్వరముల శ్రోత్రముల సంఖ్యా.

శ్లో॥ అష్టౌ ఋతుశ్చతుశ్శ్రోత్రమష్టావష్టౌ ఋతి స్తథా॥
ఋతు వేదశ్శ్రోత్రసంఖ్యా షడ్జాదీనామితిక్రమాత్॥

టీ॥ షడ్జమునకు శ్రోత్రంబులు - యెనిమిది - ఋషభమునకు- శ్రోత్రములు ఆరు - గాంధారమునకు- శ్రోత్రములు-నాల్గు- మధ్యమమునకు - శ్రోత్రములు యెనిమిది- పంచమమునకు - శ్రోత్రములు యెనిమిది - ధైవతమునకు - శ్రోత్రములు ఆరు- నిషాదమునకు- శ్రోత్రములు- నాల్గు- యీచొప్పున - సప్తస్వరములకు-శ్రోత్ర- సంఖ్యాదెలియతగ్గది ... ... *

యీసప్తస్వరశరీరవివరణము.

శ్లో॥ స్థూలసూక్ష్మస్థూలదీర్ఘస్సమఃకృశ స్తథైవచ।
దీర్ఘోతిస్థూలదేహశ్చషడ్జాదీనాంక్రమాద్భవేత్ ॥

టీ॥ షడ్జమునకు- స్థూలదేహము - ఋషభమునకు-సూక్ష్మదేహము- గాంధారమునకు - స్థూలదీర్ఘదేహము-మధ్యమునకు సమదేహము - పంచమునకు- కృశదేహము - ధైవతమునకుదీర్ఘదేహము - నిషాదమునకు అతిస్థూలదేహము - యీచొప్పున సప్తస్వరములకు - దేహంబులుగలిగియుండును. ... *

యీసప్తస్వరములభుజసంఖ్యా-

శ్లో॥ అష్టావృతుశ్చతుర్బాహురష్టావష్టౌరసస్తథా॥
చతుశ్చతుఃక్రమాచ్చైవంస్వరాణాంబాహురీరితః॥

టీ॥ షడ్జమునకు-భుజంబులు యెనిమిది - ఋషభమునకు భుజంబులు ఆరు - గాంధారమునకు - భుజంబులు నాల్గు - మధ్యమంబునకు భుజంబులు యెనిమిది - పంచమమునకు - భుజంబులు- యెనిమిది- ధైవతమునకు - భుజంబులు ఆరు - నిషాదమునకు- భుజంబులు యెనిమిది - యీచొప్పునక్రమంబుగా - సప్తస్వరములకు- భుజసంఖ్యగలిగియుండును. *

యీసప్తస్వరపాదసంఖ్యా

శ్లో॥ వసుజష్టఋత్యగంచైవగజానాగరసస్తథా । వేదసం

ఖ్యాపాదభేదాఃషడ్జాదీనాంప్రకీర్తితాః॥

టీ॥ షడ్జమునకు పాదములు- ౮- ఋషభమునకు పాదములు- ౬- గాంధారమునకు పాదములు- ౪- మధ్యమమునకు- పాదములు- ౮ - పంచమమునకు పాదములు- ౮ - ధైవతమునకు- పాదములు- ౬- నిషాదమునకు పాదములు- ౪- యీచొప్పున- సప్తస్వరములకు- పాదంబులుగలిగియుండును. ... *

యీసప్తస్వరవర్ణంబులు.

శ్లో॥ పద్మాభఃపింజరఃస్వర్ణవర్ణః కుందప్రభాసితః।
పీతఃకర్బురఇత్యేతేషడ్జాదీనాంయథాక్రమం॥

టీ॥ షడ్జమునకు పద్మవర్ణము - ఋషభమునకు - పింజరవర్ణము- గాంధారమునకు-సువర్ణవర్ణము-మధ్యమమునకు-కుందవర్ణము- పంచమమునకు - అసితవర్ణము-ధైవతమునకు పీతవర్ణము- నిషాదమునకు- కర్బురవర్ణము- యీచొప్పునసప్తస్వరములకు- క్రమముగావర్ణంబులు జెప్పబడియుండును.

యీసప్తస్వరోత్పత్తిద్వీపంబులు.

శ్లో॥ జంబూ శాక కుశ క్రౌంచ శాల్మలి శ్వేతనామకాః॥
ద్వీపాస్తుపుష్కరశ్చైతే స్వరాణాంద్వీపఈరితః॥

టీ॥ షడ్జమునకు జంబూద్వీపము - ఋషభమునకు శాకద్వీపము- గాంధారమునకు కుశద్వీపము - మధ్యమమునకు క్రౌంచద్వీపము- పంచమమునకు శాల్మలిద్వీపము - ధైవతమునకు శ్వేతద్వీపము- నిషాదమునకు పుష్కరద్వీపము- యీచొప్పున- సప్తస్వరములకు - ద్వీపంబులు జెప్పబడియుండును. ... *

యీసప్తస్వరములరసంబులు.

శ్లో॥ కృపావీరోద్భుతోరౌద్రోభీభత్సశ్చభయానకః।
హాస్యశ్శృంగారకాశ్చైవషడ్జాదీనాంరసాస్మృతాః॥

టీ॥ షడ్జమునకు- కరుణరసము- ఋషభమునకు- వీరరసము- గాంధారమునకు అద్భుతరసము - మధ్యమమునకు రౌద్రరసము- పంచమమునకు- భీభత్సరసము- ధైవతమునకు- భయానకరసము- నిషాదమునకు- హాస్యశృంగారరసములు- యీచొప్పున- రసములు జెప్పబడియుండును. ... ... *

యీసప్తస్వరవస్త్రములు.

శ్లో॥ శ్వేతపీతేరక్తనీలేహారితంవస్త్రమిత్యపి । చిత్రవ
స్త్రంక్షౌమవస్త్రంషడ్జాదీనామలంకృతిః॥

టీ॥ షడ్జమునకు- శుభ్రవస్త్రము- ఋషభమునకు- పీతవస్త్రము- గాంధారమునకు- రక్తవస్త్రము- మధ్యమమునకు - నీలవస్త్రము- పంచమమునకు- హారితవస్త్రము - ధైవతమునకు-చిత్రవస్త్రము- నిషాదమునకు- దుకూలవస్త్రము- యీచొప్పున- సప్తస్వరములకు- వస్త్రములు జెప్పబడియుండును. ... *

యీసప్తస్వరాభరణములు.

శ్లో॥ ముక్తాఫలంనీలవజ్రేవైడూర్యంగారుడంతథా।
గోమేధికంపుష్యరాగంషడ్జాదీనాంచభూషణం॥

టీ॥ షడ్జమునకు- ముక్తాఫలము- ఋషభమునకు-నీలము-గాంధారమునకు వజ్రము - మధ్యమమునకు వైడూర్యము - పంచమమునకు పచ్చమణి- ధైవతమునకు- గోమేధికము-నిషాదమునకు- పుష్యరాగము- యీచొప్పున-సప్తస్వరములకు - ఆభరణములుగలిగియుండును. ... ... *

యీసప్తస్వరముల లేపనములు,

శ్లో॥ కుంకుమాగరుకస్తూర్యశ్చంద్రగోరోచనేతథా। చం
దనంగంధవద్ద్రవ్యంషడ్జాదీనాంతులేపనం॥

టీ॥ షడ్జమునకు కుంకుమలేపనము- ఋషభమునకు అగరు

లేపనము- గాంధారమునకు కస్తూరిలేపనము - మధ్యమమునకు పచ్చకర్పూరలేపనము - పంచమమునకు-గోరోచనలేపనము- ధైవతమునకు శ్రీగంధలేపనము - నిషాదమునకు గంధధూళిలేపనము- యీచొప్పున - సప్తస్వరములకు లేపనములు - జెప్పబడియుండును. ... ... *

యీసప్తస్వరపుష్పంబులు.

శ్లో॥ జాతీచంపకపున్నాగమల్లికాఃకేతకీతథా । కరవీరః
పద్మపుష్పంషడ్జాదీనామలంకృతిః॥

టీ॥ షడ్జమునకు- జాజీపుష్పము- ఋషభమునకు- చంపకపుష్పము - గాంధారమునకు పున్నాగపుష్పము - మధ్యమమునకు- మల్లికాపుష్పము- పంచమమునకు- కేతకీపుష్పము - ధైవతమునకు- కరవీరపుష్పము- నిషాదమునకు-పద్మపుష్పము-యీచొప్పున సప్తస్వరములకు - పుష్పంబులు-గలిగియుండును. *

యీసప్తస్వరాహారంబులు.

శ్లో॥ దధ్యన్నంపాయసంభక్ష్యంచిత్రాన్నంతుతతఃపయః॥
శుద్ధాన్నంతండులాశ్చైవషడ్జాదీనాంతుభోజనం॥

టీ॥ షడ్జమునకు। దధ్యన్నము- ఋషభమునకు- పాయసము- గాంధారమునకు- భక్ష్యము- మధ్యమమునకుచిత్రాన్నము - పంచమమునకు- క్షీరము- ధైవతమునకు-శుద్ధాన్నము-నిషాదమునకు తండులంబులు - యీచొప్పున సప్తస్వరములకు ఆహారంబులు - జెప్పబడియుండును. ... ... *

యీసప్తస్వరస్త్రీలు-

శ్లో॥ గంధర్వీకిన్నరీయక్షీకింపురుషీనాగకన్యకా।సుర
స్త్రీరాక్షసీచాపిషడ్జాదీనాంస్త్రియస్తుతాః॥

టీ॥ షడ్జమునకు- గంధర్వస్త్రీ- ఋషభమునకు- కిన్నరస్త్రీ

గాంధారమునకు- యక్షస్త్రీ- మధ్యమమునకు - కింపురుషస్త్రీ- పంచమమునకు- నాగకన్యకా- ధైవతమునకు- దేవతాస్త్రీ - నిషాదమునకు- రాక్షసస్త్రీ- యీచొప్పున- సప్తస్వరంబులకు- భార్యలని జెప్పబడియుండును. ... ... *

యీసప్తస్వర వాహనములు.

శ్లో॥ హంసశ్చసింహ భేరుండహరిణ్యోమకరీతథా।
శుకకాకౌక్రమాదేవం షడ్జాదీనాంతువాహనం॥

టీ॥ షడ్జమునకు- హంసవాహనము- ఋషభమునకు- సింహవాహనము- గాంధారమునకు- భేరుండము- మధ్యమమునకు- ఆడజింకా- పంచమమునకు- ఆడమొసలి - ధైవతమునకు చిలుక- నిషాదమునకు- కాకియు- యీచొప్పున-సప్తస్వరములకు- వాహనంబులని- డెలియవలయు. ... ... *

యీసప్తస్వరాయుధంబులు,

శ్లో॥ ఖడ్గకుంతగదాచక్రభిండివాలాస్తథైవచ।నారాచ
శ్చాంకుశంచేతిస్వరాణామాయుధంస్మృతం॥

టీ॥ షడ్జమునకు- ఖడ్గాయుధము- ఋషభమునకు - కుంతాయుధము- గాంధారమునకు- గదాయుధము- మధ్యమమునకు చక్రాయుధము- పంచమమునకు- భిండివాలాయుధము- ధైవతమునకు నారాచము- నిషాదమునకు - అంకుశాయుధము - యీచొప్పున- సప్తస్వరంబులకు ఆయుధములని- తెలియతగినది.

యీసప్తస్వరములవృక్షములు

శ్లో॥ చూతఖర్జూరకదళీజంబీరందాడిమీతథా । ద్రా
క్షాపున్నాగవృక్షాశ్చషడ్జాదీనాంప్రకీర్తితాః॥

టీ॥ షడ్జమునకు- మావడివృక్షము- ఋషభమునకు- ఖర్జూరవృక్షము- గాంధారమునకు- కదళీవృక్షము - మధ్యమమునకు-

నింబవృక్షము- పంచమమునకు- దాడిమీవృక్షము- ధైవతమునకు ద్రాక్షాలతా-నిషాదమునకు పున్నాగవృక్షము - యీచొప్పున-సప్తస్వరములకు- వృక్షంబులనితెలియతగ్గది. ... *

యీసప్తస్వరములఛందస్సులు-

శ్లో॥ గాయత్రీసుతలంత్రిష్టుప్ మధ్వగ్నిబృహతీతథా । స
ర్వాణిచేతిఛందాంసి షడ్జాదీనాం తతఃక్రమాత్॥

టీ॥ షడ్జమునకు- గాయత్రీఛందస్సు- ఋషభమునకు- సుతలంఛందస్సు- గాంధారమునకు-త్రిష్టుప్ఛందస్సు - మధ్యమమునకు- మధుచ్ఛందస్సు- పంచమమునకు- అగ్నిఛందస్సు - ధైవతమునకు- బృహతీఛందంస్సు- నిషాదమునకు- సర్వఛందస్సులు- యీచొప్పనసప్తస్వరములకు! ఛందస్సులని- డెలియతగ్గది.

యీసప్తస్వరములగోత్రములు.

మా॥ ఆంగీరసోభార్గవశ్చకశ్యపోగౌతమస్తథా । వసిష్ఠ
వాత్స్యకుత్సాశ్చషడ్జాదీనాంచగోత్రపాః॥

టీ॥ షడ్జమునకు- ఆంగీరసగోత్రము- ఋషభమునకు- భార్గవగోత్రము - గాంధారమునకు కాశ్యపగోత్రము- మధ్యమమునకు- గౌతమగోత్రము- పంచమమునకు వసిష్ఠగోత్రము- ధైవతమునకు- వాత్స్యాయనగోత్రము- నిషాదమునకు - కుత్సగోత్రము - యీచొప్పునసప్తస్వరములకు-గోత్రంబులనిడెలియతగ్గది- *

యీసప్తస్వరములయొక్కప్రస్తారక్రమము.

శ్లో॥ స్వస్వస్థానవిపర్యాసాత్సమస్తవ్యస్తమేవచ!క్రమాత్స్వ
రాణాంసప్తానాంప్రస్తారోయమితీరితః॥

టీ॥ స్వరంబులు-తమతమస్థానవిపర్యాసంబువల్ల-సమస్తవ్యస్తంబై-సప్తస్వరములకు-ప్రస్తారంబులుక్రమంబుగాబుట్టియుండును-

షడ్జస్వరోత్పత్తిక్రమము

షడ్జస్వరమునకు-బ్రాహ్మణజాతి దేవవంశము- నారదఋషి-అధిదేవత- గాయత్రీఛందస్సు- బ్రాహ్మీదేవతా - అంగిరసగోత్రము- శిమావడివృక్షము-అంగీరసఋషిప్రోక్తము - జంబూద్వీపజననము-పద్మవర్ణము-కరుణారసము-అమావాస్యాదినము రవివారము-ఆర్ద్రానక్షత్రము-మిథునరాశి - సూర్యోదయకాలము మయూరస్వరము- ౪ ముఖంబులు - ౮ నేత్రములు- ౪ నాసికములు- ౮ శ్రోత్రములు-౮ భుజంబులు- ౮ పాదములు-స్థూలదేహము- ౮౦ సంవత్సరంబులు ఆయుస్సు- గంధర్వస్త్రీభార్య- శుభ్రవస్త్రము- మౌక్తికాభరణము- కుంకుమగంధలేపనము- జాతీపుష్పము- దధ్యన్నభోజనము-హంసవాహనము - ఖడ్గాయుధము - యీలక్షణంబులుగలదై బుట్టిన షడ్జస్వర ప్రస్తారక్రమము-

స	రి	గ	మ	రి	గ	మ	ప			
స	రి	గ	మ	ప	మ	రి	గ	మ		
ధ	ధ	ని	మ	ప	ధ	ప	ధ	ని	ధ	
ని	స	గ	మ	ప	ధ	మ	ప	ధ	ని	
ప	ధ	ని	స	ప	ధ	గ	మ	ప	ధ	ని

స	స	స	స	స	స	స	స
రి	రి	రి	రి	రి	రి	రి	రి
గ	గ	గ	గ	గ	గ	గ	గ
మ	మ	మ	మ	మ	మ	మ	మ
ప	ప	ప	ప	ప	ప	ప	ప
స	రి	గ	రి	గ	మ	గ	మ|ప

షడ్జదక్రం మ|ప|ధ|ని|స|

స	స	స	స	స	స	స	స	స	స
రి	రి	రి	రి	రి	రి	రి	రి	రి	రి
గ	గ	గ	గ	గ	గ	గ	గ	గ	గ
మ	మ	మ	మ	మ	మ	మ	మ	మ	మ
ప	ప	ప	ప	ప	ప	ప	ప	ప	ప
ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ
ని	ని	ని	ని	ని	ని	ని	ని	ని	ని
స	స	స	స	స	స	స	స	స	స

ఋషభస్వరము-క్షత్రియజాతి- ఋషివంశము-సరస్వతీ అధిదేవతా- సుతళంఛందస్సు-మాహేశ్వరీ దేవతా-భార్గవగోత్రము - ఖర్జూరవృక్షము-శాకద్వీపజననము -పింజరవర్ణము-వీరరసము త్రయోదశీదినము-బుధవారము - పుష్యనక్షత్రము-కర్కాటక రాశియు-మధ్యాహ్నకాలము- వృషభధ్వనియు- ౩ ముఖంబులు-౬ నేత్రములు- ౩ - నాసికములు ౬ శ్రోత్రములు- ౬ భుజంబులు- ౬- పాదములు - సూక్ష్మదేహము- వయస్సు ౭౦ సంవత్సరంబులు- కిన్నరస్త్రీభార్య- పీతవస్త్రము- నీలాభరణము-అగరుగంధ లేపనము- చంపకపుష్పము -పరమాన్నభోజనము - సింహవాహనము-కుంతాయుధము- భార్గవఋషిప్రోక్తంబైన-యీలక్షణంబులు గలఋషభస్వరమునకు ప్రస్తారము-

రి	రి	రి	రి	రి	రి	రి	రి	రి	రి
గ	గ	గ	గ	గ	గ	గ	గ	గ	గ
మ	మ	మ	మ	మ	మ	మ	మ	మ	మ
ప	ప	ప	ప	ప	ప	ప	ప	ప	ప
ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ
ని	ని	ని	ని	ని	ని	ని	ని	ని	ని
స	స	స	స	స	స	స	స	స	స

స	రి	గ	మ	ప	ధ	ని	స
ని	రి	స	రి	గ	మ	రి	రి
ధ	స	గ	స	రి	గ	మ	గ
ప	రి	స	మ	మ	రి	గ	మ
మ	గ	రి	ప	ప	గ	రి	ప

గ	మ	ధ	స	రి	ధ	స	ధ
స	రి	గ	మ	ప	ధ	ని	స
ని	స	రి	స	రి	గ	మ	రిరి
ధ	స	గ	స	రి	మ	మ	గ

స	రి	గ	మ	ప	ధ	ని	స
ని	రి	స	రి	గ	మ	రి	రి
ధ	స	గ	స	రి	గ	మ	గ
ప	రి	స	మ	మ	రి	గ	మ
మ	గ	రి	ప	ప	స	రి	ప
గ	మ	ధ	స	రి	ధ	స	ధ
ని	స	ని	రి	గ	మ	ని	స
స	ని	ధ	ప	మ	గ	రి	స

గాంధారస్వరోత్పత్తిలక్షణమ్-

టీ॥ గాంధారస్వరము-వైశ్యజాతియు- దేవవంశము- అగ్ని అధిదేవత- త్రిష్టుప్ ఛందస్సు- కౌమారీ యధిదేవతా- కాశ్యపగోత్రము- కదళీవృక్షము- కుశద్వీపజననము- స్వర్ణవర్ణము-అద్భుతరసము-పంచమీదినము- రేవతీనక్షత్రము-శనివారము-సింహరాశియు-అపరాహ్ణకాలము- ఛాగధ్వనియు- ౨ ముఖములు- ౪ నేత్రములు-౨ నాసికంబులు- ౪ శ్రోత్రంబులు- ౪ బాహువులు- ౨ పాదములు-స్థూలదీర్ఘదేహము-౬౦ సంవత్సరంబులు వయస్సు- యక్షస్త్రీభార్య-రక్తవస్త్రము-వజ్రాభరణము- కస్తూరీలేపనము-పున్నాగపుష్పము-భక్ష్యాహార భోజనము - గండభేరుండ వాహనము-గదాయుధము - యీలక్షణంబు గలగాంధారస్వరమునకు ప్రస్తారక్రమము- *

గ	గ	గ	గ	గ	గ	గ	గ	గ	గ
మ	మ	మ	మ	మ	మ	మ	మ	మ	మ
ప	ప	ప	ప	ప	ప	ప	ప	ప	ప
ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ
ని	ని	ని	ని	ని	ని	ని	ని	ని	ని
స	స	స	స	స	స	స	స	స	స

మధ్యమస్వరోత్పత్తిలక్షణము.

మధ్యమస్వరము-బ్రాంహ్మణజాతియు- దేవవంశము- దీవాకర అధిదేవతా- మధుచ్ఛందస్సు- వైష్ణవీదేవతా - గౌతమగోత్రము- నింబవృక్షము-క్రౌంచద్వీపము- శుభ్రవర్ణము రౌద్రరసము-అష్టమిదివసము-శుక్రవారము-విశాఖానక్షత్రము-తులారాశియు- సూ

ర్యాస్తమయకాలము-క్రౌంచధ్వనియు-౮ముఖములు-౧౬నేత్రములు-౮ నాసికములు-౧౬శ్రోత్రములు-౧౬బాహువులు-౧౬ పాదములు-సమదేహము - వయస్సు౫౦సంవత్సరంబులు- కింపురుషస్త్రీభార్యాసీలవస్త్రము-వైడూర్యాభరణము-పచ్చకర్పూరలేపనము-మల్లికాపుష్పము-చిత్రాన్నభోజనము-ఆడిజింకవాహనము- చక్రాయుధము-యీలక్షణంబులుగల- మధ్యమస్వరమునకుప్రస్తారక్రమము-

మ	మ	మ	మ	మ	మ	మ	మ	మ	మ
ప	ప	ప	ప	ప	ప	ప	ప	ప	ప
ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ
ని	ని	ని	ని	ని	ని	ని	ని	ని	ని
స	స	స	స	స	స	స	స	స	స
రి	రి	రి	రి	రి	రి	రి	రి	రి	రి
గ	గ	గ	గ	గ	గ	గ	గ	గ	గ

పంచమస్వరప్రస్తారక్రమము

పంచమస్వరముశూద్రజాతియు-పితృవంశము-విఘ్నేశ్వర అధిదేవత-అగ్నిఛందస్సు- వారాహీదేవతా - వసిష్ఠగోత్రము-దాడిమివృక్షము- శాల్మలద్వీపము- శుభ్రవర్ణము- భీభత్సరసము-ద్వాదశీదినము- సోమవారము- జ్యేష్ఠానక్షత్రము- ధనూరాశియు- పూర్వరాత్రియు- కోకిలధ్వనియు- ముఖములు-౧౬నేత్రములు- ౮నాసికములు- ౧౬శ్రోత్రములు- ౧౬భుజంబులు- ౧౬పాదంబులు - పుష్మదేహము- వయస్సు ౮౦ సంవత్సరంబులు - నాగస్త్రీభార్యా - హరితవస్త్రము- మరకతాభరణము- గోరోచనలేపనము- కేతకీపుష

ము- క్షీరాహారము - ఆడిమొసలివాహనము - భిండివాలాయుధము- యీలక్షణంబుగలపంచమస్వరప్రస్తారక్రమము.

ప	ప	ప	ప	ప	ప	ప	ప	ప	ప
ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ
ని	ని	ని	ని	ని	ని	ని	ని	ని	ని
స	స	స	స	స	స	స	స	స	స
రి	రి	రి	రి	రి	రి	రి	రి	రి	రి
గ	గ	గ	గ	గ	గ	గ	గ	గ	గ
మ	మ	మ	మ	మ	మ	మ	మ	మ	మ

ధైవతస్వరప్రస్తారక్రమము.

టీ॥ధైవతస్వరము- క్షత్రియజాతియు- ఋషివంశము- ఆంజనేయఅధిదేవత-బృహతీఛందస్సు-మాహేంద్రీదేవతయు - వాత్స్యాయనగోత్రము- ద్రాక్షాలతయు- శ్వేతద్వీపము- పీతవర్ణము - భయానకరసము-చతుర్థీదివసము - అంగారకవారము - మఘానక్షత్రము- కుంభరాశియు- అర్ధరాత్రికాలము - అశ్వధ్వనియు-౩ముఖములు- ౬నేత్రములు- ౩నాసికములు- ౬శ్రోత్రము- ౬భుజంబులు- ౬పాదంబులు- దీర్ఘదేహము - వయస్సు ౩౦ సంవత్సరములు- దేవతాస్త్రీభార్య- చిత్రవస్త్రము - గోమేధికాభరణము- శ్రీగంధలేపనము-కరవిరపుష్పము - శుద్ధాన్నభోజనము - చిలుకవాహనము - నారాచనామకబాణాయుధము - యీలక్షణంబులుగలధైవతస్వరప్రస్తారక్రమము.

ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ
ని	ని	ని	ని	ని	ని	ని	ని	ని	ని
స	స	స	స	స	స	స	స	స	స
రి	రి	రి	రి	రి	రి	రి	రి	రి	రి
గ	గ	గ	గ	గ	గ	గ	గ	గ	గ
మ	మ	మ	మ	మ	మ	మ	మ	మ	మ
ప	ప	ప	ప	ప	ప	ప	ప	ప	ప

నిషాదస్వరప్రస్తారక్రమము.

టీ॥ నిషాదస్వరము- వైశ్యజాతియు- రాక్షసవంశము- చంద్రుడు అధిదేవతా- సమస్తఛందస్సు - చాముండీదేవతా - కుత్సగోత్రము- పున్నాగవృక్షము- పుష్కరద్వీపము- కర్బురవర్ణము- హాస్యశృంగారరసములు- దశమిదివసము- గురువారము - చిత్తానక్షత్రము- మీనరాశియు- అరుణోదయకాలము- గజముయొక్క ధ్వని- ౨ ముఖములు- ౪ నేత్రములు- ౨ నాసికములు- ౪ శ్రోత్రంబులు- ౮ భుజంబులు- ౪ పాదంబులు అతిస్థూలదేహము- వయస్సు ౨౦ సంవత్సరములు- రాక్షసస్త్రీ భార్య- దుకూలవస్త్రము- పుష్యరాగాభరణము- గంధవద్రవ్యచూర్ణలేపనము- పద్మపుష్పము - తండులంబులు ఆహారము- వాయసవాహనము- అంకుశాయుధము - యీలక్షణంబుగల నిషాదస్వరప్రస్తారక్రమము.

స	స	స	ని	స	స	ని	ని	స	ని
స	స	స	స	ప	స	స	స	స	స
రి	రి	రి	రి	రి	రి	రి	రి	రి	రి
గ	గ	గ	గ	గ	గ	గ	గ	గ	గ
మ	మ	మ	మ	మ	మ	మ	మ	మ	మ
ప	ప	ప	ప	ప	ప	ప	ప	ప	ప
ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ	ధ

అథస్వరూపప్రస్తారక్రమంబులను జెప్పుచున్నాడు

స రి గ మ ప ధ ని స
రి గ మ ప ధ ని స
గ మ ప ధ ని స
మ ప ధ ని స
ప ధ ని స
ధ ని స
ని స
స

స ని ధ ప మ గ రి స
ని ధ ప మ గ రి స
ధ ప మ గ రి స
ప మ గ రి స
మ గ రి స
గ రి స
రి స
స

స రి గ మ ప ధ ని స
స స గ మ ప ధ ని స
స స మ ప ధ ని స
స స ప ధ ని స
స స ధ ని స
స స ని స
సససస

మ ని ధ ప
మ ప ధ ని స
గ రి రి స
మ ని ప ధ ని ప
స రి గ
స మ ని
స రి రి
స మ మ మ
ప ధ ని స
రి రి గ గ
ని స స రి
ని గ ప మ మ మ ని ధ ని
ని స రి ధ ప ధ

ని రి ధ ధ ప ని
స గ రి మ ని
రి గ స మ ప ని
ని గ ప మ మ ధ ని
స మ ని ధ ప మ
స స స రి గ గ
ని ధ ని స స
గ రి రి స ని
ధ ని గ ప గ స
ప మ గ రి స
స రి గ మ స మ ధ ప
రి ధ ప మ
మ గ రి స

స						
రి	రి					
ధ	గ	గ				
మ	మ	మ	ప			
మ	[illegible]	గ	ప	ప		
ప	ధ	రి	ధ	మ	ధ	
రి	ని	స	ని	గ	స	స

స	రి	గ	మ	ప	ధ	ని	స
రి	గ	మ	ప	ధ	ని	స	ని
గ	మ	ప	ధ	ని	స	ప	ధ
మ	ప	ధ	ని	స	గ	మ	ప
ప	ధ	ని	స	స	రి	గ	మ
ధ	ని	స	స	రి	స	రి	గ
ని	ప	మ	ప	మ	గ	రి	స

యీస్వరములకునలుగురువాదులుందురు.

శ్లో॥ చతుర్విధఃస్వరో వాదీసంవాదీచవివాద్యపి। అనువాదీ
తతఃప్రోక్తఉచ్యతే గానవేదిభిః॥

టీ॥ యీస్వరములు-వాదీ-సంవాదీ-వివాదీఅనువాదీ-యని-నాల్గువిధంబులుగావాదులుందురని-గానరసమును దెలిసిన-విద్వాంసులచే- జెప్పపడి-యుండును. ... ... *

వాదులలక్షణమ్.

శ్లో॥ వాదీస్వరశ్చరాజాస్యాన్మంత్రీసంవాదిరిష్యతే। వి
వాదిస్వరవైరీస్యాదనువాదీచభృత్యకః॥

టీ॥ రాజస్వరము- వాదియని- మంత్రిస్వరము- సంవాదియని

వైరిస్వరము - వివాదియని - భృత్యస్వరము - అనువాదియని-దెలియవలయు- ... ... *

వాది-సంవాదీ-వివాది-అనువాది- యివిసప్తస్వరంబులయందు ప్రవర్తించేలక్షణమ్-

శ్లో॥ ప్రోక్తో రాజాస్వరారోహాభవేన్మంత్ర్యవరోహిణీ।
స్వరసంఘట్టనం వైరీభృత్యః పార్శ్వస్వరోభవేత్॥

టీ॥ స్వరములయొక్క- ఆరోహణము-రాజుయనియు- స్వరములయొక్క-అవరోహణము- మంత్రియనియును- ఆరోహణావరోహణంబులయందు- మాటికి-మాటికి- స్వరంబులు తమచేత- తామెగొట్టబడుట వైరియనియును-ఆరోహణావరోహణంబులయందు- పార్శ్వస్వరయుక్తంబులుగాస్వరములుబలుకుట- భృత్యస్వరమని తెలియవలయును. ... ... *

యివి దెలియతగినరీతికిలక్ష్యము.

రాజస్వరము - యేదియనగా- సరి గమపధనిస - రిగమపధనిస - గమపధనిస - మపధనిస - పధనిస- ధనిస - నిస - స - యిది- రాజస్వరవాదియనబడును.

మంత్రిస్వరలక్ష్యము

సనిధపమగరిస - నిధపమగరిస - ధపమగరిస - పమగరిస - మగరిస - గరిస - రిస - స - యిది మంత్రిస్వరసంవాది-యనబడును-

వైరిస్వరలక్ష్యము

టీ॥ సమ్మగరిస ! రిగమా - రిప్పమగరి - గమప । గధ్ధపమగ। మ పధ- మన్నిధపమ పధని- సస్సని- ధప। ధనిస- యిది వైరిస్వరవాదియనుబడును.

భృత్యస్వరలక్ష్యము.

టీ॥ సరిగ - రిగమ - గమప - మపధ - పధని - ధనిస - సనిధ- నిధప - ధపమ - పమగ - మగరి - గరిస - యిది-భృత్యస్వరానువాదియనుబడును.

స్వరవిశేషలక్షణమ్.

స్వరహృదయలక్షణమ్.

శ్లో॥ మంద్రోమధ్యస్తారకశ్చ త్రేధాయం పరికల్పితః।

టీ॥ మంద్రమనియును-మధ్యమమనియు-తారకమనియును-యీ మూడును- స్వరస్థానంబులని తెలియవలయు.

స్థానంబులయొక్క వివరము.

శ్లో॥ మంద్రోహృన్మధ్యమఃకంఠశ్శిరస్తారకసంజ్ఞికం॥

టీ॥ మంద్రంబనగా - హృదయము-మధ్యమంబనగా-కంఠము- తారకంబనగా - శిరస్సు - యివి - స్వరస్థానంబులని దెలియవలయు. ... ... *

సప్తస్వరస్థితిస్థానలక్షణమ్.

శ్లో॥ దేవానాంమానుషాణాంచ రక్షసాంచ స్వరోదయే॥
నాభీహృదయకంఠేషు జిహ్వామూలేతునాసయోః॥
కపోలేమూర్ధని తేశేస్థాః క్రమాత్షడ్జాదయస్వరాః॥

టీ॥ షడ్జాదిసప్తస్వరంబులు - స్వరోదయకాలమందు- క్రమముగా-దేవతలు - మానుషులు - రాక్షసులు - వీరులయొక్క- నాభి- హృదయము- కంఠము- జిహ్వామూలము - నాసికంబులు- కపోలము- శిరస్సు- వీట్లయందు- బుట్టుటగలవై యుండును- యనగా- నాభియందు షడ్జము- హృదయమునందు- ఋషభము-కంఠమునందు- గాంధారము- జిహ్వామూలమునందు- మధ్యమము-నాసికములయందు- పంచమము- కపోలమునందు- ధైవతము-శిరస్సు

యందు- నిషాదము యీచొప్పున యుత్పత్తిస్థానంబులు గలవై యుండును- *

సప్తస్వరవ్యాపకలక్షణమ్.

శ్లో॥ సరిమంద్రేగమౌమధ్యేపధనీ తారకాశ్రితాః।

టీ॥ షడ్జము- ఋషభము - మంద్రస్థానమునందు - వ్యాపించియుండును. గాంధారము - మధ్యమము- మధ్యమునందు - వ్యాపించియుండును- పంచమము ధైవతము- నిషాదము- శిరస్సుయందు వ్యాపించియుండును- ... ... *

శరీరమునందుండెడిస్వరవ్యాపకనాడీలక్షణమ్.

శ్లో॥ నాడీభేదఃక్రమాదేవంభవేత్ షష్టిఃషడుత్తరా॥

టీ॥ దేహమునందుండెడి- నాడీలు- ౬౬ భేదంబులుగలవైయుండును-

నాడివ్యాపకలక్షణమ్.

శ్లో॥ ద్వావింశన్మంద్రకశ్చైవ ద్వావింశవితిమధ్యమః॥
తారకశ్చేతివిజ్ఞేయా ద్వావింశన్నాడిభేదతః॥

టీ॥ ముఖ్యంబులైనయీ యరువైయారు నాడులయందు- ౨౨ నాడులు- మంద్రస్థానమును- వ్యాపించియుండును- ౨౨- నాడులు మధ్యమునందు వ్యాపించియుండును-౨౨ నాడులు-తారకమునందు వ్యాపించియుండును- *

నాడీత్రిసంయోగలక్షణమ్

శ్లో॥ షట్షష్టిస్త్రిత్వసంయోగే త్రిస్థానంచగతాత్వథ।
ద్వావింశతిశ్చసంఖ్యానాంక్రమాదేవం విచింతయేత్॥

టీ॥ యీ ౬౬నాడులు మంద్రాదిస్థానత్రయంబులయందూ జేరి-త్రిస్థానములను బొందినపిమ్మట-క్రమంబుగా-౨౨-౨౨- గా- నాడులు జేరియుండునని తెలియవలయు- *

యీసప్తస్వరములు-నాడులయందు-యుండేలక్షణమ్.

శ్లో॥ షట్షష్టిస్త్రిత్వనాడీనాం యదిదంషన్నినామకమ్। వా

యుపూరితఇత్యస్మిన్బధ్యంతేస్వరసప్తకాః॥

టీ॥ మూడుభాగములను- జేయబడిన- ౨౨- నాదులకు- ధ్వని యని- నామముగలిగియుండును - వాయుపూరితంబైన- యీధ్వని యందు- సప్తస్వరములు- కట్టబడియుండును. ... *

మంద్రాదిత్రిస్థానంబులయందుండెడి-౨౨- నాదులయందు- సప్తస్వరములువ్యాపించియుండెలక్షణమ్.

శ్లో॥ చతుశ్చతుశ్చతుశ్చైవషడ్జమధ్యమపంచమాః। ద్వా ద్వానిషాదగాంధారౌ త్రిస్త్రిఋషభధైవతౌ॥

టీ॥ షడ్జమధ్యమపంచమస్వరములు- ౪- ౪ - వంతున-మంద్రమునందు- ౧౨- నాదులయందు- మధ్యమునందు-౪-౪- వంతున- ౧౨- నాదులయందు- తారకమునందు-౪-౪- వంతున- ౧౨-నాదులయందు- యీచొప్పున- ౩౬- నాదులయందు-వ్యాపించియుండును- నిషాద- గాంధారములు- మంద్రమునందు- ౨- ౨వంతున- ౪- నాదులయందు- మధ్యమమునందు-౨- ౨- వంతున-౪ - నాదులయందు- తారకమునందు-౨- ౨- వంతున-౪- నాదులయందు-ఈ ప్రకారంబుగా- ౧౨- నాదులయందు-వ్యాపించియుండును-ఋషభధైవతములు-మంద్రమునందు-౩- ౩-వంతున- ౬- నాదులయందు- మధ్యమునందు- ౩-౩- వంతున-౬- నాదులయందు- తారకమునందు-౩ -౩- వంతున-౬- నాదులయందు-యీచొప్పున-౧౮- నాదులయందు- షడ్జాదిసప్తస్వరములు - ౨౨ - నాదులయందు- వ్యాపించియుండును ... ... *

యీసప్తస్వరగ్రామత్రయలక్షణమ్.

శ్లో॥ యథాకుటుంబినస్సర్వేప్యేకీభూతాభవంత్యహి।
తథాస్వరాణాంసందోహో గ్రామఇత్యభిధీయ్యతే॥

టీ॥ సమస్తలగు-కుటుంబకంతులు- ఏకీభూతులై - ఏక-స్థానము

నందు- యుందురో. అట్లనే- యీషడ్జాదిస్వరంబులయొక్క- సమూహము-ఏకత్ర ఏకీభవించియుండుటవలన-గ్రామమనబడును-

శ్లో॥ షడ్జగ్రామోభవేదాదౌమధ్యమోగ్రామఏవచ॥
గాంధారగ్రామఇత్యేతద్గ్రామత్రయముదాహృతం॥

టీ॥ మదటిది-షడ్జగ్రామమనియు- రెండవది- మధ్యమగ్రామమనియు- మూడవది - గాంధారగ్రామమనియు- యివిస్థానభేదంబులచేత- గ్రామత్రయంబనిజెప్పబడియుండును. ... *

శ్లో॥ నంద్యావర్తోథజీమూతస్సుభద్రోగ్రామకాస్త్రయః। షడ్జమధ్యమగాంధారాస్త్రయాణాంజన్మహేతవః॥

టీ॥ నంద్యావర్తము-జీమూతము.సుభద్రము-యనెడి-మూడు గ్రామములు-యేవిగలవో - యామూడుగ్రామంబులకు- షడ్జము- మధ్యమము- గాంధారము- యివి-వుత్పత్తికి- కారణంబులైయుండును-

గ్రామత్రయాధిదేవతలు-

శ్లో॥ క్రమాద్గ్రామత్రయాణాంచబ్రహ్మావిష్ణుమహేశ్వరాః॥

టీ॥ షడ్జగ్రామమునకు - బ్రహ్మ-మధ్యమగ్రామమునకు- విష్ణువు- గాంధారగ్రామమునకు- మహేశ్వరుడు- యీచొప్పున- క్రమంబుగా- అధిదేవతలనిజెప్పబడియుండును- ... *

గ్రామోత్పత్తిఋతువులు

మూ॥ హేమంతగ్రీష్మవర్షాసు జాతాస్తేచయథాక్రమం॥

టీ॥ హేమంతరుతువునందు - షడ్జగ్రామంబు - గ్రీష్మఋతుయందు-మధ్యమగ్రామంబు-వర్షఋతుయందు-గాంధారగ్రామంబు- యీచొప్పున- గ్రామత్రయము- బుట్టియుండును- *

గ్రామత్రయలోకంబులు

శ్లో॥ భూలోకశ్చభువర్లోకస్స్వర్గలోకోయథాక్రమమ్॥

టీ॥ షడ్జాదిగ్రామత్రయమునకు - భూలోకము- భువలోకము-స్వర్గలోకము- క్రమంబుగా స్థానంబులై యుండును- *

గ్రామత్రయస్వరవ్యాప్తిలక్షణమ్

శ్లో॥ క్రమాత్స్వరాణాంసప్తానామారోహశ్చావరోహణం।
మూర్ఛనేత్యుచ్యతే గ్రామే తా ఏతాస్సప్తసప్తచ॥

టీ॥ షడ్జాదిసప్తస్వరంబులయొక్క-ఆరోహణము- అవరోహణము - మూర్ఛనాయనబడును- యీమూర్ఛనలు- గ్రామత్రయంబునందున్న ప్రత్యేక- ప్రత్యేకంబుగా- యేడు- యేడు-మూర్ఛనలువ్యాపించియుండును- ... ... *

శ్లో॥ గ్రామత్రయేపిప్రత్యేకంసప్తసప్తచమూర్ఛనాః॥

టీ॥ గ్రామత్రయంబునందు - యేడు - యేడుమూర్ఛనలు-ప్రత్యేక- ప్రత్యేకంబుగాయుండును. ... ... *

ఆరోహిణ్యవరోహిణిలక్షణమ్-

శ్లో॥ మంద్రోమధ్యోతారకశ్చక్రమాదారోహిణీతథా।
తారమధ్యమమంద్రాశ్చహ్యవరోహీతికథ్యతే॥

టీ॥ మంద్రము- మధ్యమము- తారకము- వీట్లయందు - క్రమంబుగాయుండెడి- స్వరములనుబలుకుట-ఆరోహిణియనియు-తారకమధ్యమమంద్రంబులయందుండెడి-స్వరంబులను-క్రమంబుగా-బలుకుట-అవరోహిణి- యనియును-విద్వాంసులచే జెప్పబడియుండును.

మూర్ఛనాలక్షణమ్

శ్లో॥ త్రిగ్రామజశ్చైకవింశన్నామ్నాస్వరఇతీరితః।యది
దంమూర్ఛనంతస్యనామధేయంచతత్వవిత్॥

టీ॥ స్వరతత్వవేత్తయగు- విద్వాంసుడు- ఏకవింశత్సంఖ్యాకంబై - గ్రామత్రయమునందుబుట్టిన- స్వరములకు- మూర్ఛనాయని నామధేయమును జెప్పుచున్నాడని తాత్పర్యము,

ఏకవింశన్మూర్ఛనాని

శ్లో॥ షడ్జగ్రామస్థితాయాస్తువిజ్ఞేయాసప్తమూర్ఛనాః।
తేషాంసంజ్ఞాసనిధపమగరీతియథాక్రమం॥

టీ॥ షడ్జగ్రామంబునందుండెడి - మూర్ఛనలు - సప్తసంఖ్యగలిగినవై యుండును, వీట్లయొక్క సంజ్ఞ - యథాక్రమంబుగా-సనిధపమగరియని- జెప్పబడియుండును. ... ... *

శ్లో॥ మధ్యగ్రామేచమగధనిసరీపఃప్రకీర్తితః॥

టీ॥ మధ్యమగ్రామమునందు- మగధనిసరి - పయనిసప్తమూర్ఛనలు- జెప్పబడియుండును,

శ్లో॥ గాంధారమూర్ఛనంచైవగధరీపసమన్యపి॥

టీ- గాంధారగ్రామమునందుండెడి- మూర్ఛనలు - గధరిపసమని- యనిజెప్పబడియుండును. ... ... *

శ్లో॥ ఏతాలిత్స్వార్ణంత్సమాకృవ్యషడ్జాదిగ్రామమూర్ఛనాః।

టీ॥ పైనజెప్పబడిన- సప్తస్వరంబులను- ఆకర్షణజేసుకొని- షడ్జాదిగ్రామత్రయంబునందు- ౨౧- మూర్ఛనలు - యుండుయని దెలియవలయు. ... ... *

సప్తస్వరప్రస్తారః-

శ్లో॥ స్వస్వస్థానవిపర్యాసాత్సముస్తవ్యస్తమేవచ।క్రమా
త్స్వరాణాంసప్తానాంప్రస్తారోయమితీరితః॥

టీ॥ షడ్జాదిసప్తస్వరంబులు- తమతమస్థానవిపర్యాసంబువల్ల- సమస్తస్వరములు - వ్యత్యస్తంబులై - ప్రస్తారంబులందుబుట్టును-

ప్రస్తారంబులయొక్క-క్రమము

స ౧	
స	
సరి ౨	
రిస	
సరిగ ౬	
సగరి	
రిగస	
రిసగ	
గసరి	
గరిస	
సరిగమప ౧౨౦	
సరిగమపధ-౭౨౦	
సరిగమపధని-౫౦౪౦	

సరిగమ ౨౪
సరిమగ
సగమరి
సగరిమ
సమరిగ
సమగరి
రిగమస
రిగసమ
రిమసగ
రిమగస
రిసగమ
రిసమగ
గమసరి
గమరిస
గసరిమ
గసమరి
గరిమస
గరిసమ
మసరిగ
మసగరి
మరిగస
మరిసగ
మగసరి
మగరిస

శ్రుతులలక్షణమ్.

శ్లో॥ నాభికాధర్వణీధస్త్రాచపుర్యతిచకంబళీ। శ్రవికా
సరళీనాళీరసనీరంజనీతథా॥ ఘూర్ణినీపధనీమందా
మాధారవీకంబిభాషిణీ। స్వరంతీతితథాప్రోక్తా
అష్టాదశశ్రుతిస్స్మృతాః॥

టీ॥ నాభియనియు - అధర్వాయనియు - ధస్త్రాయనియు-చారీయనియు - అతిచయనియు - కంబళయనియు - శ్రవికాయనియు - సరళీయనియు- నాళీయనియు - రసనీయనియు - రంజనీయనియు- ఘూర్ణినీయనియు- పధనీయనియు- మంధాయనియు-మాధారవీయనియు- కంబియనియు- భాషిణీయనియు - స్వరంతీయనియు- శృతులుకు- ౧౮- నామంబులుగలిగియుండును. *

యీశ్రుతులుషడ్జాదిసప్తస్వరంబులునువ్యాపించి
యుండేలక్షణమ్.

శ్లో॥ నాభికాధర్వణీధస్త్రాః షడ్జస్వరసమాశ్రితాః।

టీ॥ నాభికా- అధర్వణీ- ధస్త్రా- యీ- ౩- శ్రుతులు- షడ్జస్వరంబును- వ్యాపించియుండును. ... ... *

శ్లో॥ చపుద్యతిచధాచైవఋషభస్వరమాశ్రితే॥

టీ॥ చపుదీ- అతిచధా- యీరెండుశ్రుతులు - ఋషభస్వరంబునువ్యాపించియుండును- ... ... *

శ్లో॥ కంబళిశ్రవికానాళీగాంధారంసరళీతిచ॥

టీ॥ కంబళీ- శ్రవికా- సరళీ- నాళీ - యీనాల్గుశ్రుతులు-గాంధారస్వరంబును- వ్యాపించియుండును, ... *

శ్లో॥ రసనీరంజనీచైవమధ్యమస్వరమాశ్రితే॥

టీ॥ రసనీ- రంజనీ- యీరెండుశ్రుతులు- మధ్యమస్వరంబును వ్యాపించియుండును- ... ...*

శ్లో॥ ఘ్రాణీనీ పధనీమందా పంచమస్వరమాశ్రితాః॥

టీ॥ ఘ్రాణీనీ- పధనీ- మందా - యీమూడుశ్రుతులు - పంచమస్వరంబునువ్యాపించియుండును. ... ... *

మూ॥ మార్ధార్వీకంబినీచైవ ధైవతస్వరమాశ్రితే॥

టీ॥ మార్ధార్వీ- కంబినీ - యీరెండుశ్రుతులు - ధైవతస్వరంబును- వ్యాపించియుండును- ... ... *

శ్లో॥ భాషిణీచస్వరంతీచనిషాదస్వరమాశ్రితే॥

టీ॥ భాషిణీ- స్వరంతీ- యీరెండుశ్రుతులు - నిషాదస్వరంబునువ్యాపించియుండును. ... ... *

స్వరమండలలక్షణమ్.

శ్లో॥ సప్తస్వరాస్త్రయోగ్రామా ఏకవింశతిమూర్ఛనాః।
అష్టాదశశ్రుతయస్తాసా స్యైకోనపంచచ॥
స్వరమండలమిత్యాహు రలంకారోభవేన్మతః॥

టీ॥ షడ్జాదిసప్తస్వరంబులు- ౭ - నంద్యావర్తాదిగ్రామంబులు- ౩- మూర్ఛనంబులు- ౨౧- నాభికాది- ౧౮- శ్రుతులు- యీ ౪౯- జేరి- స్వరమండలంబనబడును- *

అలంకారలక్షణమ్.

శ్లో॥ క్రమాత్సరిగమాదీనాం మూర్ఛనాశ్చపునఃపునః।
స్వరాలంకారఇత్యేవంకథితో గానవేదిభిః॥

టీ॥ సరిగమాదిస్వరంబులయొక్క - క్రమంబువల్ల - బుట్టిన - మూర్ఛనంబులను- మాటికి- మాటికిని- బలుకుట - స్వరాలంకారంబనుబడునుయని - విద్వాంసులచే-జెప్పబడియుండును-

స్వరాలంకారోదాహరణమ్-

సరిగ మగరి - సరిగరి - సరిగమ - రిగమపమగ
రిగమగ - రిగమప - గమపధపమ - గమపమ - గమ

పధ -మపధనిధప - మపధప - మపధని - పధనిసనిధ-
పధనిధ - పధనిస - సనిధపధని - సనిధని - సనిధ
ప - నిధపమపధ - నిధపధ - నిధపమ - ధపమగ
మప - ధపమప - ధపమగ - పమగరిగమ - పమగ
మ - పమగరి - మగరిసరిగ - మగరిగ - మగరిస -

శ్రుతిభేదలక్షణంబులు

శ్లో॥ మంద్రాదిషూక్తాశ్శ్రుతయశ్శుద్ధతంత్ర్యో నవస్మృతాః॥

టీ॥ మంద్రాదిగ్రామంబులయందు-శుద్ధతంత్రీలుగల-శ్రుతులు-౯-యని- దెలియతగ్గది-అవియేవియనగా- వీణావాద్యమందుప్రసిద్ధంబులైనతంతువులచే-బుట్టిన ౯ శ్రుతులవివరము - మొదటిది -మంద్రమంద్రము- రెండవది- మంద్రమధ్యమము - మూడవది - మంద్రతారకము - నాల్గువది - మధ్యమంద్రము - అయిదువది-మధ్యమమధ్యమము - ఆరువది- మధ్యమతారకము- యేడువది- తారకమంద్రము- యేనిమిదవది - తారకమధ్యమము - తొమ్మదోది - తారకతారకము-యని- యీ ౯ శ్రుతులను దేవలోకంబునందు- భూలోకమునందుస్వరములకు-సమముగా-తంతులనునడుపుచున్నందురు యివిమూడువిధంబులగాయుండును -

తల్లక్షణమ్-

మూ॥సమాస్వరాక్షయాచేతిశ్శ్రుతిస్త్రిధాప్రకీర్తితా॥

టీ॥ సమమనియు-స్వరమనియు-క్షయమనియు -శ్రుతిమూడువిధంబులుగాజెప్పబడియుండును - *

వీట్లకు లక్షణమ్

శ్లో॥ సమశ్శ్రుతిశ్చచత్వారస్స్వరావాద్యేషుచేత్సమాః।
ముక్త్వాయత్రస్వరారంభస్స్వరశ్శ్రుతిరీరితా॥
యత్రస్వరస్యవైషమ్యాద్విషమశ్శ్రుతిరుచ్యతే।

ఇయమేవోచ్యతేశాస్త్రే శ్రుతిసంజ్ఞావిచక్షణైః॥

టీ॥ వాద్యంబులయందు-నాల్గుస్వరంబులు-సమంబుగా-బలుకుట-సమశ్రుతియనియు-నిలిపించియదటస్వరారంభము-జేయడమగునాయది- స్వరశ్రుతియనియును- యచ్చటస్వరముయొక్క-వైషమ్యంబువల్ల-బలుకుటయగునాయది- విషమశ్రుతియగును- యీవిషమశ్రుతియు- శాస్త్రంబునందు-శ్రుతియనుసంజ్ఞగలిగినదియని- విద్వాంసులచే- జెప్పంబడియుండును- *

శ్రుతులుసప్తస్వరాలయందువ్యాపించియుండేవివరము-

శ్లో॥ తీవ్రాకుముద్వతీమందా ఛందోవత్యస్తుషడ్జగాః।
దయావతీరంజనీచరక్తికాఋషభేస్థితాః॥ రౌద్రీక్రో
ధావగాంధారేవజ్రికాచప్రసారిణీ । ప్రీతిశ్చమా
ర్జనీత్యేతాశ్శ్రుతయోమధ్యమాశ్రితాః॥ క్షితీరక్తా
చసందీపిన్యాలాపిన్యథపంచమే ॥ మదంతీరోహిణీర
మ్యాస్తేన్వేతాస్తిస్రొధైవతే ॥ ఉగ్రాచక్షోభిణీ
చేతినిషాదేద్విశ్రుతీ॥ *

టీ॥ తీవ్రా-కుముద్వతీ- మందా- ఛందోవతీ. యీనాల్గుశ్రుతులు-షడ్జస్వరంబునువ్యాపించియుండును- దయావతీ-రంజనీ - రక్తికా- యీమూడుశ్రుతులు-ఋషభస్వరంబును-వ్యాపించి యుండును- రౌద్రీ- క్రోధి యీరెండుశ్రుతులు గాంధారస్వరంబును వ్యాపించియుండును- వజ్రికా-ప్రసారిణీ- ప్రీతి మార్జని యీనాల్గుశ్రుతులు- మధ్యమస్వరంబును- వ్యాపించియుండును-క్షితీ-రక్తా- సందీపినీ-ఆలాపినీ- యీనాల్గుశ్రుతులు - పంచమస్వరంబును వ్యాపించియుండును-మదంతీ-రోహిణీ-రమ్యా - యీమూడుశ్రుతులు- ధైవతస్వరంబును-వ్యాపించియుండును - ఉగ్రా-క్షోభిణీ - యీరెండుశ్రుతులు-నిషాదస్వరంబును-వ్యాపించియుండును-

యీషడ్జాదిసప్తస్వరంబులునుబలుకుటభేదంబులు-

శ్లో॥ స్థాయీస్వరోథసంచారీ తథాయతమనాయతం।
కంపితాయడపూడాలూ ఉగ్రంముక్తాచసంస్మృతా॥

టీ॥ స్థాయీయనియు- స్వరమనియు- సంచారీయనియు-ఆయతమనియు- అనాయతమనియు-కంపితమనియు-యడపూయనియు-డాలుయనియు-ఉగ్రమనియు-ముక్తాయనియు - యీ ౧౦ షడ్జాదిస్వరంబులబలుకుట భేదంబులు- *

అథస్థాయీలక్షణమ్

శ్లో॥ ఆదౌమంద్రస్వరాసక్తం స్థాయీచేత్యభిధీయతే॥

టీ॥ ఆదియందు-మంద్రస్వరాసక్తమగునట్టుగాస్వరములుబలుకుట-స్థాయియనబడును- ... ... *

స్వరలక్షణమ్.

శ్లో॥ తారకాదౌసమాసక్తం స్వరశ్చపరికీర్తితః॥

టీ॥ తారకాదియందు-సంసక్తమగునట్టుగా- బలుకుటస్వరంబనబడును- ... ... *

సంచారీలక్షణమ్

శ్లో॥ మంద్రేచమధ్యమేతారే సంచారీస్వరస్ఫుటం॥

టీ॥ మంద్రమధ్యమతారకంబులయందు-స్వరంబును-స్ఫుటమగునట్టుగా- బలుకుట-సంచారీయనబడును- ... *

ఆయతలక్షణమ్.

శ్లో॥ స్వరాణాంమంద్రాదికేస్థానేపృథగ్వ్యాప్తాఃపునఃపునః॥

టీ॥ మంద్రమధ్యమతారకంబులయందు- స్వరంబులు-ప్రత్యేకంబుగవ్యాపించుకొని యుండేటట్లు మాటిమాటికి-బలుకుట. ఆయతంబనబడును- ... ... *

ప్రత్యాయతలక్షణమ్

శ్లో॥ ఆగతంచైవమాఖ్యాతంప్రత్యాయతమనాహతమ్॥

టీ॥మంద్రమధ్యమతారకంబులయందు- ఆగతంబులైన-స్వరంబులు-అవరోహణంబులగా-బలుకుట.ప్రత్యాయతంబని-జెప్పబడును

కంపితలక్షణమ్-

శ్లో॥ త్రిస్థానేషుస్వరాశ్చైవవేగోక్తాకంపితంవిదుః॥

టీ॥ మంద్రమధ్యమతారకంబులయందు- సప్తస్వరంబులును - వేగంబుగబలుకుట- కంపితంబనబడును- ... *

యడపులక్షణమ్

శ్లో॥త్రిస్థానేస్వరదీర్ఘంచవ్యాప్తంయడపురుచ్యతే॥

టీ॥ మంద్రమధ్యమతారకంబులయందు- స్వరంబులను- దీర్ఘంబుగ- బలుకుట- యడపుయనబడును- ... ...

డాలులక్షమ్

శ్లో॥ వేగంమంద్రంస్వరాశ్చాపిత్రిస్థానేషుప్రకారితాః

టీ॥మంద్రమధ్యమతారకంబులయందు- స్వరంబులను- వేగంబుగ-మందముగ- ప్రకాశంబులగునట్లుబలుకుట- డాలుయనబడును-

ఉగ్రలక్షణమ్

శ్లో॥ మధ్యమాదిస్వరాసక్తముగ్రంచపరికీర్తితం।

టీ॥మధ్యమాదిగా-స్వరంబులనుసక్తమగునట్లుపలుకుటఉగ్రమనబడును॥

ముక్తాలక్షణమ్

శ్లో॥ స్వరాణాంమోచనంవ్యాప్తంముక్త్వేతిపరికీర్తితా॥

టీ॥స్వరంబులయొక్క-మోచనవ్యాప్తులు-గలుగునట్లుగబలుకుట-ముక్తాయనబడును- ... ... *

సప్తస్వరగుణంబులు-

శ్లో॥వ్యక్తంపూర్ణంప్రసన్నంచసుకుమారమలంకృతం॥
సమంసురక్తంశ్లక్ష్ణంచవికృష్టంమధురంతథా॥
ఏతేదశవిధగుణాః స్వరేషు పరి కీర్తితాః॥

టీ॥ వ్యక్తంబనియు-పూర్ణంబనియు- ప్రసన్నమనియు- సుకుమారంబనియు-అలంకృతమనియు-సమంబనియు- సురక్తమనియు-శ్లక్ష్ణమనియు-వికృష్టమనియు-మధురమనియు-యీరీతునస్వరంబులకు- ౧౦ గుణంబులుగలిగియుండును- *

వ్యక్తగుణలక్షణమ్-

శ్లో॥ప్రకృతిప్రత్యయాజ్ఞాత్వాగీతానాంచతత్స్వరైః॥

టీ॥స్వరంబులచేత- గీతములయొక్క-ప్రకృతిప్రత్యయంబులను-దెలసి- స్వరకల్పనంబుజేయుట-వ్యక్తగుణంబనబడును-

పూర్ణగుణలక్షణమ్-

శ్లో॥ గానేపూర్ణస్వరాశ్చాపిక్రమాత్పూర్ణఇతీరితః॥

టీ॥ గానమందు-క్రమముగాస్వరంబులను-పూర్ణమగునట్లు-బలుకుట-పూర్ణగుణంబనబడును- ... ... *

ప్రసన్నగుణలక్షణమ్-

శ్లో॥స్వరాఃప్రకటనంయత్రప్రసన్నగుణఈరితః॥

టీ॥గానమునందు-స్వరంబులను-ప్రకటనమగునట్లుబలుకుట ప్రసన్నగుణమనబడును- ... ... *

సుకుమారగుణలక్షణమ్-

శ్లో॥ సుకుమారఇతిప్రోక్తస్సమ్యక్శారీరతస్తతః॥

టీ॥శారీరంవల్లగానమునందు- స్ఫుటమగునట్లుస్వరంబులను-లలితముగబలుట-సుకుమారగుణమనబడును-

అలంకృతగుణలక్షణమ్

శ్లో॥ త్రిస్థానేషు ప్రకాశం చ అలంకృతముదాహృతం॥

టీ॥ మంద్రమధ్యతారకంబులయందు - ప్రకాశమగునట్లు స్వరములను-బలుకుట అలంకృతగుణమనబడును- ... ॥

సమగుణలక్షణమ్-

శ్లో॥ సమాక్షరైర్లయస్థానే వ్యాప్తం సమమితీరితం॥

టీ॥ సమాక్షరంబుల జేత- లయస్థానమునందు - వ్యాప్తమగునట్లు బలుకుట-సమగుణమనబడును- ... ... *

సురక్తగుణలక్షణమ్-

శ్లో॥ సురక్తం వల్లకీవంశ కంఠధ్వన్యైకతాంగతం॥

టీ॥ వీణానాదము- పిల్లఁగోవి-కంఠధ్వనియు - యివిమిశ్రమగునట్టుగ- బాడుట- సురక్తగుణమనబడును- ... *

శ్లక్ష్ణగుణలక్షణమ్-

శ్లో॥ నీచోచ్చం ద్రుతమధ్యాదౌ నూతనం శ్లక్ష్ణముచ్యతే॥

టీ॥ న్యూనాధికంబులుగ ద్రుతమధ్యమాదులయందు- నూతనమగునట్లు-స్వరంబులను బలుకుట-శ్లక్ష్ణగుణమనబడును- ... *

నిష్కృష్టగుణలక్షణమ్

శ్లో॥ ఉచ్చైరుచ్చారణాదుక్తం నిష్కృష్టం భరతాదిభిః॥

టీ॥ అధికంబుగా-స్వరంబులనుచ్చరించుటవలన- భరతాదులచే-నిష్కృష్టగుణమని జెప్పబడియుండును- ... *

మధురగుణలక్షణమ్

శ్లో॥ మధుమాధుర్యలావణ్యపూర్ణం జీవమనోహరమ్॥

టీ॥ మాధుర్యమగునట్టు|స్వదేహలావణ్యము జే-సంపూర్ణమగునట్టు-జీవమనోహరంబుగా-స్వరకల్పన జేసిపాడుట - మధురగుణమనబడును- ... ... *

స్వరదోషంబులు-

శ్లో॥ దుష్టం లోకేన శాస్త్రేణ శ్రుతికాలవిరోధి చ॥
పునరుక్తాంకితం బాహ్యం గతక్రమమపార్థకం॥
గ్రామ్యం సందిగ్ధమిత్యేవం దశధా స్వరదుష్టతా॥

టీ॥ లోకదుష్టమనియు- శాస్త్రదుష్టమనియు - శ్రుతివిరోధియనియు- కాలవిరోధియనియు - పునరుక్తాంకితమనియు- బాహ్యమనియు-గతక్రమమనియు - అపార్థకమనియు-గ్రామ్యమనియు- సందిగ్ధమనియు- యీచొప్పున-స్వరదుష్టతా- ౧౦ - విధంబులుగా జెప్పబడియుండును-

లోకదుష్టలక్షణమ్

శ్లో॥ యత్రగీతస్వరా లోకదుష్టస్తులయవర్జితాః॥

టీ॥ యచ్చటగీతస్వరంబులు- లయవర్జితంబులుగా యుండునో-యది లోకదుష్టమనబడును- ... ... *

శాస్త్రదుష్టలక్షణమ్-

శ్లో॥ శాస్త్రదుష్టమశాస్త్రకం॥

టీ॥ సంగీతశాస్త్రమును దెలియకపాడుట-శాస్త్రదుష్టమనబడును-

శ్రుతివిరోధిలక్షణమ్

శ్లో॥ శ్రుతిశ్రుతివిరోధం చ ఎకైకస్యావిరోధతః॥

టీ॥ శ్రుతిశ్రుతులకు- పరస్పరం-వకటి వకటియొకరి- విరోధంబువలన-శ్రుతివిరోధమనబడును- ... ... *

కాలవిరోధిలక్షణమ్-

మూ॥ కాలవిరోధి చ॥

టీ॥ కాలమునకు-విరోధముగా- గానముజేయుట కాలవిరోధియనబడును- ... ... *

పునరుక్తిలక్షణమ్

మూ॥ ఆరోహణ్యాం పునశ్చాపి తథాచారోహణక్రమాత్॥

టీ॥ ఆరోహిణియందువునః క్రమమగునట్లుఅవరోహిణి గాబాడుటపునరుక్తియనబడును- ... ... *

బాహ్యలక్షణమ్-

శ్లో॥ అసంబద్ధస్వరం బాహ్యందోషాణాంచఉపక్రమః॥

టీ॥అసంబద్ధంబుగా-స్వరంబును-బలుకుట-బాహ్యంబనబడును-

గతక్రమలక్షణమ్-

శ్లో॥హీనస్వరేణసంజాతా స్వరశ్రుతివివర్జితా॥

టీ॥హీనస్వరంబు జేతబుట్టినదై- స్వరశ్రుతులు-జేతరహితం-బైనది-గతక్రమంబనబడును- *

అపార్థలక్షణమ్

శ్లో॥ అర్థహీనమపార్థంచగీతక్రమఇతీరితః॥

టీ॥గానక్రమమునందు-అర్థహీనమగునట్లు గానము జేయుట-అపార్థంబనబడును- ... ... *

గ్రామ్యలక్షణమ్

శ్లో॥ నాదస్సంబంధశృతికో గ్రామ్యంచకఠినస్వరైః॥

టీ॥ కఠినస్వరంబులు తోడ - సంబధశ్రుతులుగల - నాదము-గ్రామ్యమనబడును- ... ...

సందిగ్ధలక్షణమ్-

శ్లో॥సందిగ్ధలక్షణంయత్ర పదసందిగ్ధముచ్యతే॥

టీ॥ యచ్చట-పదసందిగ్ధమగునట్లు-బాడుడమగునో-అది-సందిగ్ధమనబడును- ... ... *

గీతలక్షణమ్

శ్లో॥అష్టభాషాపదైర్యుక్తంశబ్దఝుంకారసంయుతమ్॥
స్వరరాగైఃప్రగాయంతిగీతమిత్యభిధీయ్యతే॥

టీ॥ అష్టభాషాపదంబులజే - యుక్తంబగునట్లు-శబ్దఝుంకార

సంయుక్తమగునట్లుగా-స్వరరాగంబుల జేత-గానము జేయబడునో-యదిగీతమనబడును- ... ... *

ప్రబంధలక్షణమ్-

శ్లో॥ చతుర్భిఃపంచభిఃషడ్భిస్స్వరై రాగనిరూపణమ్॥

టీ॥ నాల్గు-అయిదు-ఆరు స్వరములచే-రాగనిరూపణ జేసుగొనిబాడుట-ప్రబంధంబనబడును- ... ... *

యీప్రబంధంబునకుఅంగములు

శ్లో॥ప్రబంధస్యషడంగానిస్వచ్ఛాయాబిరుదంపదం।
తన్నకారంచవాక్యంచప్రబంధఃపరుషోభవేత్॥
భవంత్యేవంషడంగానిమంగళాంతేప్రయుజ్యతే॥

టీ॥ స్వఛాయయనియు-బిరుదంబనియు-పదమనియు- తన్నకారమనియు- వాక్యమనియు- ప్రబంధమని - ప్రబంధమునకు - యీయారు -యంగములని తెలియతగ్గది- యీషడంగములుగల- ప్రబంధము- మంగళాంతమందు- ప్రయోగింపచేయవలయు-

స్వచ్ఛాయాలక్షణమ్

శ్లో॥ స్వరరాగసుమిశ్రాచ స్వచ్ఛాయాపరికీర్తితా॥

టీ॥స్వరరాగంబులజే- జక్కగా-మిశ్రితంబైనది- స్వచ్ఛాయయనంబడును- ... ... *

బిరుదలక్షణమ్

శ్లో॥గానేత్రీణిపదానిస్యురంత్యేతుబిరుదంస్వరః॥

టీ॥గానాదియందు--మూడుపదంబులు-అంతమందు- స్వరకల్పనంబు-యీచొప్పునబాడుట- బిరుదంబనబడును-

పదలక్షణమ్

శ్లో॥తానాదిస్వరమధ్యంతుగీతాంత్యంచపదంభవేత్॥

టీ॥ ఆదియందు- తానములయొకరావరుసలు - మధ్యమునందు-

స్వరకల్పనంబు-అంతమందు - గీతంబులు- యీచొప్పనబాడుట పదమనబడును- ... ... *

తన్నకారలక్షణమ్

శ్లో॥ పల్లవ్యర్ధేస్వరైర్యుక్తం తన్నకారం సముద్భవేత్॥

టీ॥ పల్లవియొక్క- అర్ధభాగంబునందు - స్వరంబులతోడ-యుక్తంబగునట్లు-బాడుట-తన్నకారంబనబడును-

వాక్యలక్షణమ్

శ్లో॥ స్వరశ్చగీతరాగౌచనాభిరూర్ధ్వంతు వాక్యతా॥

టీ॥ స్వరగీతరాగంబులు-నాభికంటె-పూర్ధ్వంబునందు-యుండేటట్టు బాడుట-వాక్యంబనబడును- *

ప్రబంధలక్షణమ్

శ్లో॥ తానాదిస్వరగీతానాం క్రమాదూర్ధ్వమధోగతిః॥

టీ॥ క్రమంబుగ-తానస్వరగీతంబులయొక్క-పూర్ధ్వాధోగతియు-ప్రబంధంబనబడును- ... ... *

శ్లో॥ ఏతేప్రబంధసంజాతా ఇతి గానవిదో జగుః॥

టీ॥ యీఆరు- ప్రబంధంబునకు-అంగంబులుగా- బుట్టియున్నవియని-గానవేత్తలగు- విద్వాంసులు- చెప్పుదురు- *

సూళాద్యాదిచతుర్విధభావలక్షణమ్-

శ్లో॥ సూళాద్యానామవళితంచూర్ణికానాటకంతథా।
ఏవంచతుర్విధాభావాఉచ్యంతేపూర్వసూరిభిః॥

టీ॥ సూళాద్యయనియు-నామవళితంబనియు-చూర్ణికయనియు-నాటకంబనియును-యీచొప్పనరాగగానములకు-౪-విధభావంబులుగలిగియుండును- ... ... *

సూళాద్యలక్షణమ్-

శ్లో॥ ధృవాదిసప్తతాళశ్చస్వర-భాషాపదాన్యపి।

స్వరరాగైః ప్రగాయంతే సూళాద్యమితికథ్యతే॥

టీ॥ ధృవాదిసప్తతాళంబులును-స్వరభాషాపదంబులను - స్వరరాగంబులచే-గానముజేయుట- సూళాద్యమనబడును-

నామవళితలక్షణమ్

శ్లో॥ శ్రుత్యుక్తపదశబ్దైశ్చ గేయం నామావళీరితా॥

టీ॥ శాస్త్రయుక్తంబులైన-పదశబ్దంబులచే- గానముచేయబడ్డది-నామావళియనబడును- ... ... *

చూర్ణికాలక్షణం-

శ్లో॥ గీర్వాణవాక్యరూపేణగేయావైచూర్ణికేరితా॥

టీ॥ సంస్కృతవాక్యరూపంబుచే-గానంజేయబడ్డవి- చూర్ణికయనబడును- ... ... *

నాటకలక్షణమ్

శ్లో॥ చూర్ణికావాక్యశ్లోకైశ్చతథాగేయంతు నాటకం॥

టీ॥ చూర్ణికములు-వాక్యంబులు- శ్లోకంబులు- వీట్లచేగానంజేయబడినది-నాటకమనబడును- ... ... *

ఆలిప్తాలక్షణమ్-

శ్లో॥ ఆలిప్తాద్వివిధాజ్ఞేయాస్వరసంయోజనేతథా॥

టీ॥ స్వరసంయోజనకాలంబునందు - ఆలిప్తా రెండువిధంబులుగాయుండును- ... ... *

శ్లో॥ రాగలిప్తారూపలిప్తాద్వివిధాపరికీర్తితా॥

టీ॥ రాగలిప్తాయనియు-రూపలిప్తాయనియు - ఆలిప్త రెండువిధంబులగ- జెప్పబడియుండును- ... *

రాగలిప్తాలక్షణమ్-

శ్లో॥ రాగలిప్తాతతో నాదైః స్వరరాగసమాశ్రితా॥

టీ॥ నాదంబులచే-స్వరరాగంబులను-ఆశ్రయింపబడినది- రాగ

లిప్త యనంబడును. ... ... *

రూపలిప్తాలక్షణమ్-

శ్లో॥ రూపలిప్తాచ నాదైశ్చ రాగస్వరసమాశ్రితా॥

టీ॥ నాదంబులచే - రాగస్వరంబులు బొందినది- రూపలిప్త యనంబడును- ... ... *

స్వరప్రకరణంసంపూర్ణం

సప్తస్వరప్రస్తారః

శ్లో॥ స్వస్వస్థానవిపర్యాసాత్సమస్తవ్యస్తమేవచ।
క్రమాత్స్వరాణాంసప్తానాంప్రస్తారోయమితీరితః॥

టీ॥ షడ్జాది-సప్తస్వరంబులు-తమతమస్థానవిపర్యాసంబువల్ల సమస్తస్వరములు-వ్యస్తంబులై ప్రస్తారంబులయందుబుట్టును-

ప్రస్తారంబులయొక్క-క్రమము-

షడ్జప్రస్తారము- ఋషభప్రస్తారము- గాంధారప్రస్తారము-

షడ్జప్రస్తారము	
స	౧
స	

ఋషభప్రస్తారము	
స రి	౨
రి స	

గాంధారప్రస్తారము	
సరిగ	౬
సగరి	
రిగస	
రిసగ	
గసరి	
గరిస	

మధ్యమస్వర ప్రస్తారము

సరిగమ	గమసరి
సరిమప	గమరిస
సగమరి	గసరిమ
సగరిమ	గసమరి
సమరిగ	గరిమస
సమగరి	గరిసమ
రిగమస	గమసరి
రిగసమ	మసగరి
రిమసగ	మరిగస
రిమగస	మరిసగ
రిసగమ	మగసరి
రిసమగ	మగరిస ౨౪

యీచొప్పున-పంచమాదిప్రస్తారంబులు-బుట్టును-పంచమప్రస్తారంబునందు-సరిగమప- యీస్వరములు- ప్రస్తరించితే- భేదములు బుట్టును - స రి గ మ ప ధ- యీస్వరములుప్రస్తరించితే - ౭౨౦ - భేదంబులుబుట్టును- స రి గ మ ప ధ ని- యీస్వరములు ప్రస్తరించితే- ౫౦౪౦ - భేదంబులుబుట్టును-



అథరాగప్రకరణమ్



శుద్ధాదిరాగభేదాః-

శ్లో॥ శుద్ధామిశ్రాశ్చసంకీర్ణా రాగాస్త్రివిధాస్మృతాః॥

టీ॥ శుద్ధరాగములనియు- మిశ్రరాగములనియు- సంకీర్ణరాగమనియు-రాగములు- మూడుప్రకారంబులుగాయుండును-

శ్లో॥ శుద్ధాద్వాత్రింశదిత్యాహుర్మిశ్రాశ్చాపష్ఠి రేవచ।
అనంతాస్సంతిసంకీర్ణా శ్శుద్ధసాళగసంకరాః॥

టీ॥ శుద్ధరాగములు. ౩౨-మిశ్రరాగములు-౬౪ - సంకీర్ణరాగములు-అనంతంబులు- యీచొప్పన- ప్రసిద్ధంబులై-శుద్ధ-సాళగ-సంకర- సంజ్ఞలగల వైయుండును- ... ... *

కూటతానాదిలక్షణాని-

శ్లో॥ కూటతానంచసంమిశ్రమపూర్ణంపూర్ణమేవచ॥

టీ॥ అనంతరాగములు- కూటతానమనబడును- అపూర్ణరాగ మే- పూర్ణరాగసంజ్ఞగలదైయుండును- ... ...

తల్లక్షణమ్-

శ్లో॥పూర్ణాఃపంచసహస్రాణిద్వాత్రింశదితిసంఖ్యయా॥

టీ॥ ౫౦౦౦ వేల-౩౨-తానభేదములజేత-గానము జేయబడినది-పూర్ణమనబడును- ... ...

శ్లో॥ యథాద్యుపక్రమేణైవ రాగశ్శుద్ధఉదాహృతః ॥

టీ॥ ఆదినియతిక్రమించునట్టు గానము-క్రమముగా జేయబడి- అట్లనే-ముక్తాయబొందింపబడినది శుద్ధరాగమనబడును-

శ్లో॥ ఉపక్రమ్యయథారాగం మేళనంసమమిశ్రకైః॥
పునస్తన్మార్గగమనంసాళగఃపరికీర్తితః॥

టీ॥ రాగమునుయతిక్రమించునట్టు-మిశ్రరాగములదోడ- మేళనమగునట్టుగా-గానము జేయబడి- పునః- యాశుద్ధరాగము జే-ముక్తాయంబొందింపబడినది-సాళగమనబడును- ...

శ్లో॥ సంకీర్ణోమిశ్రరాగైశ్చగానంసంకీర్ణముచ్యతే॥

టీ॥ సంకీర్ణరాగముమిశ్రరాగములతోడ- గానము జేయబడి-శుద్ధరాగముజే - ముక్తాయంబొందింపబడినది - సంకీర్ణమనబడును-

షాడవాదిరాగభేదాః॥

శ్లో॥షాడవౌడవసంపూర్ణాశ్శుద్ధసాళగమిశ్రగాః।
ప్రసిద్ధంపరమంగానంరాగాద్వాత్రింశదీరితాః॥

టీ॥ షాడవమనియు - ఔడవమనియు - సంపూర్ణంబనియు-యీ ౩ - సంజ్ఞలుగలమిశ్రంబులైన- ౩౨॥ రాగంబులు-శుద్ధ-సాళగమిశ్రకంబులని - నామాంతరంబులను బొందియుండును- వీట్లచే-

జేయబడినగానము- సర్వోత్కృష్టంబని-ప్రసిద్ధంబైయుండును.

తల్లక్షణమ్-

శ్లో॥ షాడవౌడవసంపూర్ణాస్స్వరైరాగాఃప్రకీర్తితాః॥
స్వస్వస్థానవిపర్యాసాత్స్వరాణాంసంభవంత్యమీ॥

టీ॥ రాగంబులు-స్వరములజే-షాడవౌడవసంపూర్ణ-సంజ్ఞలుగలిగినవియనిజెప్పబడియుండును- యివి- షడ్జాదిస్వరంబుల యొక్క-స్వస్వస్థానవిపర్యాసంబువలన-బుట్టియుండును-

షాడవలక్షణమ్-

శ్లో॥ ఏకస్వరవిహీనస్తుషాడవఃపరికీర్తితః

టీ॥ ఒకస్వరంబు జేత-రహితంబై- యారుస్వరంబులు జేత- పూర్ణంబైనరాగము- షాడవమనబడు- ... ... *

ఔడవలక్షణమ్.

శ్లో॥పంచస్వరసమాయుక్తశ్చౌడవః పరికీర్తితః॥

టీ॥ పంచస్వరములుతోడ- యుక్తంబైన- రాగము - ఔడవమనబడును- ... ... *

సంపూర్ణలక్షణమ్.

శ్లో॥ సప్తస్వరసమాయుక్తస్సంపూర్ణ ఇతికథ్యతే॥

టీ॥సప్తస్వరములతోడ-గూడిన-రాగము-సంపూర్ణమనబడును-

శ్లో॥క్రమాదేవంస్వరాణాంచనామోద్దేశఃకృతస్స్వరైః॥

టీ॥యీచొప్పున-క్రమముగా-స్వరములకున్ను-షాడవము-ఔడవము-సంపూర్ణము-యనెడి- ౩-సంజ్ఞలు- గల- నామోద్దేశము-దేవతులచేత-జెయబడియుండును- ... ... *

శ్లో॥స్త్రీపుంరాగాస్సమాఖ్యాతాఃద్వాత్రింశద్గీతపారగైః॥

టీ॥స్త్రీరాగంబులు- పురుషరాగంబులు- జేరి ౩౨ ముప్పైరెండు-సంఖ్యలు-గలిగినవియని- సంగీతశాస్త్రజ్ఞులజే - జెప్పబడి

బడియుండును- ... ...

పురుషరాగంబులు

శ్లో॥ భైరవశ్చాపిభూపాళో బంగాళో మాళవస్తథా।
శ్రీరాగశ్చవసంతశ్చసారంగో రాగపంచమః॥
అష్టావేతే నారదాద్యైః పుంరాగాశ్చప్రకీర్తితాః॥

టీ॥ భైరవంబనియు-భూపాళంబనియు-బంగాళంబనియు- మాళవంబనియు-శ్రీరాగంబనియు-వసంతంబనియు-సారంగంబనియు-పంచమంబనియు-నామంబులుగల.యీ ౮ యెనిమిదిరాగంబులు- పురుషరాగంబని నారదాదులచే-జెప్పబడియుండును-

భైరవరాగభార్యలు

శ్లో॥ దేవక్రియా మేఘరంజీకురంజీభైరవస్త్రియః॥

టీ॥ దేవక్రియా-మేఘరంజీ-కురంజీ-యీ 3 మూడురాగంబులుభైరవరాగభార్యలు- ... ... *

భూపాళరాగభార్యలు-

శ్లో॥ వేలావతీమలహరీభూపాళీభూపాళయోషితః॥

టీ॥ వేళావతీ-మలహరీ-భూపాళీ-యీ 3 రాగంబులు- భూపాళరాగభార్యలు- ... ... *

బంగాళరాగభార్యలు

శ్లో॥ కర్నాటగౌళధన్యాశీఛాయాబంగాళయోషితః॥

టీ॥ కర్నాటగౌళ-ధన్యాశీ-ఛాయా- యీ 3 రాగంబులు-బంగాళరాగభార్యలు- ... ... *

మాళవరాగభార్యలు

శ్లో॥ గుండక్రియాగుర్జరీచపున్నాగో మాళవస్త్రియః॥

టీ॥ గుండక్రియా-గుర్జరీ-పున్నాగము-యీ 3 మూడు రాగంబులు-మాళవరాగభార్యలు- ... ... *

శ్రీరాగభార్యలు

శ్లో॥ శ్రీరాగపత్న్యోహిందోళీధల్లాతీఆహరీతథా॥

టీ॥ హిందోళీ-ధల్లాతీ- ఆహరీ- యీ 3 మూడు రాగంబులు-శ్రీరాగంబునకుభార్యలు- ... ... *

వసంతరాగభార్యలు-

శ్లో॥ రామక్రియావరాళీచకౌశీవాసంతయోషితః॥

టీ॥ రామక్రియా-వరాళీ- కౌశీ- యీ 3 రాగంబులు- వసంతరాగభార్యలు- ... ... *

సారంగరాగభార్యలు

శ్లో॥ సారంగపత్న్యోదేశాక్షీ గౌళశ్చేతికథ్యతే॥

టీ॥ దేశాక్షీ-గౌళ రీతిగౌళ- యీ 3 మూడు రాగంబులు-సారంగరాగభార్యలు- ... ... *

పంచమరాగభార్యలు-

శ్లో॥ దేశీలలితతోడీచత్రిరాగాః పంచమస్త్రియః॥

టీ॥ దేశీ- లలితా- తోడీ- యీ 3 మూడురాగంబులు-పంచమరాగభార్యలు- యీచొప్పున-యెనిమిదిపురుషరాగంబులకు- పైన చెప్పిన- ౨౪- రాగంబులు-క్రమంబుగా భార్యలుయని - దెలియవలయు-

యీపురుషరాగంబులజాతులు-

శ్లో॥ విప్రౌ భైరవభూపాళౌ క్షత్రౌ బంగాళమాళవౌ।
వైశ్యౌవసంతశ్శ్రీరాగౌ శూద్రౌ సారంగపంచమౌ॥

టీ॥ భైరవరాగము- భూపాళరాగము- యీరెండూ- బ్రహ్మజాతియు-బంగాళరాగము- మాళవరాగము - యీరెండూ క్షత్రియజాతి- వసంతరాగము-శ్రీరాగము యీరెండు-వైశ్యజాతి-సారంగరాగము-పంచమరాగము- యీరెండుశూద్రజాతి-యీచొప్పున దెలియవలయు- ... ... *

యీ రాగంబులవంశంబులు-

శ్లో॥ కిన్నరో యక్షకింపురుషౌ గాంధర్వాస్సిద్ధతుంబురూ।
దేవతానాగవంశేషు రాగాస్సంజాయ తేతతః॥

టీ॥ భైరవరాగము-కిన్నరవంశంబునందు - భూపాళరాగము-యక్షవంశంబునందు- బంగాళరాగము కింపురుష వంశంబునందు-మాళవరాగము-గాంధర్వవంశంబునందు- శ్రీరాగము-సిద్ధవంశంబునందు-వసంతరాగము- తుంబురువంశంబునందు - సారంగరాగము- దేవవంశంబునందు- పంచమరాగము- నాగవంశంబునందు - యీక్రమంబుగా- తొమ్మిది- రాగంబులు-బుట్టియుండును-

యీ రాగంబులయధిదేవతలు

శ్లో॥ శంభువిష్ణుశ్శారదాచలక్ష్మీ భాస్కరనారదాః।
గణేశస్తుంబురుర్దేవా రాగాణాంపరికీర్తితాః॥

టీ॥ భైరవరాగంబునకు- శంభువు-భూపాళరాగమునకు- విష్ణువు-బంగాళరాగంబునకు- శారదా - మాళవరాగంబునకు-లక్ష్మీ-శ్రీరాగంబునకు- భాస్కరుడు- వసంతరాగంబునకు- నారదుడు-సారంగరాగంబునకు-గణేశుడు- పంచమరాగంబునకు- తుంబురుడు- యీచొప్పున- యీ తొమ్మిది- రాగంబులకును-యధి దేవతలని తెలియవలయు ... ...

యీరాగంబులకుద్వీపంబులు

శ్లో॥ జంబూప్లక్షకుశక్రౌంచశాకశాల్మలిపుష్కరాః।
ద్వీపాశ్చనవఖండాశ్చరాగాణామితిహీరితాః

టీ॥ భైరవరాగమునకు-జంబూద్వీపంబు- భూపాళరాగమునకు- ప్లక్షద్వీపంబు- బంగాళరాగమునకు-కుశద్వీపంబు-మాళవరాగమునకు- క్రౌంచద్వీపంబు శ్రీరాగమునకు-శాకద్వీపంబు- వసంతరాగమునకు-శాల్మలిద్వీపంబు సారంగరాగమునకు- పుష్కరద్వీ

పంబు- పంచమరాగమునకు-నవఖండంబులు- యీచొప్పున- తొమ్మిదిరాగంబులుకు-ద్వీపంబులని తెలియవలయును- *

యీరాగంబులుకు నివాసదేశంబులు

శ్లో॥ పూర్వోత్తరాదక్షిణశ్చపాశ్చికాశ్మీరమధ్యమాః।
పూర్వదక్షిణసంమ్మిశ్రశ్చపశ్చిమోత్తరసంశ్రితః॥

టీ॥ భైరవరాగము-పూర్వదేశంబునందు- భూపాళరాగము-ఉత్తరదేశంబునందు- బంగాళరాగము- దక్షిణదేశంబునందు మాళవరాగము-పశ్చిమదేశంబునందు- శ్రీరాగము - కాశ్మీరదేశంబునందు-వసంతరాగము- మధ్యదేశంబునందు-సారంగరాగము- పూర్వదక్షిణదేశములయందు-పంచమరాగము-పశ్చిమోత్తరదేశంబులయందు- యీచొప్పున-భైరవాదిరాగంబులకు-యునికిగలిగియుండును-

యీరాగములకువృక్షములు-

శ్లో॥ ద్రాక్షాకంటకిఖర్జూరకపిత్థాశ్చూతదాడిమా।
నారికేళశ్చకదళీ- రాగాణాంఫలశాఖినః॥

టీ॥ భైరవరాగమునకు- ద్రాక్షాలతయు- భూపాళరాగమునకు- పనసవృక్షము- బంగాళరాగమునకు-కపిత్థవృక్షము- వసంతరాగమునకు- దాడిమవృక్షము - సారంగరాగమునకు - నారికేళవృక్షము- పంచమరాగమునకు- కదళీవృక్షము-యీచొప్పున- భైరవాదిరాగంబులకు- వృక్షములను తెలియవలయు- *

యీరాగములకువేదంబులు

శ్లో॥ ఋగ్వేదోభైరవీభూపాయజుర్బంగాళమాళవా।
సామోవసంతశ్రీరాగావథస్సారంగపంచమా॥

టీ॥ భైరవభూపాళరాగంబులకు-ఋగ్వేదము-బంగాళమాళవరాగంబులకు-యజుర్వేదము-వసంతశ్రీరాగములుకు-సామవేదము-సారంగపంచమరాగంబులకు-అథర్వణవేదము-యీచొప్పున- భైర

వాదిరాగంబులకు-స్వకీయవేదంబులని. దెలియవలయు-

యీరాగములకువర్ణంబులు

శ్లో॥ శ్వేతౌభైరవభూపాళౌ రక్తౌ శ్రీరాగపంచమౌ।
పీతేవసంతమాళవ్యౌ కృష్ణౌబంగాళసారగౌ॥

టీ॥ భైరవభూపాళరాగంబులకు- శ్వేతవర్ణంబు- శ్రీరాగ పంచమరాగములకు. రక్తవర్ణంబు-వసంతమాళవరాగములకు-పీతవర్ణంబు- బంగాళసారంగరాగములకు-కృష్ణవర్ణంబు - యీచొప్పునభైరవాదిరాగములకు-వర్ణంబులనుదెలియవలయు-

భైరవాదిరాగనక్షత్రంబులు

శ్లో॥ జలదోరోత్తరాభాద్రాఉత్తరారోహిణీమఖా।
మూలామైత్రంజన్మతారారాగాణాంచక్రమాత్స్మృతాః॥

టీ॥ భైరవరాగమునకు-శతభిషా-భూపాళరాగమునకు- హస్త-బంగాళరాగమునకు-ఉత్తరాభాద్ర - మాళవరాగమునకు-ఉత్తర- శ్రీరాగమునకు-రోహిణి- వసంతరాగమునకు-మఖ- సారంగరాగమునకు-మూలా, పంచమరాగమునకు - అనూరాధ- యీచొప్పున-భైరవాదిరాగంబులకు-జన్మనక్షత్రంబులుగలిగియుండును-

భైరవాదిరాగంబులకుజన్మరాసులు

శ్లో॥ కుంభకన్యామీనకన్యావృషభోమృగరాట్తథా।
ధనుఃకీటాభైరవాదిరాగాణాంజన్మరాశయః॥

టీ॥ భైరవరాగమునకు-కుంభరాశి - భూపాళరాగమునకు కన్యారాశి- బంగాళరాగమునకు మీనరాశి-మాళవరాగమునకు-కన్యారాశి-శ్రీరాగమునకు-వృషభరాశి-వసంతరాగమునకు-సింహరాశి-సారంగరాగమునకు-ధనూరాశి-పంచమరాగమునకువృశ్చికరాశి - యీచొప్పున - భైరవాదిరాగంబులకు- జన్మరాసులు - జెప్పబడియుండును- ... ...

భైరవాదిరాగంబులకు వారములు

శ్లో॥ రవీందుభౌమసౌమ్యాశ్చగురుశుక్రౌశనిస్తథా।
అంగారకశ్చక్రమశోరాగాణాంవాసరాస్మృతాః

టీ॥ భైరవీరాగమునకు-భానువారము- భూపాళరాగమునకు సోమవారము- బంగాళరాగమునకు-అంగారకవారము- మాళవరాగమునకు-బుధవారము- శ్రీరాగమునకు- గురువారము-వసంతరాగమునకు-శుక్రవారము- సారంగరాగమునకు-శనివారము-పంచమరాగమునకు- అంగారకవారము-యీచొప్పున భైరవాదిరాగంబులకుజన్మవారంబులనిదెలియవలయు-

యీరాగంబులకుజన్మలగ్నంబులు-

శ్లో॥ ధనుర్మీనశ్చకన్యాచవృషభస్సింహరాశికః
చాపవృశ్చికమీనాశ్చరాగాణాంలగ్నమీరితం॥

టీ॥ భైరవరాగమునకు-ధనుర్లగ్నము-భూపాళరాగమునకు-మీనలగ్నము- బంగాళరాగమునకు-కన్యాలగ్నము - మాళవరాగమునకు- వృషభలగ్నము- శ్రీరాగమునకు-సింహలగ్నము- వసంతరాగమునకు-ధనుర్లగ్నము। సారంగరాగమునకు - వృశ్చికలగ్నము- పంచమరాగమునకు-మీనలగ్నము- యీచొప్పున-భైరవాదిరాగంబులకు-జన్మలగ్నంబులనిదెలియవలయు-

యీరాగములకుముఖంబులు

శ్లో॥ ద్విచతుష్కంత్రియంచైవద్విత్రయంచచతుస్తథా-
చతుర్ద్వయంచప్రోక్తానిరాగాణామాననాన్యథ॥

టీ॥ భైరవరాగమునకు రెండుముఖంబులు - భూపాళరాగమునకు- ౪ ముఖంబులు- బంగాళరాగమునకు- 3 మూడు ముఖంబులు-మాళవరాగమునకు ౨ రెండుముఖంబులు- శ్రీరాగమునకు- ౪- ముఖంబులు- వసంతరాగమునకు ౪ ముఖంబులు- సారంగరా

గమునకు-౪ ముఖంబులు- పంచమరాగమునకు- ౨ రెండు ముఖంబులు-యీచొప్పున - భైరవాది రాగములకు- ముఖంబులుగలిగియుండును- ... ...

యీ రాగంబులకు నేత్రంబులు

శ్లో॥ చతురష్టౌచషట్చైవచతుష్షచతుసంజ్ఞకాః।
అష్టావష్టౌచతుశ్చాపిరాగాణాం నేత్రమీరితం॥

టీ॥ భైరవరాగంబునకు-౪ నేత్రంబులు- భూపాళరాగమునకు-౮ నేత్రంబులు- బంగాళరాగంబునకు - ౬ - యారు నేత్రంబులు- మాళవరాగంబునకు ౪ నేత్రంబులు- శ్రీరాగంబునకు-౬యారు నేత్రంబులు - వసంతరాగంబునకు-౮ - యెనిమిది నేత్రంబులు- సారంగరాగమునకు- ౮ యెనిమిది-నేత్రంబులు- పంచమరాగమునకు-౪ నేత్రంబులు-యీచొప్పున-భైరవాదిరాగంబులకు-నేత్రంబులుయుండునని తెలియవలయు-

యీ రాగంబులకు బాహువులు

శ్లో॥ రాగాణాం నేత్రసంఖ్యైవ బాహునాంచప్రకీర్తితా।

టీ॥ భైరవాదిఅష్టరాగంబులకు- పూర్వోక్తంబైన-నేత్రసంఖ్యలే బాహువులయొక్క సంఖ్యలునుక్రమముగా-తెలియవలయు- యదియట్లనిన - భైరవరాగంబునకు ౪ బాహువులు-భూపాళరాగమునకు-౮ యెనిమిదిబాహువులు-బంగాళరాగమునకు-౬ యారు బాహువులు-మాళవరాగంబునకు- ౪-బాహువులు- శ్రీరాగంబునకు-౬-యారుబాహువులు-వసంతరాగంబునకు-౮-యెనిమిదిబాహువులు-సారంగరాగంబునకు- ౮- యెనిమిదిబాహువులు- పంచమరాగంబులకు ౪ బాహువులు- యీచొప్పున యీభైరవాది రాగంబులకు- బాహువులు-యుండునని-తెలియవలయు-

యీరాగంబులకువస్త్రంబులు

శ్లో॥ శ్వేతవస్త్రంరక్తనీలిహారిద్రాపీతవస్త్రకం।
చిత్రకర్బురకాశేయంరాగాణాంవస్త్రమీరితం॥

టీ॥ భైరవరాగంబునకు- శ్వేతవస్త్రము- భూపాళరాగంబునకు- రక్తవస్త్రము-బంగాళరాగంబునకు- నీలవస్త్రము- మాళవరాగంబునకు- హారిద్రావస్త్రము- శ్రీరాగంబునకుపీతవస్త్రము-వసంతరాగంబునకు-చిత్రవస్త్రము- సారంగరాగమునకు-కర్బురవస్త్రము- పంచమరాగంబునకు- పట్టువస్త్రము- యీచొప్పున-యీభైరవాదిరాగంబులకు-వస్త్రంబులుగలిగియుండును

యీరాగంబులకులేపనంబులు

శ్లో॥ కర్పూరంరోచనంగంధంకస్తూర్యగరుకుంకుమం॥
కదంబశ్చసుగంధశ్చరాగాణాం లేపనంభవేత్॥

టీ॥ భైరవరాగంబునకు పచ్చకర్పూరలేపనము - భూపాళరాగంబునకు గోరోచనలేపనము - బంగాళరాగమునకు- శ్రీగంధలేపనము-మాళవరాగంబునకు-కస్తూరిలేపనము-శ్రీరాగంబునకు-అగరులేపనము- వసంతరాగంబునకు- కుంకుమలేపనము-సారంగరాగమునకు - కదంబలేపనము పంచమరాగమునకు - పరిమళద్రవ్యలేపనము- యీచొప్పున-యీరాగంబులకు-లేపనంబులుగలిగియుండును- ... ...

యీరాగంబులకు-ఆభరణంబులు-

శ్లో॥ వజ్రముక్తాఫలేనీలమాణిక్యంపుష్యరాగకం।
గోమేధికశ్చవైడూర్యంపద్మరాగశ్చభూషణం॥

టీ॥ భైరవరాగంబునకు-వజ్రము - భూపాళరాగమునకు-ముక్తాఫలము- బంగాళరాగమునకు- నీలము - మాళవరాగమునకు-మాణిక్యము-శ్రీరాగమునకు- పుష్యరాగము - వసంతరాగమున

కు-గోమేధికము-సారంగ రాగమునకు వైడూర్యము- పంచమ రాగమునకు-పద్మరాగము- యీచొప్పున భైరవాది రాగంబుల కు ఆభరణంబులని తెలియవలయు- ... ... *

యీ రాగంబులకు పుష్పంబులు-

శ్లో॥ మల్లికాజాతివకుళ చంపకం కేతకీ తథా।
కుందం ద్రోణం పారిజాతం రాగాణాం కుసుమం భవేత్॥

టీ॥ భైరవ రాగంబునకు మల్లికాపుష్పము- భూపాళ రాగంబునకు-జాతిపుష్పము-బంగాళ రాగమునకు-పగడపుష్పము - మాళవ రాగంబునకు- చంపకపుష్పము-శ్రీరాగమునకు-కేతకీపుష్పము-వసంత రాగమునకు- కుందమల్లికాపుష్పము - సారంగరాగమునకు-ద్రోణపుష్పము- పంచమ రాగంబునకు- పారిజాతపుష్పము- యీచొప్పున - భైరవాది రాగంబులకు- పుష్పంబు గలిగియుండును-

యీ రాగములకు భోజనంబులు-

శ్లో॥ మోదకం భక్ష్య శుద్ధాన్నం దధ్యన్నం పాయసం ఫలం।
చిత్రాన్నం చ పయోన్నం చ రాగాణాం భోజనం స్మృతం॥

టీ॥ భైరవాది రాగమునకు - మోదకంబులు- భూపాళ రాగమునకు-భక్ష్యము-బంగాళ రాగమునకు-శుద్ధాన్నము- మాళవ రాగమునకు-దధ్యన్నము- శ్రీరాగమునకు- పాయసంబు- వసంత రాగంబునకు-ఫలము- సారంగ రాగమునకు- చిత్రాన్నము- పంచమ రాగంబునకు- క్షీరాన్నము। యీచొప్పున- భైరవాది రాగంబులకు-భోజనంబులు గలిగియుండును-

యీ రాగములకు వాహనంబులు

శ్లో॥ బర్హీ హంసశ్చారికా చ భేరుండః కోకిలశ్శుకః।
చక్రవాక చకోరౌ చ రాగాణాం వాహనం తథా॥

టీ॥ భైరవ రాగమునకు మయూరము- భూపాళ రాగమునకు-

హంస- బంగాళ రాగమునకు- గోరవంక-మాళవ రాగమునకు- భేరుండము- శ్రీరాగమునకు- కోకిల- వసంత రాగమునకు-చిలక-సారంగ రాగమునకు- చక్రవాకంబు- పంచమ రాగమునకు - చకోరంబు - యీచొప్పున - భైరవాది రాగంబులకు - వాహనంబు- గలిగియుండును. .... *

యీ రాగములకు ఆయుధములు-

శ్లో॥ గదా ఖడ్గశ్చ శాలా కుంత శర చాప హలాయుధం। పరశు భిండివాలశ్చ రాగాణామాయుధాస్స్మృతా॥

టీ॥ భైరవ రాగంబునకు - గదాయుధంబు- భూపాళ రాగంబునకు- ఖడ్గాయుధంబు- బంగాళ రాగంబునకు- శాలాయుధము- మాళవ రాగమునకు- కుంతాయుధము- శ్రీరాగమునకు- ధనుర్బాణంబులు- వసంత రాగమునకు- హలాయుధము- సారంగ రాగమునకు- పరశ్వాయుధము- పంచమ రాగమునకు - భిండివాలాయుధము - యీచొప్పున - భైరవాది రాగంబులకు - ఆయుధంబులు గలిగియుండును. ... ... *

యీ రాగంబులకు రసంబులు.

శ్లో॥ కరుణో వీరశృంగారౌ భీభత్సశ్చ భయాద్భుతే। హా
స్య శాంతరసాశ్చైవ రాగాణాం రస ఈరితః॥

టీ॥ భైరవ రాగమునకు- కరుణారసంబు - భూపాళ రాగమునకు- వీరరసంబు - బంగాళ రాగమునకు శృంగారరసంబు- మాళవ రాగమునకు- భీభత్సరసంబు- శ్రీరాగమునకు- భయానకరసంబు - వసంత రాగమునకు- అద్భుతరసంబు - సారంగ రాగమునకు- హాస్యరసంబు- పంచమ రాగమునకు- శాంతరసంబు- యీచొప్పున- భైరవాది రాగంబులకు - క్రమముగా- రసము గలిగియుండును.

యీరాగంబులకుఋషులు,

శ్లో॥ కశ్యపోత్రిర్భరద్వాజో విశ్వామిత్రోథగౌతమః । జ
మదగ్నిర్వసిష్ఠశ్చపులస్త్యఋషయస్తథా॥

టీ॥ భైరవరాగమునకు - కశ్యపఋషియు - భూపాళరాగమునకు - అత్రిఋషియు - బంగాళరాగమునకు - భరద్వాజఋషియు - మాళవరాగమునకు - విశ్వామిత్ర ఋషియు - శ్రీరాగమునకు - గౌతమఋషియు - వసంతరాగమునకు - జమదగ్నిఋషియు - సారంగరాగమునకు - వసిష్ఠఋషియు - పంచమరాగమునకు - పులస్త్యఋషియు - యీచొప్పున - భైరవాదిరాగంబులకు క్రమముగా ఋషులుగలిగియుండును. ... ... *

భైరవిరాగస్వరూపలక్షణమ్.

టీ॥ భైరవిరాగమునకు - బ్రహ్మజాతి - కిన్నరవంశము - శంభుయధిదేవతా - జంబూద్వీపము - పూర్వదేశము - ద్రాక్షలతా - ఋగ్వేదము - శుభ్రవర్ణము - భానువారము - శతభిషానక్షత్రము - కుంభరాశి - ముఖంబులు ౨ - నేత్రములు ౪ - పాదములు ౪ - శుభ్రవస్త్రము - పచ్చకర్పూరలేపనము - వజ్రాభరణము - మల్లికాపుష్పము - మోదుకాహారము - మయూరవాహనము - గదాయుధము - కరుణారసము - కశ్యపఋషి - దేవక్రియా - మేఘరంజీ - కురంజీ - ఈ ౩ మూడు రాగంబులు భార్యలు - వీట్లతోడ క్రీడించుచుండును -

యీభైరవిసంపూర్ణరాగము - ... ... *

ఆరోహణస్వరంబులు -	అవరోహణస్వరంబులు -
సరిగమపధనిస	సధపమగరిగస

యీరాగస్త్రీనామంబులు - ఆరోహణస్వరంబులు - అవరోహణం

దేవక్రియా	సగరిగపధనిధస -	సనిధపమగరిగస -

మేఘరంజని	సరిమపధనిస -	సధపమగరిస -
కురంజీ	సగరిగమపధ -	సమగరిసనిస -

భూపాళరాగస్వరూపలక్షణమ్

టీ॥ భూపాళరాగమునకు - బ్రహ్మజాతి - యక్షవంశము - విష్ణుయధిదేవతా - ప్లక్షద్వీపము - ఉత్తరదేశము - కంటకీవృక్షము - ఋగ్వేదము - శుభ్రవర్ణము - సోమవారము - ఉత్తరాభాద్రానక్షత్రము - మీనరాశి - ౪ ముఖంబులు - ౮ నేత్రంబులు - ౮ బాహువులు - ౮ పాదములు - రక్తవస్త్రము - గోరోచనలేపనము - మౌక్తికాభరణము - జాతీపుష్పము - భక్ష్యాహారము - హంసవాహనము - ఖడ్గాయుధము - వీరరసము - అత్రిఋషియు - వేళావళీ - మలహారీ - భౌళీ - యీ ౩ రాగంబులు - భార్యలు - వీట్లతోడ క్రీడించుచుండును.

యీభూపాళరాగము ఔడవము -

భూపాళరాగముపురుషుండు -	ఆరోహణము -	అవరోహణము -
భూపాళరాగమునకుస్వరంబులు -	సరిగపధస -	సధపగరిస -

యీరాగభార్యలు - వేళావళీ - మలహారి - భౌళీ

వేళావళీరాగమునకు -	సరిగమపధస -	సనిధపమగరిస -
మలహారీరాగమునకు -	సరిగమపధస	సధపమగరిస -
భౌళీరాగమునకు -	సరిగపధస -	సనిధపగరిస -

బంగాళారాగస్వరూపలక్షణమ్

బంగాళారాగమునకుక్షత్రియజాతి - కింపురుషవంశము - శారదాధిదేవతా - కుశద్వీపము - దక్షిణదేశము - ఖర్జూరవృక్షము - యజుర్వేదము - నీలవర్ణము - అంగారకవారము - ఉత్తరాభాద్రనక్షత్రము - మీనరాశి - ముఖంబులు - ౩ నేత్రంబులు - ౬ బాహువులు ౬ - పాదంబులు - ౬ - నీలవస్త్రము - శ్వేతగంధలేపనము - నీలాభర

ణము- పగడపుష్పము - శుద్ధాన్నభోజనము - శారికావాహన
ము- శార్ఙాయుధము- శృంగారరసము- భరద్వాజఋషి- కన్న
డగౌళ - ధన్యాశి- ఛాయా-యీ 3 మూడు రాగంబులు-భార్యలు-
వీట్లతో డక్రీడిసూ వుందును- యీబంగాళ రాగము-సంపూర్ణ రాగ
ము- బంగాళ రాగముపురుషుండు-ఆరోహణము- అవరోహణము
బంగాళ రాగమునకుస్వరంబులు- సరిగమపధనిస-సనిధపమగరిస-
యీరాగమునకుభార్యలు- కన్నడగౌళ-ధన్యాశి- ఛాయా-
కన్నడగౌళ రాగమునకుస్వరంబులు- సరిగమపనిస-సనిధపమగస-
ధన్యాశి రాగమునకుస్వరంబులు- సగమపనిస- సనిధపమగరిస
ఛాయా రాగమునకుస్వరంబులు- సరిగమపధనిస- సనిధపమగరిస-

మాళవరాగస్వరూపలక్షణమ్-

మాళవీ రాగమునకు-క్షత్రియజాతి- గంధర్వవంశము- లక్ష్మీయ
ధిదేవతా- క్రౌంచద్వీపము- పశ్చిమదేశము- కపిత్థవృక్షము-యజు
ర్వేదము- పీతవర్ణము- బుధవారము - వుత్తరానక్షత్రము కన్యా
రాశియు- ముఖములు-౨ నేత్రంబులు ౪- బాహువులు.౪- పాద
ములు- ౪ హరిద్రావస్త్రము- కస్తూరీలేపనము-మాణిక్యాభరణ
ము- చంపకపుష్పము - దధ్యన్నభోజనము- భేరుండవాహనము
కుంతాయుధము- భీభత్సరసము- విశ్వామిత్రఋషి- గుండక్రియా
గుజ్జరీ-పున్నాగ- యీ 3 -మూడు రాగంబులు భార్యలు- వీట్లతో
డక్రీడిసూయుండును- యీమాళవీరాగము- సంపూర్ణరాగము-
మాళవ రాగమునకుపురుషుండు ఆరోహణము అవరోహణము-
మాళవరాగమునకుస్వరంబులు సరిగమపనిమపధనిస- సనిధపమగరిసా-
యీరాగమునకుభార్యలు- గుండక్రియా- గుజరీ- గౌడపున్నాగ

గుండక్రియారాగమునకుస్వరంబులు సరిగరిమపధనిస- సనిధపమగరిగస
ఘూర్జరీ రాగమునకుస్వరంబులు - సరిగమపధస - సధపమగరిస
గౌడపున్నాగరాగమునకు-స్వరంబులు- మగధసని- గపధసని-

శ్రీరాగస్వరూపలక్షణమ్

శ్రీ రాగమునకు- వైశ్యజాతి- సిద్ధవంశము - భాస్కరుండధిదే
వతా-శాకద్వీపము-కాశ్మీరదేశము - తీయమామిడివృక్షము-సామ
వేదము- రక్తవర్ణము-రోహిణీనక్షత్రము- వృషభరాశియు- గు
రువారము- సింహలగ్నము- ౪-ముఖంబులు - ౬ యారునేత్రంబు
లు- ౬యారుబాహువులు-పీతవస్త్రము-అగరులేపనము-పుష్యరా
గాభరణము- కేతకీపుష్పము - పాయసభోజనము - కోకిలవా
హనము- ధనుర్బాణంబులుయాయుధము- భయానకరసము- గౌ
తమరుషియు- *

యీశ్రీరాగము-

ఆరోహణస్వరములు-	అవరోహణస్వరములు-
సరిమపనిస	సనిపధనిపమమరిగరిస-

శ్రీరాగభార్యలు-

హిందోళీ-	సమగమధనిస-	సనిధమగస
భల్లాతి-	సరిగమపధనిస-	సనిపమరిగమరిస
ఆహరి	సమగమపధనిస-	సనిధపమగరిస-

వసంతరాగలక్షణమ్

టీ: వసంత రాగమునకు-వైశ్యజాతి- నారదుడధిదేవత- శాల్మల
ద్వీపము-మధ్యదేశము-దాడిమీవృక్షము-సామవేదము-పీతవర్ణము
మఖానక్షత్రము - సింహరాశి- శుక్రవారము- ధనుర్లగ్నము-

౪- ముఖంబులు- ౮- నేత్రంబులు ౮ బాహువులు చిత్రవస్త్రము- కుంకుమలేపనము- గోమేధికాభరణము- కుందపుష్పము- ఫలముల హారము- చిలుక వాహనము- హలాయుధము- అద్భుతరసము- జమదగ్నిరుషియు-

వసంతరాగము పురుషుడు-

యీరాగస్వరంబులు-	ఆరోహణము-	అవరోహణము-
యీరాగమునకు భార్యలు	సగమధనిస-	సనిధమగస-
రామక్రియ-	సరిగమపమధనిస-	సనిధపమగమస-
వరాళి-	సరిగమపధనిస-	సనిధపమగరిస-
మంగళకౌశిక-	సరిగమసమగమపమగమ-	సనిధపమగరిస-

సారంగరాగస్వరూపలక్షణమ్.

టీ॥ సారంగరాగమునకు శూద్రజాతి- దేవవంశము- గణేశుండు యధిదేవతా- పుష్కరద్వీపము పూర్వదక్షిణదేశము నారికేళవృక్షము యధర్వణవేదము- నీలవర్ణము- మూలానక్షత్రము- శనివారము ధనూరాశి ముఖంబులు ౪- నేత్రంబులు- ౮- బాహువులు- ౮- పాదంబులు- ౮- కర్బురవస్త్రము- కదంబలేపనము- వైడూర్యాభరణము- ద్రోణపుష్పము- చిత్రాన్నాహారము- చక్రవాకవాహనము- పరశు యాయుధము- హాస్యరసము- వసిష్ఠఋషి- దేశాక్షి- గౌళ- రీతిగౌళ- యీ 3 మూడు రాగంబులు భార్యలు- వీట్లతో డక్రీడిస్తూయుండును- యీ సారంగరాగము సంపూర్ణరాగము-

సారంగరాగము పురుషుండు- ఆరోహణమ్- అవరోహణమ్-
సారంగరాగమునకు స్వరంబులు- సరిగమపధనిస సధపమరిగమరిస
యీరాగమునకు భార్యలు- దేశాక్షి- గౌళ- రీతిగౌళ-
దేశాక్షిరాగమునకు స్వరంబులు- సరిమపధనిస- సనిధపమగరిస-

గౌళరాగమునకు స్వరంబులు- సరిమపనిస- సనిపమగమరిగమరిస
రీతిగౌళరాగమునకు స్వరంబులు- సగరిగమనిధనిస - సనిధమగమప
[మగరిస

పంచమరాగస్వరూపలక్షణమ్.

టీ॥ పంచమరాగమునకు- శూద్రజాతి- నాగవంశము- తుంబురుడు అధిదేవతా- నవఖండద్వీపము- పశ్చిమోత్తరదేశంబులు- కదళీవృక్షము- యధర్వణవేదము- రక్తవర్ణము- కుజవారము- అనూరాధానక్షత్రము- వృశ్చికరాశి- ముఖంబులు- ౨- నేత్రంబులు ౪- బాహువులు- ౪- పాదంబులు- ౪- పట్టువస్త్రము- సుగంధద్రవ్యలేపనము- పద్మరాగాభరణము- పారిజాతపుష్పము- క్షీరాన్నాహారము- చకోరంబు వాహనము భిండివాలాయుధము- శాంతరసము- పౌలస్త్యఋషి- దేశీ- లలితా- తోడీ- యీ 3 మూడు రాగంబులు భార్యలు- వీట్లతో క్రీడిస్తూయుండును- యీ పంచమరాగంబు- సంపూర్ణరాగము, ... *

పంచమరాగము పురుషుండు-	ఆరోహణమ్-	అవరోహణమ్
పంచమరాగస్వరంబులు—	సరిధధపనిసా—	సనిధపమగరిస-
యీరాగమునకు భార్యలు—	దేశీ—లలితా—	తోడీ—
దేశీరాగమునకు స్వరంబులు—	సరిమపనిసా—	సనిధపమగరిస-
లలితారాగమునకు స్వరంబులు—	సమగధనిస—	సనిధమగరిస—
తోడీరాగమునకు స్వరంబులులు—	సరిగమధనిస—	సనిధమగరిస—

యీ 3౨ ముప్పదిరెండు రాగంబులకు శుద్ధరాగంబులు యనే సంజ్ఞలుగలిగియుండును. ... ... *

అథ షాడవ ఔడవ సంపూర్ణ మిశ్రరాగాలిఖ్యంతే.

రాగముల నామంబులు-	ఆరోహణం.	అవరోహణం

౧ జయంతశ్రీరాగము-	సగమధనిస-	సనిధపమగస
౩ నటనారాయణీ-	సరిమపధస-	సధపమగరిస
౪ సామరాగము-	సరిమపధస-	సధపమగరిస-
౫ లతాపరాగము-		
౬ చంద్రకాంత-	సరిగమపధనిస-	సనిధపమగరిస-
౭ పాడీరాగము-	సరిమపనిస-	సనిధపమపమగరిస
౮ నాటరాగము-	సరిగమపధనిసనిస	సనిపమరిస-
౯ కేదారగౌళ-	సరిమపనిస-	సనిధపమగరిస-
౧౦ మధ్యమావతి-	సరిమపనిస-	సనిపమరిస-
౧౧ మణిరంగు-	సరిమపనిస-	సనిపమగరిస-
౧౨ శుద్ధసావేరి-	సరిమపధస-	సధపమగరిస-
౧౩ మోహన-	సరిగపధస-	సధపగరిస-
౧౪ హిందోళి-	సమగమధనిస-	సనిధమగస-
౧౫ దీపకం-	సగమపధపస-	సనిధనిపగప మగరిస-
౧౬ ఆభోగి-	సరిగమధస-	సధమగరిస-
౧౭ శుద్ధధన్యాశి-	సగమపనిస-	సనిపమగస-
౧౮ దేవగాంధారి-	సరిమపధసనిస-	సనిధపమగరి సరిగరిస-
౧౯ పూర్వి-	సరిగమపధనిపస-	సనిధపమగరిస-
౨౦ సైంధవీ-	నిధనిసరిగమపధనిస-	సనిధపమగరిస నిధనిస-
౨౧ ఆనందభైరవి-	సగరిగమపస-	సనిధపమగరిస-
౨౨ గోపికావసంత-	సమపనిధనిధస-	సనిధపమగస-

౨౩ ఘంటారవం-	సనిసగరిగమపనిస-	సనిధపమగరిస-
౨౪ ఆహేరి-	సగమపనిస-	సనిధపమగరిస-
౨౫ బలహంస-	సరిమపధస-	సనిధపమరిమగస
౨౬ నాగగాంధారి-	సరిగరిమపధనిస-	సనిధపమగరిగస-
౨౭ కాంభోజి-	సరిగమపధస-	సనిధపమగరిస-
౨౮ ప్రతిమాళవి-	సరిగమపనిమపధనిస-	సనిధనిపమగమరిస-
౨౯ కన్నడ-	సగమధనిస-	సధపమగమరిస
౩౦ సామంత-	సరిగమపధస-	సనిధపమగరిస-
౩౧ ఆరభీ-	సరిమపధస-	సనిధపమగరిస
౩౨ శంకరాభరణమ్-	సరిగమపధనిస-	సధపమగరిస-
౩౩ నీలాంబరీ-	సరిగమసగమపనిస-	సనిపధనిపమధ మరిగరిమగస-
౩౪ నాగధ్వని-	సగరిగమగమపధని ధపనిధనిపధనిస-	సనిధనిధపమధ పమరిగమగరిగస
౩౫ నాయణీ-	సరిమపధప-	సనిధపమరిస-
౩౬ సరస్వతీమనోహరి-	సరిగమధస-	సధనిపమగరిస
౩౭ మాహూరి-	సరిగమని-	ధపమగరిస-
౩౮ భిన్నపంచమం-	సగమపధనిస-	సనిధపమగరిస
౩౯ శుద్ధవసంత-	సరిమమపధనిస-	సనిధమధమగస
౪౦ దేశాక్షి-	సరిగమపధస-	సనిధపమరిస-
౪౧ బిలహరి-	సరిగమపధస-	సనిధపమగరిస-
౪౨ ఫలమంజరి-	సగమధస-	సనిధపమగమరిస
౪౩ కల్యాణి-	సరిగమపధనిస-	సనిధపమగాపరిస
౪౪ పూర్వికల్యాణి-	సరిగమపధనిధస-	సనిధపమరిస-

౪౫	ముఖారి-	సరిమపనిధస-	సనిధపమగరిస-
౪౬	గుమ్మకాంభోజి-	సరిగపధస-	సనిధపమగరిస
౪౭	సింధురామక్రియ-	సరిమపధనిధస-	సనిపమరిగరిస-
౪౮	శంకరకోశిక-	సరిగమసమగమపమగమ-	సనిధపమగరిస-
౪౯	సింధు-	సగరిమపధనిస-	సధపమగరిగస-
౫౦	సీమంతిని-	సరిగమపధనిస-	సపమగరిసరిస-
౫౧	నాగవరాళి-	నిసరిగమపధ-	పమగరిసనిస-
౫౨	పున్నాగవరాళి-	నిసరిగమపధని-	ధపమగరిసని-
౫౩	నామవరాళి-	సరిగమపధస-	సనిధనిపమగరిస-
౫౪	శంతువరాళి-	సరిగమపధనిస-	సనిధపమధమరిస
౫౫	శుద్ధక్రియ-	సరిమపధపనిస-	సనిధపమరిగమరిస
౫౬	వేగవాహిని-	సరిగమపధనిధస-	సనిధమగరిగరిస-
౫౭	నవరోజు-	పధనిసరిగమపప-	మగరిసనిధపప-
౫౮	వసంతవరాళి-	సరిమపధని-	నిధపగరిస-
౫౯	శోకవరాళి-	సరిమగమపమధరిగమపధనిధస-	సనిధపమగరిస-
౬౦	జయంతసేన-	సగమపధస-	సనిధమగస-
౬౧	యదుకులకాంభోజి-	సరిమపధస-	సనిధపమగరిస-
౬౨	హెజ్జుజీ-	సరిగరిమగమపనిధస-	సనిధపమరిస-
౬౩	హుసేని	సగరిగమపనిధనిస-	సనిధపమగరిస-
౬౪	సింహారవం-	సరిమపనిస-	సనిపమరిగరిస-

అలంకారప్రకరణమ్

శ్లో॥ అలంకారయుతో రాగో మూర్ఛనాజాతివర్ణకైః॥
స్వరైశ్శుద్ధైశ్చవికృతైః షాడవౌడవభూషితైః॥
నానాచిత్రకళాయోగసోలంకారోభిధీయతే।

యథాలోకమనుష్యాణాంకిరీటకటకాదయః॥
తథైవస్సర్వరాగాణామలంకారోవిభూషణమ్॥

టీ॥ యేయావరాగంబు ఆరోహణావరోహణక్రమంబుగ- జాతివర్ణంబులచే- శుద్ధప్రకృతివికృతంబులచేత - నానాచిత్రకళాయోగమునందు- షాడవౌడవభూషితంబైనది - అలంకారంబనబడును- దీనికియుదాహరణం- లోకమునందు- మానవులకు- కిరీటకటకాదులు- యేచొప్పున అలంకారంబైయుండునో - యాచొప్పన-స్వరరాగంబులకు-అలంకారంబుభూషణంబుగాయుండును-

అలంకారభేదాః

శ్లో॥ తాళమంద్రఃప్రసన్నాఖ్యః మంద్రతారప్రసన్నకః॥
ఆవర్తకస్సంవిధానం విధృతో వ్యవలోపకః॥
ఢిల్లాసితశ్చేతి తేషాంలక్షణంకథ్యతేక్రమాత్॥

టీ॥ తాళమంద్రప్రసన్నంబనియు-మంద్రతారప్రసన్నంబనియు- ఆవర్తకంబనియును- సవిధానంబనియును విధృతంబనియును- వ్యవలోపకంబనియును ఢిల్లాసితంబనియును- యీచొప్పన అలంకారంబులు ౭ ప్రకారంబులుగాయుండును- ... ※

తాళమంద్రప్రసన్నాలంకారలక్షణమ్-

శ్లో॥ క్రమాత్సప్తస్వరాస్తాళః షడ్జమంద్రంపునర్వ్రజేత్।
తాళమంద్రప్రసన్నాఖ్యోలంకారఃపరికీర్తితః॥

టీ॥ క్రమంబున సప్తస్వరంబులు- తాళము-షడ్జాదిగా - మధ్యమపర్యంతం- పిమ్మారు జెప్పంబడినది- తాళమంద్రప్రసన్నాలంకారంబనబడును - దీనికీయుదాహరణము - సరిగమగరి - సరిగరి- సరిగమ- రిగమపమగ- రిగమగ- రిగమప- గమపధపమ- గమపమ- గమపధ- మపధనిధప- మపధప-మపధని పధనిసనిధ- పధని

ధ- పధసస- సనిధపధని- సనిధని- ససిధప- నిధపమపధ- నిధపధ నిధపమ- ధపమగమప - ధపమప - ధపమగ - పమగరిగమ- పమ గమపమగరి- మగరిసరిగ- మగరిగ-మగరిస- ...

మంద్రతాళప్రసన్నాలంకారలక్షణమ్-

శ్లో॥ మంద్రః ప్రసన్నముచ్చార్య తాళస్తస్యాష్టమం వ్రజేత్ ॥
తథైవారోహ మేన్మంద్రపర్యంతం తాళ క్రమాత్స్వరాన్ ॥
మంద్రతాళప్రసన్నాఖ్యాలంకారోయం నిరూపితః॥

టీ॥ మంద్రము ప్రసనంబుగా బలికి- ఆ మంద్రమునకు- యెనిమిది- యక్షరంబుల జేత- తాళంబును- బొందించి- క్రమంబుగా- స్వరంబులును- మంద్రపర్యంతంబు ఆరోహణావరోహణంబును బొందించినది- మంద్రతాళప్రసన్నాలంకారంబనబడును- యుదాహరణం-

ఆ సరిగరి-సరి-సరిగమ- రిగమగ- రిగ - రిగమప- గమపమ- గమ- గమపధ- మపధప- మప- మపధని- పధనిధ- పధ- పధనిస సనిధని- సని- సనిధప- నిధపధ- నిధ- నిధపమ- ధపమప- ధప- ధపమగ- పమగమ- పమ- పమగరి- మగరిగ- మగ- మగరిస-

ఆవర్తకాలంకారలక్షణమ్-

శ్లో॥ మూలస్వరద్వయం ద్వౌద్వౌ వారముక్త్వా పునః పునః।
మంద్రద్వయం ద్వితీయం చ ప్రసన్నః ప్రథమస్స్వరః ॥
గీయ్యతే చేత్కలా సైకాకళాతద్వత్కలాసకృత్ ।
పూర్వకైకకవియోగేనభవేదావర్తకోమతః

టీ॥ మూలస్వరద్వయమును- రెట్టింపబలికి- నంతరమందు- మంద్రద్వయమును- బలికి- పూర్వంచెప్పిన వగకళను విడిచి - యారు యక్షరంబులకు సమునుగునట్లు - ఏకకళాసహితంబుగా - బాడుట యావర్తకాలంకారంబనబడును- యుదాహరణము-

సరి - సరిగమ -రిగ-రిగమప-గమ- గమపధ - మప- మపధని- పధ - పధనిస -సని- సనిధప- నిధ - నిధపమ - ధప - ధపమగ- పమ-పమగరి- మగ- మగరిస-

సంవిధానాలంకారలక్షణమ్-

శ్లో॥ ఆవర్తకకళాయాంతు విహాయాంత్యం స్వరద్వయమ్।
ప్రోద్యతే సా కళా చైకా తారాషట్సంప్రదానకే॥

టీ॥ వగ ఆవర్తకకళయందు - అంత్యస్వరద్వయంబును విడిచి- సంప్రదాయస్వరములయందు- వగస్వరంబును గూర్చిగాని- బలుకబడినది - సంవిధానాలంకారంబనబడును. *

దీనికియుదాహరణము.

సరిగసరిసరి - గ - మా - రిగమరిగరిగ - మ - పా - గమపగమగమ - ప - ధా - మపధమపమప - ధ - నీ - పధనిపధపధ - ని - సా - సనిధసనిసని - ధ - పా - నిధపనిధనిధ - ప - మా - ధపమధపధప - మ - గా - పమగపమపమ - గ - రీ - మగరిమగమగ - రి - సా -

విధృతాలంకారలక్షణమ్-

శ్లో॥ స్వరత్రయం సముచ్చార్య తత్రత్యక్త్వా ద్వితీయ్యకమ్।
స్వరత్రయాద్విరుక్తం చ తథా సైకకళామతా ॥ ఏవ
మాద్యాద్యవిరహాత్పంచస్యుర్విధృతేకళాః॥

టీ॥ స్వరత్రయమును- బలికి- యాయావర్తమందు- ద్వితీయస్వరంబు విడిచి- స్వరత్రయమును- రెట్టింపు జేసి - అట్లనే - క్రమంబుగా- యొకయొక స్వరంబును- జేర్చి- యీరీతున - ఆదియందు- యొకయొక- స్వరంబును- విడిచి- యుచ్చరించితే- విధృతాలంకారంబనబడును- దీనికియుదాహరణము.

సరిగ-సరిగమ-రిగమ-రిగమప-గమప-గమపధ- మపధ- మపధ
ని-పధనిపధనిస- సనిధ-సనిధప- నిధప-నిధపమ-ధపమ-ధపమగ-ప
మగ- పమగరి- మగరి- మగరిస- ... *

వ్యవలోలపాలంకారలక్షణమ్.

శ్లో॥ క్రమాత్స్వరద్వయం వారద్వయముచ్చార్యసాతతః।
స్వరద్వయంక్రమేణైవగీయ్యతేచేతకాతథా॥
తథావిధాఃకళాఃపంచ పూర్వవత్పూర్వహీనతః।
వ్యవలోపాహ్వయోనామాలంకారఃపరికీర్తితాః॥

టీ॥ క్రమంబుగ-స్వరద్వయమును- ద్విరావతిగాబలికి-పిమ్మ
టఆయక్షరద్వయరూపంబైనయొకయొకకళను-దీసుకొని పూర్వం
బొప్పన- యొకయొకకళనువిడిచి- గానము - జేసితే - వ్యవలోప
కాలంకారంబనబడును. - దీనికియుదాహరణము.

సరిగా- సారిగా- మా- మా- రిగామా- రీగమా-పా- పా-
గమపాగామపా - ధా-ధా- మపాధా- మాపధా-నీ-నీ-పధాని
పాధని-సా- సా- సనిధా- సానిధా- పా- పా- నిధాపా- నీధ
పా- మా- మా ధపామా- ధాపమా- గా- గా - పమాగా-పా
మగా- రీ-రీ- మగారీ- మాగరీ- సా-సా-

ఢిల్లాసితాలంకారలక్షణమ్.

శ్లో॥ మంద్రద్వయంసముచ్చార్యకృతీకృత్యాద్వయంతథా।
తథాకృతస్వరాంతేతున్యసేన్మంద్రికళాన్తథా॥ ఏ
వపంచకళారూపోఢిల్లాసితఉదీరితః॥

టీ॥ మంద్రద్వయంబును -జక్కగాబలికి - రెండుస్వరంబుల
ను- కృతిజేసి- అంతమందు-వగమంద్రకళతోడను- పంచకళారూ
పముగా- ఉచ్చరింపబడినది - ఢిల్లాసితాలంకారంబనబడును.

దీనియుదాహరణము,

సరిగ- సరిగమ- రీగమ- రిగమప- గమప - గమపధ-మ
పధ- మపధని- పధని- పధనిస-సనిధ- సనిధప - నీధప- నిధప
మ- ధపమ- ధపమగ- పమగ- పమగరి- మగరి-మగరిస-

అలంకారలక్షణం సంపూర్ణమ్.

శ్రీరస్తు.

అథ గాయక భేదాః.

శ్లో॥ యకళో యమళో బృందో గాయకాస్త్రివిధాస్మృతాః॥

టీ॥ యకళుండనియు- యమళుండనియు - బృందకుండనియు
గాయకులకు-మూడుసంజ్ఞలుగలిగియుండును.

యకళలక్షణమ్.

శ్లో॥ ఏకో గానంకరోత్యేవ యకళఃకథ్యతేబుధైః॥

టీ॥ వగడేస్వతంత్రముగా గానము జేయువాడు యకళుండనంబడును

యమళలక్షణం-

శ్లో॥ గానంద్వితీయసహితో కరోతి యమళో మతః॥

టీ॥ అన్యసహాయముచేత - గానము - జేయువాడుయ
మళుండనబడును. ... ... *

బృందకలక్షణమ్.

శ్లో॥ బహూనాం సహగీతంతు కరోతి సచబృందకః॥

టీ॥ బహుజనంబులతోడ గానము జేయువాడు బృందకుండనబడును.

అథ గాననింద్యాః-

శ్లో॥ సందష్టోద్ఘృష్టసీత్కారభీతకంపితశంకితాః।
కరాళీకుటిలః కాకీవితాళకరహీనకా॥
సాంబకస్తుబకీవక్రీప్రసారీవినిమీలకః॥
విరసాపస్వరావ్యక్తస్థానభ్రష్టవ్యవస్థితాః।
మిశ్రకోనవధానశ్చ సతథాచానునాసికః॥
పంచవింశతి తేప్యేతె గాయకానిందితామతాః॥

టీ॥ సందష్టుండనియు-ఉద్ఘృష్టుండనియు-సీత్కారుండనియు-భీతుండనియు-కంపితుండనియు-శంకితుండనియు-కరాళియనియు-కపిలడనియు-కాకీయనియు-వితాళకుండనియు-కరహీనుండనియు-సాంబకుండనియు-బకీయెనియు-వక్రీయెనియు-ప్రసారీయెనియు-వినిమీలకుండనియు-విరసండనియు-అపస్వరుండనియు-అవ్యక్తుండనియు-స్థానభ్రష్టుండనియు-అవ్యవస్థితుండనియు-మిశ్రకుండనియు-యెకోనుండనియు-అనవధానుడనియు అనునాసికుండనియు-యీ ౨౫ జనులు-హీనగాయకులనబడుదురు- ... ...

సందష్టలక్షణమ్

శ్లో॥ సందష్టదశనోష్ఠాయాఃసందష్టఃపరికీర్తితః॥

టీ॥ దంతములచే-ఓష్ఠమును గరచుచు-గానముచేయువాడు సందష్టుండనబడును.

... ... ఉద్ఘృష్టలక్షణమ్-

శ్లో॥ ఉద్ఘృష్టోవిరహాద్ఘృష్టాగోయేద్వీరరసంచయః॥

టీ॥ గానమునందు-యెవడు విరహమువలన-కోపితుడై-విరస నాదములుగునట్టుగానమును చేసునో-అతడు-ఉద్ఘృష్టుడనబడును-

సీత్కారలక్షణమ్.

శ్లో॥ గానేముహుర్ముహుశ్చైవసత్కృతించకరోతియః॥

టీ॥ గానమునందు-యేగాయకుండు-మాటిమాటికి-సీత్కృతిని చేసునో-యతడు-సీత్కారుడనబడును.

భీతకలక్షణమ్.

శ్లో॥ భయేనసహగానంతుయఃకరోతిసభీతకః॥

టీ॥ భయముదోడగూడి-గానము జేయువాడు-భీతకుండనుబడును.

కంపితలక్షణం-

శ్లో॥ త్వరయాగానకాలేతుకంపనాత్కంపితోమతః॥

టీ॥ గానకాలంబునందు-త్వరచేత దేహకంపనమును-జేసుటవలన-కంపితుండనబడును. ... ... *

శంకితలక్షణమ్.

శ్లో॥ దేహస్సర్వస్సమాయాతికంపనంయస్యశంకితః॥

టీ॥ గానకాలమునందు-యెవనియొక్క-సమస్తంబగు దేహము-కంపనమును-బొందునో యతడు-శంకితుండనబడును.

కరాళలక్షణమ్.

శ్లో॥ గానేనగర్వితోయస్తుకరాళత్యభిధీయతే॥

టీ॥ యెవడు గానముచేత-గర్వితుండై-యుండునో యతడు కరాళియనబడును.

కపిలలక్షణమ్-

శ్లో॥ కపిలస్వరసందర్భక్రమాన్న్యూనాధికోభవేత్॥

టీ॥ వేగముచేత-స్వరగుంభనక్రమమువలన-న్యూనాధికముగా-గానము-జేయువాడు-కపిలుండనబడును. ... *

కాకీలక్షణమ్

శ్లో॥ గానంక్రూరతరంయస్య సకాకీత్యభిధీయతే॥ *

టీ॥ యవనియొక్క గానము - అత్యంతక్రూరముగాయుండునో- యతడు- కాకీయనబడును. ... ... *

వితాళకలక్షణమ్

శ్లో॥ లయలు ప్తశ్చవిజ్ఞేయో వితాళస్తాళవిచ్యుతః॥ *

టీ॥ లయతాళముచే- హీనుండై- గానముజేయువాడు- వితాళుండనబడును ... ... *

కరహీనకలక్షణమ్

శ్లో॥ కరహీనః కంపయుక్తశ్శిరశ్చాల్యగాయతి॥ *

టీ॥ కంపనముచేయుచుండై శిరస్సును- పైకియెత్తి - గానముజేయువాడు- కరహీనుండనబడును. ... *

సాంబకలక్షణమ్

శ్లో॥ ఘనధ్వనిరివాగాయన్నూర్ధ్వవక్త్రో ౧క్షరైః స్ఖలన్। హీనస్వరేణసంయుక్తస్సాంబకఇతి స్మృతః *

టీ॥ మేఘధ్వనివలెనుండ - గానము జేయుచు- ఊర్ధ్వముఖుండై - యక్షరములచే - స్ఖలితుండగుచు - హీనస్వరముచేత - సంయుక్తుండగువాడుయవడో యాతడుసాంబికుండనబడును.

బకీలక్షణమ్

శ్లో॥ యోబకీతుంబికాకారఫుల్లగల్లస్తుగాయకః॥

టీ॥ యవడు తుంబీఫలాకారంబుగా - యుబ్బినకపోలంబులు- గలవాడై- గానమును జేసునో- యతండు బకీయనబడును. *

వక్రీలక్షణమ్

శ్లో॥ వక్రీకృతగళోగాయన్ ధీరైర్వక్రీత్యుదాహృతః॥

టీ॥ వక్రముగా జేయబడిన- కంఠముగలవాడై- గానము జేయువాడు- విద్వాంసులచేత- వక్రియని జెప్పబడును. ... ... *

ప్రసారిలక్షణమ్.

శ్లో॥ గ్రీవాంతుభ్రమయన్యస్తు ప్రసారీకథ్యతే బుధైః॥

టీ॥ యవడు- కంఠమును ద్రిప్పుచు - గానము జేసునో- యతండు- విద్వాంసులచేత- ప్రసారీయని- జెప్పబడును.

నిమీలకలక్షణమ్,

శ్లో॥ నిమీలనంతుయోగాయన్నిమీలకఇతిస్మృతః॥

టీ॥ నేత్రనిమీలనముగలుగునట్లు- గానము జేయువాడు యెవడో- అతడు నిమీలకుండనబడును. ... ... *

విరసలక్షణమ్

శ్లో॥ రసహీనంతువిరసో విరసశ్చేతిః శ్రుతః॥

టీ॥ విరసుండై - రసహీనమగునట్లు - గానముసేయువాడు- విరసుండనుపడును. ... ... *

అపస్వరలక్షణమ్-

శ్లో॥ గానకాలేస్వరైర్హీనః అపస్వరఇతిస్మృతః॥

టీ॥ గానకాలమునందు - స్వరంబులచే హీనుండైనవాడు- అపస్వరుండనబడును. .... *

అవ్యక్తలక్షణమ్.

శ్లో॥ గద్గదధ్వనినాయుక్తసోవ్యక్తఇతికథ్యతే॥

టీ॥ గానకాలమునందు- గద్గదస్వరముచే- యుక్తుడైనవాడు అవ్యక్తుండనబడును. .... *

స్థానభ్రష్టలక్షణమ్,

శ్లో॥ తారకామంద్రమధ్యేషు అశక్తోయస్తుగాయతి॥

టీ॥ మంద్రమధ్యమతారకములందు- అసమర్థుండై గానముసేయువాడుస్థానభ్రష్టుండనబడును. ... ... *

అవ్యవస్థితలక్షణమ్,

శ్లో॥ అవ్యవస్థిత ఇత్యుక్తస్థానస్త్రైరవ్యవస్థితః॥

టీ॥ మంద్రమధ్యమతారకంబులచేత- అవ్యవస్థితమగునట్లుగా- గానము జేయువాడు- అవ్యవస్థితుండని జెప్పబడును, ... *

మిశ్రకలక్షణమ్,

శ్లో॥ కృత్వాఘనేకల్పనంతు గాయేన్మిశ్రకఈరితః॥

టీ॥ ఘనమునందు- కల్పనజేసుకొని - గానమును జేసునో- యతడు మిశ్రకుండని- జెప్పబడియుండును- ... ... *

ఏకోనలక్షణం,

శ్లో॥ అర్థహీనంతుయోగాయేదేకోనఇతికథ్యతే॥

టీ॥ అర్థహీనమగునట్టు- గానమును జేసునో- అతడు ఏకోనుడనబడును-

అనవధానకలక్షణం-

శ్లో॥ స్థాయిస్వరాదీంత్యక్త్వాయోగాయేత్సోనవధానకః॥

టీ॥ యెవడు- స్థాయి- స్వరము- యెడపు - ఆయతము - ప్రత్యాయతము- డాలు- కంపితము- ఉగ్రము- ముక్తాయి - యీ విధంబులు దెలియక - గానము - జేసునో - అతడు - అనవధానకుండనబడును,

అనునాసికలక్షణం-

శ్లో॥ గాయేద్యోనాశికాయాంతు సోయంస్యాదనునాసికః॥

టీ॥ యెవడు- నాసికమునందు- గానము జేసునో- అతడు- అనునాసికుండనబడును- ౦

ఉత్తమగాయకలక్షణం

శ్లో॥ వాఙ్మాధుర్యవిరాజితస్థిరమతి దేవద్విజారాధనర తః నీతిజ్ఞో బహుపారకేషునయవానాదిగ్రహజ్ఞాన

వాజ్ఞః। రాగాణామఖిలార్థవిన్నిపుణవాన్ సభ్యామంజనాహ్లాదసేసీతిజ్ఞోబహుశాస్త్రవిచ్ఛుభమతిర్భూమండలేగాయకః॥

టీ॥ వాఙ్మాధుర్యము చేత- ప్రకాశమానుండగు- స్థిరబుద్ధిగలవాడగు- దేవద్విజపూజాసక్తుండగు- గానశాస్త్రజ్ఞుండగు- గానపాఠకులయందు బహువినయముగలవాడగు- ఆదివర్జ్యవర్జ్యస్వరాకారమునియందు- జ్ఞానవంతుడగు- రాగంబులయొక్క- నిఖిలార్థభేదంబులు దెలిశినవాడగు - జనులయొక్క - ఆహ్లాదము జేసుటయందు- జాలానిపుణుడగు- నీతులును- దెలసినవాడును- అనేకశాస్త్రములకు - వేత్తయగు సూక్ష్మబుద్ధిగలవాడై గానముజేయువాడు- భూమండలమునందు- ఉత్తమగాయకుండనుబడును- మరియును-

శ్లో॥ షాడవౌడవసంపూర్ణ శుద్ధసాళగసంకరైః।

రాగైర్గాయత్స్వరజ్ఞాసస గాయక ఇతిస్మృతః॥

